ఆంధ్రసచిత్రవార

పత్రిక

40పైసలు



సంక్రాంతి సంచిక

16.1.1970.


ఎదురులేని గూఢచారిగా
శోభన్ బాబు-
నూతన అందాల తారలు
సునందా-యామిని
రౌడీరాణి
నాడియా...
నవ్వుల వరుడు
కె.వి.చలం
నటించిన
తప్పక చూడండి!
బసంత్ పిక్చర్స్
BASANT PICTURES
భలే గూఢచారి
మాటలు-పాటలు: ఆరుద్ర సంగీతం: చక్రవర్తి
నిర్మాత-దర్శకుడు: హోమీవాడియా

పాఠకులు, రచయిత (త్రు) లందరికీ మా సంక్రాంతి శుభాకాంక్షలు —సం॥

ఉత్తరాలు

వ్యాసాలు

ఈవారం 'ఆంధ్రపత్రిక' సచిత్రవారపత్రికలో [12—12—69] కర్నూలు జిల్లా నుండి సోదరులు శ్రీ కె. శివశంకర్ గారు వ్రాసిన వుత్తరం చదివాను. చాల సంతోషమైనది. ఈ ఆనందాన్ని మేము సామూహికముగా అనుభవించాము. ఎన్నాళ్లకు రాయలసీమవారి అవస్థను వ్యక్తపరిచే వుత్తరం ప్రచురించారు. ఎంతసేపూ తెలంగాణ వాళ్లను విమర్శించి తమను సమర్థించుకొనే సర్కారువారు, సర్కారువారిని ఆడిపోసుకునే తెలంగాణావారి వ్యాసాలను, వుత్తరాలను చదివాము. అందరి అభిప్రాయములను ప్రచురించిన మీరు అభినందనీయులు. [తెలంగాణ ప్రాంతమునుండి వచ్చిన వుత్తరములలో మీరు ప్రచురించినవి ఎన్నో శాతమో!]

అసలు వారు గాని [తెలంగాణ] వీరుగాని [సర్కారు] రాయలసీమ అను ప్రాంతం ఆంధ్రప్రదేశ్‌లో బాగ వెనుకబడిన ఒక భాగమున్నదని, ఇక్కడి ప్రజలు క్షామ పీడితులని గమనిస్తున్నారా? అనే అనుమానం వ్యాకొస్తుంది. నిజమే. ఇక్కడి ప్రజలు ఆందోళన చేశారా? అలజడి ప్రారంభించారా? గుర్తింపు రావడానికి ఎంతసేపు సభలు, ఇంకా పోతే 'మహాసభలు' జరిపి ప్రభుత్వానికి వినతి పత్రాలను సమర్పించడములోనే యున్నది మా అమాయకపు రాయలసీమ. కండ్ల నీళ్లు తుడిచే దానికన్నట్లు రాయలసీమలోని కొందరు పెద్దలను, ఇంజనీర్లను, ఇంకా వాళ్లను, వీళ్లను అందరిని కలిపి పెద్ద 'డెవలప్‌మెంట్ బోర్డు'ను ప్రకటించింది రాష్ట్ర ప్రభుత్వం. ఈ 'బోర్డు'కు జిల్లాకు కోటిరూపాయలో లేక కొన్ని లక్షలో అభివృద్ధికిగాను ఖర్చు పెట్టమని చెప్పే అధికారము వున్నదో లేదో తెలియదు. పై ప్రకటనకే సంతోషించింది వెర్రిబాగుల రాయలసీమ.

కనీసము సంతృప్తిగా మంచినీరు కూడ దొరకని ప్రాంతాలు, ఎన్నో! వాటిని గురించి పట్టించుకొనే వారు ఎవరు? రాష్ట్రమంత్రులు, కేంద్రమంత్రులు వస్తున్నారు, పరిశీలిస్తున్నారు వెళ్లిపోతున్నారు. అంతే.

ప్రాంతీయ దురదృష్టముకొద్ది [అలనాటి శ్రీ కృష్ణ రాయల సామ్రాజ్య వైభవమునాటి మాటకాదు సుమండి!] జీవనదులు లేని, నిస్సారమైన భూముల వలన ఇక్కడి ప్రజలు అధిక సంఖ్యాకులు పేదలు. పేదల పొట్ట కొట్టడానికన్నట్లు కొంచెము పచ్చదనము కనిపించే 'తుంగభద్ర 'హై లెవెల్ కెనాల్' ప్రాంతములలో వ్యవసాయము చేస్తామనో, నేర్పిస్తామనో స్వలాభాపేక్షతో వచ్చి స్థిరపడి పోయారు ఎందరో సర్కారు ప్రాంతీయులు. ఏ చిన్న ఉద్యోగముకొనమైన సరే [బదిలీమీద వచ్చిన ప్రభుత్వోద్యోగులుకాక] ప్రయివేటు సంస్థలలో ఆఖరికి అటెండరు లాంటి స్వల్పాదాయ ఉద్యోగములకైన, తమ సౌభాగ్యవంతమైన, నాగరికమైన, ఇంకా ఎన్నో అవి, ఇవి, అన్నీ వున్న ప్రాణాధికమైన తమ ప్రాంతం వదలి వచ్చి ఇక్కడ స్థిరపడి తమ్ము తమ కుటుంబాలను పోషించు కొనుచున్నారు. తాము కొంచెం స్థిరపడిన తరువాత, వీలయితే తమ చాకచక్యాన్ని వినియోగించి, తమ బంధుమిత్రులను సహితము ఉద్యోగాలకు ఈ ప్రాంతానికి పిలిపించు కొంటున్నారు. శివశంకర్‌గారు అన్నట్లు వీళ్లది తప్పులేదు. వీరికి వుద్యోగాలిచ్చిన వారిదే తప్పు. అయితే ఆ వుద్యోగాలిచ్చేవారు కూడ వారే [సర్కారు] అధిక సంఖ్యాకులు కాబట్టి వారు వారు చేరి ఏమైనా చేయగలరు. ఎక్కడికైనా పోగలరు. "ఇందుగలరందు లేరని సందేహము లేదు....వీరు సర్వోపగతులు" పోనీ అన్యప్రాంతములకు వచ్చి [ఈ ప్రాంతములో తాము ప్రవాసాంధ్రులవలె బాధ పడుచున్నామని వారే వాపోతున్నారు.] పూరుకోరుగదా, తమను ఆదరిస్తున్న పేద రాయలసీమ ప్రాంతంపై కృతజ్ఞతా భావము లేక తాము అధికులమని తమప్రాంతం గొప్పదని తమ అలవాటులే క్రమబద్ధాలు, ఆచరణయోగ్యములని, ఇక్కడి ప్రాంతము వట్టి అడవి అని, ఇక్కడి ప్రజలు అడవి మృగాలని [మృగాలలో సహజీవనముకొరకు వలస వస్తున్న వారు ఎవరై వుంటారు? లేక తెలివిగా చేజిక్కించుకొందుకు వస్తున్న వేటగాళ్లా?] అండమాను దీవులలో శిక్ష అనుభవించే ఖైదీలవలె రాయలసీమ ప్రాంతం వచ్చినసర్కారు వారు బాధ పడుచున్నామని [మరి ఎందుకొస్తున్నట్లు] ఆఖరికి ఇక్కడి ముఖ్యాహారమైన జొన్నలు వెధవ ధాన్యమని [మరి పంటకాలువలు లేని ప్రాంతములలో వరి పండించడము ఎలా సాధ్యము?] కొంచెము కూడ మొహమాటము లేక, మా సమక్షములోనే అవహేళన చేయుచున్నారు. ఇదా వారి నాగరికత? ఏకస్వంలో భిన్నత్వం చూపిస్తున్నారు.

పేద ప్రాంతం కాబట్టి సహాయము పొంద దగిన వారమే కాని, సహాయము చేయ లేని అశక్తులము. అయినసూ సర్కారు ప్రాంతములోని అగ్ని, వరద బాధితుల సహాయార్థము వచ్చు "భిక్షా యాత్ర" సంఘములను ఇతోధికముగా ఆదరిస్తున్నది మా ప్రాంతం.

రాయలసీమ సమైక్యతనే బలపరుస్తున్నది. ఇది స్థిరపడాలంటే వారు ఇప్పుడు వ్యక్తము చేయుచున్న వలస రాజ్యాధిపత్యము లాంటి స్వభావమును, నిరసన భావమును అవహేళన భావమును విసర్జించి, పలు ప్రాంతములలో పలు విధములైన ఆచార వ్యవహారములుండునవెడి సత్యమును గ్రహించి మసులు కొనడము నేర్చుకొనవలెను. వెనుక బడిన ప్రాంతము అమెరికా లాగా వుండదుగా. ప్రభుత్వముకూడ తరుణము మించి పోకుండా సరియైన చేయూత నివ్వవలెను. ఈ మార్పు ఆంధ్రప్రదేశ్‌కు ఎంతో ఆరోగ్యకరము. లేకపోతే ఎప్పుడు ఏమి జరగవలెనో కాలమే నిర్ణయిస్తుంది.

సర్కారు వారిని విమర్శించడము నా అభిమతము కాదు. రాష్ట్ర శ్రేయస్సును దృష్టిలో యుంచుకొని మసుగడలో ఈ మార్పు క్షేమదాయకమని ఈ వ్యాసము ద్వారా తెలియజేయుచున్నాను. సర్కారు ప్రాంతములో నివసించు సర్కారు వారి భావాలు రాయలసీమ ప్రజల పట్ల ఏవిధముగా నున్నదో నేనెరుగను.

కొన్ని పత్రికలు రాయలసీమ అనావృష్టిని తొలగించుటకు ప్రభుత్వము ఎలాంటి నిర్ణయాలు తీసుకొని అమలు జరుప వలెనో, చక్కగా తమ సంపాదకీయాల ద్వారా తెలియజేశాయి. అవి అసలు మరచి పోయినా సరే మా ప్రాంతానికి మోక్షము. పాఠకులు ఈ రచనను సహృదయముతో స్వీకరించండి—రాధ [కడపజిల్లా]

ఆ స్వచ్ఛమైన
మనోహరమైన తెల్లతనానికి




లయన్ బ్రాండ్

విక్టోరియా
బ్లూ ఒ ఒ బి (OOB)

(ప్రశస్తమైన ముదురు నీలం)

అవును, కొంచెం విక్టోరియా బ్లూ ఒఒబి మీ తెల్ల బట్టలకు అద్భుతమైన ప్రత్యేకత నిస్తుంది! వాటికి మిఱుమిట్లు గొలిపే తెల్లతనాన్ని చేకూర్చుతుంది. మీ చొక్కాలకు, చీరెలకు, దుప్పట్లకు అటివచ్చే విధంగా అదనపు తెలుపునిచ్చే పద్ధతి!



VAPI:UP:6/69 TEL

తయారుచేయువారు: అల్ట్రామరైన్ అండ్ పిగ్మెంట్స్ లిమిటెడ్ అంబత్తూర్, మద్రాస్-53.
స్టోర్ సెల్లింగ్ ఏజంట్లు: కెంప్ వైట్ ట్రేడింగ్ కంపెనీ, 318, లింగి చెట్టి స్ట్రీట్, మద్రాసు-1

సోల్ సెల్లింగ్ ఏజెంటు: కెమ్‌వైట్ ట్రేడింగ్ కంపెనీ, 318, లింగిచెట్టి వీధి, జి. టి. మద్రాసు
డిస్ట్రిబ్యూటర్లు: మెసర్స్ ఎస్. రామన్‌లాల్ బ్రదర్స్., 416, మింట్ వీధి, మదరాసు—1.

ఉత్తరాలు

ఈ ఉత్తరాన్ని లోనూ రచయిత్రి ఈ క్రింది విధంగా రాశారు— సం॥

"ప్రచురించే పక్షంలో రచన దిగువన 'రాధ—కడపజిల్లా' అని మాత్రమే ప్రకటించగోర్తున్నాను. అలా కాక వివరంగా నాచిరునామా ప్రకటిస్తే ఇక్కడ వ్యక్తిగతంగా కొంత భేదాభిప్రాయములు కలుగవచ్చును. అలా జరుగడము నాకిష్టం లేదు. కనుక దయచేసి నేను కోరిన విధముగానే ప్రకటించండి".

* * *

మీ పత్రిక ఇది వరకు చాలా బాగుండేది. ఈమధ్య కొన్ని అర్థంలేని వ్యాసాలను వేస్తున్నారు. శ్రీనివాస్‌గారి సినీతారలమీద వ్యాసాలు చూస్తే ఒళ్ళు మండి పోతుందంటే నమ్మండి. వాళ్ళు దగ్గినా తుమ్మినా, అదేదో గొప్ప విశేషంగా పత్రికలో వేస్తున్నారు. వాటివల్ల లాభం ఏమీ లేదు. మరి శ్రీనివాస్‌గారు అంతగా సినీతారల గురించి వ్రాయటం దేనికి మంచిదో? దయచేసి అర్థంలేని వ్యాసాలను [అవి వ్యాసాలా?] ఆపివేయగలరు. ప్రయోజకమైనవి ప్రచురించి మమ్ము ఆనంద పరచుడు.

——కె. వి. సాగర్, [హైదరాబాద్]

* * *

'ఉన్నత విద్యావసతులు కొరవడిన ఆంధ్ర ప్రదేశ్' శీర్షికలో పరిస్థితిని— ఎస్. సుబ్బారావుగారు చక్కగా వివరించారు. మరి ఎప్పటికి ఈ ప్రభుత్వం కళ్ళు తెరుస్తుందో— ఇప్పటి యువతరంవారికి శక్తి—ఆసక్తి వున్నా పరిశోధన వసతులు లేక ఎంతో మంది మరుగున పడియున్నారు. ఈ రాష్ట్రానికి దొరికిన (వి) నాయకులనుండి ఎప్పుడు విముక్తి? ఆ విముక్తి లభించినప్పుడే ఈ రాష్ట్రం బాగుపడుతుంది.

—సువర్ణ రామలక్ష్మి, (సికింద్రాబాదు)

విజ్ఞప్తి

మేము కొందరము యువకులము కలసి సాహిత్య సాంస్కృతిక కార్యకలాపములను చేయుచు సాంఘిక చైతన్యమును కల్గించుటకు కృషి చేయుచున్నాము. మేము యిప్పటికి కొన్ని గోష్ఠి కార్యక్రమములను ఏర్పాటు చేసియున్నాము. మా తర్వాత కార్యక్రమముగా ఉగాది కవితా పోటీని నిర్వహించనున్నాము. (దాని వివరములు కావలసినవారు కింది చిరునామాకి రాయవచ్చును.)

ఉ. సూర్యనారాయణ, సాహిత్యకార్యదర్శి, తారకా ఆర్ట్ సయుసర్స్, గాంధిశాంతి ప్రతిష్ఠాన కేంద్రము, 1—8—43, చిక్కడపల్లి హైదరాబాదు.

గమనిక

2—1—70 సంచికలో 'నాలుగు పుస్తకాలు' అన్న పుస్తక సమీక్షకులు 'మనోరాణి' అని పాఠకులు గమనించ కోరుతున్నాము.

—సం॥

ఆంధ్రసచిత్ర వారపత్రిక

వ్యవస్థాపకులు:
దేశోద్ధారక కాశీనాథుని
నాగేశ్వరరావు పంతులుగారు

శుక్రవారం: 16—1—'70

శ్రీ సౌమ్యనామ సం॥ పౌషమాసం శుద్ధ విదియ

సంపుటము: 63 సంచిక: *18*


స్థాపితము:
1908

ముఖ్య సంపాదకుడు:
శివలెంక శంభుప్రసాద్

సంపాదకుడు:
శివలెంక రాధాకృష్ణ

ఆంధ్రపత్రిక కార్యాలయము
7, తంబుచెట్టి వీథి, మద్రాసు-1

విషయానుక్రమణిక


కేంద్రమంత్రివర్గంలో ఎనమండుగురు మంత్రులకు ఖాళీ
ఎవరో ఆ ఎనమండుగురు అదృష్టవంతులు?
తరిమివేత
ప్రజలు
అయూబ్ ఖాన్ రాజకీయాలను విడిచి పెట్టేశారు
సంజీవరెడ్డి
యుద్ధానికి సన్నద్ధం!
మనమందరం ఒకే మార్గంలో వెళ్తున్నా మనుకుంటాం!
నిజలింగప్ప కాంగ్రెసు
స్వతంత్ర
జనసంఘ్

'కొత్త కాంగ్రెసు' నాయకుల వ్యాఖ్యలు

దారిద్ర్యం భారతదేశాన్ని వదిలి వెళ్లిపోతోందన్న మాట.

ఈ లేఖ అచ్చు అయ్యేసరికి 1969 అయిపోతుంది., 60వ దశాబ్దం అయిపోతుంది.

ఈ దశాబ్దంలో కాంగ్రెసు పార్టీ విడిపోయింది: ఎందుకని? పాతకాంగ్రెసువారు, మంత్రివర్గంలో పార్టీలో కూడా, తమ పురోగమన విధానాలకి, అడ్డుగా నిలబడంచేత—అని మేడమ్ ఇందిరా గాంధిగారు అంటున్నారు. చీలికవల్ల భారత ప్రజల సేవకి అడ్డు తొలగిందని వారి వ్యాఖ్య. అసలు ప్రధానమంత్రి అయినప్పటినుంచీ ఆమె కాంగ్రెసు పార్టీగురించి కాక 'భారత ప్రజల'ని గురించి మాట్లాడుతూ వచ్చారు. ఇప్పుడు అడ్డంకులన్నీ తొలగిపోయాయి. వారు చెప్పినవాటన్నిటికీ అవునవేవారు మాత్రం మిగిలిన పార్టీ మిగిలింది. భారతదేశంలో ఎందరో పేద ప్రజలకి సరయిన సంరక్షణ, పోషణలేవు. వారికి ఎటువంటి సేవ లభిస్తుందో రాబోయే నెలలే తెలుప గలవు.

అడ్డంకులు

బొంబాయిలో జరిగిన కాంగ్రెసు సమావేశం మేడమ్ గాంధిగారు ఎదుర్కొంటున్న మరికొన్ని అడ్డంకులని బయట పెట్టింది. ఉదాహరణకి, ఆస్తి హక్కులను గురించి, రాజ్యాంగం వల్ల వాటికి చేకూరిన సంరక్షణలని గురించి ప్రస్తావిస్తూ, "శాసనాలు ప్రజలకోసంకాని, శాసనాల కోసం ప్రజలు కారు" అన్నారు. అవసరమయిన మార్పులని సాధించాలన్నారు. ఈ మార్పుకి అడ్డువస్తూ మాట్లాడిన వారు శ్రీ చవాన్. వారిని తొలగించాలి కదా?

ఎగుమతి దిగుమతి వ్యాపారాలని జాతీయం చెయ్యరాదన్న వారిలో శ్రీ బలిరామ్ భగత్ ఒకరు. వారొక అడ్డంకి. వారినీ తొలగించాలికదా?

95 శాతం

ఆస్తి హక్కుల రద్దుకి సంబంధించినంత వరకూ భారత ప్రజల అనుమతి అవసరం. అందుచేత వారు తమ ఎన్నికల కార్యక్రమంలో దీనిని ప్రధానాంశంగా ఎన్నుకోవడం అవసరం. ఎలాగూ '95 శాతం' వారి వయిపే ఉన్నారు కాబట్టి ఇది తేలికయిన పనే. [95 శాతం లెక్క కూడా రుజువు అవుతుంది.]

బాబూ జగజీవనరామ్‌గారి అధ్యక్షోపన్యాసంలో కొన్ని అంశాలు:—

"సంఘంలో అధిక వ్యత్యాసాలు ఉన్న దేశంలో, విశేషాధికారాలు కల వర్గాలు బలవంతంగా ఉన్న దేశంలో, పాలకవర్గం [ప్రభుత్వోద్యోగులు] తటస్థంగా ఉంటే విశేషాధికారాలు కలవారు లాభం పొందుతారు, అవి లేనివారు నష్టపడిపోతారు. అంతేకాక, కొన్ని శతాబ్దాలుగా అభివృద్ధి లేకుండా మురిగిపోయిన దేశంలో, శతాబ్దాలలో జరగవలసిన అభివృద్ధిని దశాబ్దాలలో సాధించే దేశంలో, తటస్థంగా ఉండే పాలకవర్గం అవరోధం అవుతుందేగాని దోహదకారిణికాదు. తటస్థమయిన పాలక వర్గం భారత దేశ పరిస్థితులకి వర్తించదు. ప్రజాస్వామ్యం, సోషలిజమ్, లౌకిక వాదం— వీటి సేవకిపూనుకున్న పాలక వర్గమే మనకి అవసరం. పాలకవర్గంవారి మనస్తత్వాలలో పరిపాలనాపద్ధతులలో, నిబంధనలలో, కట్టుబాట్లలో విప్లవం రావచ్చునని నాకు తెలుసు. పాలకవర్గంలోకి వ్యక్తులని ఎన్నుకునేవారు కావలసిన సాంఘిక ఆర్థిక పరిణామాలని తీసుకురాగలిగి ప్రజాస్వామ్యం, సోషలిజమ్, లౌకికవాదం వీటిని నెలకొల్ప గలిగే వ్యక్తులనే ఎన్నుకోవాలి."

సోవియట్-భారత్ మైత్రి

ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధిగారు భారతదేశం విదేశీ విధానం గురించి మాట్లాడుతూ సోవియట్ యూనియన్, భారతదేశాల మధ్య మైత్రిని కొనియాడారు. కాంగ్రెసు విధానాలు అమలు జరపటానికి కమ్యూనిస్టుల సహకారం స్వీకరించటానికి సిద్ధంగా ఉన్నామన్నారు.

తటస్థ విధానం వదులుకుని, భారతదేశం రష్యాకి లొంగి ఉంటుందనే 'సిండికేట్' ఆరోపణని శ్రీమతి గాంధి ఖండించారు.

> కోయంబత్తూరులో జాతీయ సమైక్యత సమావేశం ఒకదానిలో మాట్లాడుతూ శ్రీమతి సత్యవాణి ముత్తు, తమిళనాడు హరిజనోద్ధరణ శాఖ మంత్రి, 'ఆమె తండ్రిని మమ్మల్ని (ద్రావిడ మున్నేట్ర కజగమ్‌ని) నాన్సెన్స్ అని వర్ణించినప్పటికీ మేమే శ్రీమతి గాంధి ప్రభుత్వాన్ని రక్షిస్తున్నాము,' అన్నారు. ప్రధానమంత్రి మదరాసుకి హఠాత్తుగా విమానంలో వచ్చి ముఖ్యమంత్రిని కలిశారని జనం అనుకున్నారంటే వారిద్దరి మధ్యా ఉన్న సాన్నిహిత్యాన్ని తెలుపుతోంది, అని కూడా శ్రీమతి సత్యవాణిముత్తు అన్నారు. (3—1—70 ఇండియన్ ఎక్స్‌ప్రెస్ వార్త.)

సోవియట్ యూనియన్, భారతదేశం కొన్ని ప్రాథమిక విధానాల విషయంలో సమాన దృక్పథం కలవి కాబట్టి ఈ రెండు దేశాలమధ్య స్నేహం పెరిగేట్టు చూడాలని ఆమె అన్నారు.

రెండుదేశాలూ కొత్త దేశాల స్వతంత్రం బలపడి సంరక్షణ కలిగి ఉండాలనీ, పశ్చిమ ఆసియా వియత్నామ్‌లలో శాంతి, భద్రతలు నెలకొల్పడం అవసరమనీ అంటున్నాయి, అని ప్రధానమంత్రి అన్నారు.

యువకాంగ్రెసు నాయకులు

కొందరు యువకాంగ్రెసు నాయకుల కమ్యూనిస్టు చరిత్ర సందర్భంలో వెలువడిన విమర్శల విషయంలో తాను విచారాన్ని వెలుబుచ్చుతూ ప్రధానమంత్రి బాంక్—జాతీయం మొదలయిన వాటికి సంబంధించినంతవరకూ కమ్యూనిస్టులు కూడా కాంగ్రెసు విధానాలనే బలపరుస్తున్నారని అన్నారు.

కమ్యూనిస్టులు ఈరకం ప్రోద్బలం ఇస్తే కాంగ్రెసు వారు సంతోషంగా తీసుకోవాలన్నారు. కొందరు యువ కాంగ్రెసు నాయకులు ఒకప్పుడు కమ్యూనిస్టులుగా ఉన్నప్పటికీ వారు నేడు పార్టీకి విశ్వాసంగా ఉంటున్నారని ప్రధానమంత్రి అన్నారు, కాంగ్రెసులో కమ్యూనిస్టు ఏజంట్లు ఉన్నారన్న ఆరోపణకి సమాధానం చెపుతూ.

యువకాంగ్రెసు నాయకులని ఖండించడానికి "మన శత్రువులు" తమ "దుష్ప్రచారా"న్ని పెంచుతున్నారని ఎక్కాణిస్తూ ఆమె ఇటువంటి పరుషభాషణని నమ్మవద్దని ప్రజలని హెచ్చరించారు.

ఇదంతా రష్యా రకం కమ్యూనిజానికి చక్కటి వీలు కలపిస్తుంది.

కులతత్వం

బాబూ జగజీవనరామ్ పాలకవర్గం వారిని గురించి చెప్పినదానిని పరిశీలిస్తే, కొన్ని ప్రశ్నలు ఉదయిస్తాయి. బాబూ జగజీవనరామ్‌గారు చెప్పే సోషలిజమ్, ప్రజాస్వామ్యం ఏరకంవి? పాశ్చాత్య దేశాలలో ప్రజాస్వామ్యం ఉంది. ఇక్కడ పాలకవర్గం తటస్థంగా ఉంటారు. కమ్యూనిజమ్‌లోనే వారు అధికారుల మతానికి అనుకూలంగా ఉండి తీరాలి. అసలు వారూ పార్టీలో ఒక భాగమే.

బాబూ జగజ్జీవనరామ్ గారి సిద్ధాంతాన్ని ఒప్పుకుంటే పశ్చిమ బెంగాలులో ఉండేవారు శ్రీ జ్యోతి బాసు రకం ప్రజాస్వామ్యాన్ని, జనసంఘం అధికారంలో ఉండే రాష్ట్రంలో ఆపార్టీ రకం ప్రజాస్వామ్యాన్ని బలపరచాలి. లేదా ఉద్యోగం వదులుకోవాలి. కొత్తపార్టీ అధికారంలోకి వచ్చినప్పుడెల్లా



సంక్రాంతి 1970
ఎద్దులు మనవి కాదని ఎవరన్నారు?
నిజలింగప్ప కాంగ్రెసు
తయారీ సోషలిజం
స్వతంత్ర ఉద్దేశాలు
ప్రజల వాంఛలు
ఆగు
OOMMEN

'ప్రశ్నావళి' శీర్షికకి ప్రశ్నలను పంపేవారు కవరుమీద స్పష్టంగా 'ప్రశ్నావళి.' ఆంధ్ర సచిత్ర వార పత్రిక, మద్రాసు — 1.' అని వ్రాయకోరుతున్నాము.— సం॥

న్యూఢిల్లీ లేఖ

ఇది ఎలాగా జరగాలి. తమ అధ్యక్షోపన్యాసంలో బాబూజీ అన్నారు. "మన మాజీ సహోద్యోగులలో ఎందరో కమ్యూనిస్టు పిశాచంచూసి జడుసుకుంటున్నారు. కులపిశాచం బహుశా ఇంతకన్నా ప్రమాదకరమయినది." ఇటీవలే పార్లమెంటులో షెడ్యూల్డ్ తరగతులకి ప్రత్యేక సౌకర్యాల గడువుని పెంచారు. ఇదిజరిగిన తర్వాత బాబూజీ చెప్పే మాటలు ఇవి.

నాశనమా ?

మేడమ్ గాంధీకి విశ్వాసంగా ఉండే కొందరు మాజీ కమ్యూనిస్టుపార్టీ టిక్కెట్టు కలవారు తమ పార్టీలోకి ప్రవేశించారని వారే అన్నారు. కాంగ్రెసు పార్టీ విధానలనబడుతున్న కమ్యూనిస్టు విధానాలు అమలు కావడానికి వారు కమ్యూనిస్టుల ప్రోద్బలాన్ని తీసుకుంటున్నారని చెప్పుకున్నారు. అన్నిటినీ జాతీయం చెయ్యాలనేవి కమ్యూనిస్టులే. శ్రీ డాంగే రెండు విషయాలని స్పష్టంగా చెప్పారు. ఒకటి, మేడమ్ గాంధీ తమ విధానాలని అనుసరించి నంతకాలమే తమ పార్టీ ఆమెని బలపరుస్తుంది. రెండు, కాంగ్రెసు సిండికేట్‌ని నాశనం చేసి, తర్వాత తమ పార్టీ మేడమ్ గాంధీ కాంగ్రెసుని నాశనం చేస్తుంది. అయితే ఈ సందర్భంలో 'నాశనం' అనే మాట ఉచితమయినదేనా? ఒకే రకంగా ఆలోచించే వారు ఒకరిలో ఒకరు కలిసి పోతారు. అంతేకదా?

ఇంత దాకా రష్యా ప్రాబల్యం అనేది ఆలో

...బొంబాయి కాంగ్రెసు కమిటీ అధ్యక్షుడు శ్రీ ఎ. కె. హఫీజ్కా విమానాశ్రయానికి వచ్చి ప్రధాన మంత్రికి మాల వెయ్యబోయారు. ఆయన గుంపులో శ్రీమతి గాంధీ దగ్గిరికి దారి తీస్తూ ఉండగా మాజీ రాష్ట్ర కాబినెట్ మంత్రివర్గం సభ్యుడు శ్రీ సాలెభాయి అబ్దుల్ ఖాదర్ హఫీజ్కాని పట్టుకుని, 'సిండికేట్......సి కిక్కడేమి పని ?' అని అరిచాడు. సాలెభాయి భారీ మనిషి. హఫీజ్కా సన్నగా ఉండే బక్కపలచని మనిషి. సాలెభాయి అతన్ని కొట్టబోతుండగా శ్రీ నాయక్, పసంత్‌రావు పరిగెత్తుకు వచ్చి బెదిరిపోయిన హఫీజ్కాని ప్రధాన మంత్రి వద్దకి తీసుకు వెళ్ళారు. (3-1-1970 అడ్వకేటు పత్రికలో వార్త.)

సూయజ్ జలసంధికి ఈజిప్టు వయిపు 7 టన్నుల రాడార్ యంత్ర సామగ్రి ఉండేది. దానిని రష్యావారు ఇచ్చారు. దానివెల సుమారు రు 75 లక్షలు. ఇటీవల ఇస్రాయిలీ సైనికులు కొందరు వెళ్ళి దానిని అలాగే తీసుకువచ్చి తమ ప్రాంతంలో స్థాపించుకున్నారుట! (3-1-1970 'హిందూ' పత్రిక వార్త ఆధారం.)

చనగా మాత్రమే ఉండి పోయింది. ఇక అది ప్రధానమంత్రి స్వయంగా ఒప్పుకున్న విషయం.

రష్యా భారతదేశాల స్నేహంవల్ల గుజరాత్‌కో పెట్రోలు కోసం తవ్వడం వాయిదా పడుతూ వచ్చింది. ఇండియన్ ఎయిర్ లయన్స్ కార్పొరేషన్‌కి విమానాలు కొనడం వాయిదా పడుతోంది.

గుజరాత్ ద్వేషం...

గుజరాత్‌లో నూనెకోసం తవ్వకం ఆపడం వల్లా, తారాపూర్ ఎరువుల కర్మాగారాన్ని వాయిదా వెయ్యటంవల్లా మేడమ్ గాంధీ ద్వేషానికి గురి అయి గుజరాత్ దెబ్బతింటుంది.

ఇదంతా ఒక విచిత్రం. శ్రీ సి. బి. గుప్తా మీరు దెబ్బ తియ్యటానికి ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం చక్కెర పరిశ్రమని జాతీయం చెయ్యాలంటున్నారు, కాని, గుజరాత్‌లో ఎరువుల కర్మాగారం పెట్టుకునే హక్కు ఆ రాష్ట్ర ప్రభుత్వానికి లేదు. రాంచీ ప్రాజెక్టుని కూడా ఇలాగే ఆలస్యం చేస్తున్నారు.

రష్యా విమానాలే కొనాలని మేడమ్ గాంధీ నిర్ణయించినట్లు తెలుస్తోంది.

లాభాలు

రష్యన్ విమానాలు కొనడం రెండు విధాలుగా లాభం. ఒకటి, అవి ఎక్కువ ఇంధనం తాగుతాయి, ఎక్కువ ఖర్చు అయ్యేట్లు చేస్తాయి. రెండు, వాటిని ప్రతి ఏడాది 'ఓవర్ హాల్' కోసం రష్యాకి పంపాలి, మీనిపల్ల మిగ విమానాల వెలలో 33 శాతం ఓవర్‌హాల్‌కే అవుతుంది.

భారతదేశంలో అంతే లేకా సామగ్రి 90 శాతం దాకా రష్యాలో ఉత్పత్తి అయినదే. తన అలవాటు ప్రకారం రష్యా చిన్న లిన్సెన్ మెంట్సకి కూడా అంగీకరించడం లేదు. ఇక భారతదేశంలో రష్యా రకం సామగ్రి తయారు చెయ్యటానికి అనుమతి ఇవ్వదు. ●

వ్యా స ర చ న పో టీ

ప్రశ్నావళి

వి వ రా లు

		అవును%	కాదు%
1.	ఆంధ్ర, తెలంగాణా ప్రాంతాలవారి భాష, సంస్కృతులు వేరు.	35.0	65.0
2.	1—11—1956 ముందు తెలంగాణా ప్రాంతం ఆంధ్రప్రాంతం కన్నా వెనుకబడి ఉండేది.	92.5	07.5
3.	ఆంధ్ర, తెలంగాణాప్రాంతాలు కలిసి ఆంధ్రప్రదేశ్ ఏర్పడకుండా ఉండటానికి తగిన ప్రయత్నం జరుగలేద.	62.0	38.0
4.	ఆంధ్ర ప్రాంతంలో ఇంగ్లీషుభాషకి ఉన్న ప్రాముఖ్యత తెలంగాణాలో ఉర్దూకి ఉండేది. నేటిపరిస్థితులలో ఇది తెలంగాణా ప్రాంతానికి చెందిన ఉద్యోగులకి కొంత ఇబ్బంది కలిగిస్తోంది.	71.0	29.0
5.	ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన తర్వాత తెలంగాణా ప్రాంతంలో అభివృద్ధి జరుగలేదు.	21.0	79.0
6.	అభివృద్ధి జరిగినా ఎదురుచూసినంతగా జరగలేదు.	80.0	20.0
7.	దీని బాధ్యత ప్రభుత్వానిది.	82.0	18.0
8.	దీనిబాధ్యత ఆంధ్రప్రాంతం నాయకులది.	36.0	64.0
9.	దీనిబాధ్యత తెలంగాణాప్రాంతం నాయకులది.	62.0	38.0
10.	దీనిబాధ్యత రెండుప్రాంతాల నాయకులవి.	68.0	32.0
11.	దీనిబాధ్యత తెలంగాణాప్రాంతం ప్రజలది	26.5	73.5
12.	దీనిబాధ్యత ఆంధ్రప్రాంతం ప్రజలది.	09.0	91.0
13.	దీనిబాధ్యత రెండుప్రాంతాల ప్రజలది.	32.0	68.0
14.	తెలంగాణాప్రాంతం వారికి ఉద్యోగ, విద్యా సంరక్షణలు అవసరం.	85.0	15.0
15.	తెలంగాణా ఉద్యమం శాంతియుతంగా జరిగింది.	15.0	85.0
16.	తెలంగాణా ఉద్యమం తీవ్రంగా జరిగింది.	82.0	18.0
17.	తెలంగాణా సమస్యకి పరిష్కారం తెలంగాణా ప్రాంతాన్ని ఆంధ్రప్రదేశ్‌లో ఒక ఉపరాష్ట్రంగా ఉంచటమే.	26.5	73.5
18.	తెలంగాణా సమస్యకి పరిష్కారం వీలయినంత త్వరలో విడితెలంగాణా రాష్ట్రాన్ని ఏర్పరచటమే.	41.0	59.0
19.	తిరిగి రాష్ట్ర పునర్నిర్మాణసంఘం [ఫజల్ ఆలీ కమిషన్ వంటిది] ఒకదానిని ఏర్పరచాలి.	44.0	56.0
20.	రిఫరెండమ్ లేక ప్రజాభిప్రాయ సేకరణకి ఏర్పాట్లు చెయ్యాలి.	60.0	40.0

ప్రశ్నావళితోబాటు పాఠకులు పంపిన 'అవును, కాదు' శాతాల వివరాలు పయిన చూడవచ్చు.

* 35 శాతం వారు ఆంధ్ర, తెలంగాణా ప్రాంతాల వారి భాష, సంస్కృతులు వేరు అనడం తేలికగా తోసి వెయ్యదగ్గ విషయం కాదు.

* 4 వ అంశానికి వచ్చిన 71 శాతం 'అవును' సమాధానం నేటి పరిస్థితులలో హిందీ—ఇంగ్లీషు పోటీని ప్రతిబింబిస్తున్నదన్నా అతిశయోక్తి కాదు.

* 12 వ అంశం—ఎదురుచూసినంత అభివృద్ధి తెలంగాణాలో జరగకపోవటానికి బాధ్యత, ఆంధ్ర ప్రాంతం ప్రజలది 'కాదు' అనేవారు 91 శాతం ఉండటం పోయిన సంవత్సరం తెలంగాణా ప్రాంతంలో ఉంటున్న 'ఆంధ్రులు' అంత ఘోరహింసలకి ఎందుకు గురి అయ్యారు, అనే ప్రశ్న ఎంత ముఖ్యమయినదో తెలుపుతుంది.

* 14 వ అంశం వివరాలు అతి ముఖ్యమయినవి. వీటిని 17, 18, 19, 20 వాటి వివరాలతో పోల్చి చూడటం చాలా అవసరం.

* 16 వ అంశం వివరాలు 12 అంశం వివరాల సందర్భంలో ఉదయించే ప్రశ్ననే తిరిగి ఉదయింప చేస్తాయి.

* 17 వ అంశం సమాధానాల ప్రకారం తెలంగాణా ప్రాంతం 'ఆంధ్రప్రదేశ్'లో ఒకభాగం [ఉపరాష్ట్రం]గా ఉండడం అధిక సంఖ్యాకులకి [73.5 శాతం] ఇష్టం లేదని తెలుస్తుంది కాని,

* 18 అంశంలో అధికసంఖ్యాకులే [59 శాతం] విడి తెలంగాణా అక్కర లేదంటున్నారు!

* 19 వ అంశంలో మరొక రాష్ట్ర పునర్నిర్మాణ సంఘం అక్కరలేదనే వారి సంఖ్యే అధికంగా ఉంది కాని,

* చివరి [20 వ] అంశంలో అధిక సంఖ్యాకులు [60 శాతం] ప్రజాభిప్రాయ సేకరణ కావాలంటున్నారు.

* పయి నాలుగింటినిబట్టి అధికసంఖ్యాకులకి తెలంగాణా విడిపోవడం గురించి స్థిరమయిన అభిప్రాయాలు లేవనుకుంటే తప్పు లేదు; అయితే వాటిని 14 అంశం వివరాలతో పోల్చి చూస్తే, 'గాలి ఎటు వీస్తున్నదో' గ్రహించడం కష్టం కాదనే అనుమానం కలిగినా తప్పు లేదు.

ఈ అల్పప్రజాభిప్రాయ సేకరణ పెద్ద ప్రజాభిప్రాయ సేకరణకి దారి తియ్యగలదని ఆశిస్తున్నాము. ఈ అభిప్రాయ సేకరణకి సహకరించిన పాఠకులందరికీ మా ధన్యవాదాలు. —సం]

తెలంగాణా వ్యాసరచన పోటీ ఫలితాలు!

ఏదయినా ఒక విషయం గురించి ఒక వర్గం లేక ఒక ప్రాంతం వారి అందరి అభిప్రాయాలనీ సేకరించటం వీలు కానప్పుడు మచ్చుకి కొందరి అభిప్రాయాలని సేకరించటం 'శాంపిలింగ్' పద్ధతులలో ఒకటి అనవచ్చు. ఈ కొందరి అభిప్రాయాలని బట్టి అందరి అభిప్రాయాలూ స్థూలంగా ఎలాగ ఉంటాయో ఊహించటం 'అభిప్రాయ సేకరణ' సిద్ధాంతాలలో ఒకటి. 'తెలంగాణా సమస్య' గురించి ఆంధ్రసచిత్ర వారపత్రిక నడిపిన 'అభిప్రాయ సేకరణ' ఇటువంటిదే.

* త్వరలో ప్రభుత్వంవారే తెలంగాణాలో సమగ్రమయిన 'ప్రజాభిప్రాయ సేకరణ' ఒకటి జరిపి ఆ ప్రాంతం ప్రజల కష్టాలను సాకల్యంగా పరిష్కరించడానికి కృషి చెయ్యగలరని ఆశిస్తున్నాము.

తెలంగాణా ఉద్యమం మొదలయి ఇప్పటికి ఒక సంవత్సరం కావస్తోంది. ఈ ఉద్యమంవల్ల ఎందరో అమాయకులు తమ ప్రాణాలు, మానాలు, ఆస్తులు కోల్పోయారు; కొన్ని తరాలదాకా తీరని, ఆరని ద్వేషాలు రగుల్కొన్నాయి. ప్రజల ఆస్తి ఎంతో నాశనం అయింది; ఎందరో విద్యార్థుల చదువులకి ఆటంకాలు కలిగాయి; తెలుగు ప్రధాన భాషగా ఉండే ప్రాంతంలో అభివృద్ధి ఎన్నోవిధాలుగా కుంటుపడి పోయింది; తెలంగాణా ఉద్యమం బాగోగులకి సంబంధించిన వాగ్వాదాలు ఎన్నో జరిగాయి.

అన్నిరకాల దృక్పథాలకే, అభిప్రాయాలకే ప్రచురణావకాశం చేకూర్చటానికి 'ఆంధ్ర సచిత్రవారపత్రిక' ప్రయత్నిస్తూ వచ్చింది; కొన్ని సమయాలలో సత్యానికి సుదూరంగా ఉన్నదనిపించే ప్రచారానికి కూడా చోటిచ్చామనే ఆరోపణకి అవకాశం ఇచ్చినప్పటికీ ఉద్యమం తీరుతెన్నులు కొన్నిటిని ప్రతిబింబించడానికి మాత్రమే ప్రయత్నించింది. ఇక తెలంగాణా సమస్య, ఉద్యమం తీరుతెన్నులని గురించి ఈ పత్రిక అభిప్రాయాలు ఎటువంటివో స్పష్టంగా తెలుపుతూనే వచ్చాము. అయినప్పటికీ, మరొకసారి, సంక్షిప్తంగా ఈ కింద తెలుపుతున్నాము.

* ఒక దేశంలోగాని, ఒక రాష్ట్రంలోగాని ప్రజలు అందరూ కలిసి ఉండాలనుకున్నప్పుడే ఆ దేశంగాని, రాష్ట్రంగాని నిలువగలదు.

* ఒకవర్గం, లేక ఒక ప్రాంతం వారు విడిపోవాలనుకుంటే అనుసరణకి దారితీసే పద్ధతులు ఎన్నో ఉన్నాయి. వీటిలో అమానుషమైన ప్రజల హింస, ప్రజల ఆస్తి విధ్వంసం, ద్వేషపూరితమయిన అసత్య ప్రచారం ఎప్పటికీ సమర్థించతగినవి కావు.

* ఒకరాష్ట్రంలో ఉంటున్న ఒక ప్రాంతం వారికి మాత్రం ఉద్వేగాలతో, పదవులతో సంరక్షణలు అన్నీ ఉంటే రాష్ట్రంలో ఉపరాష్ట్రం ఏర్పరచినట్లు అవుతుంది. దానికన్నా ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు చేయటమే మంచిది. [ఈ సందర్భంలో వెలువడిన న్యాయస్థానం వారి తీర్పు గమనించ తగింది.]

* అంతగా అభివృద్ధి చెందని మరికొన్ని ప్రాంతాలలో వలెనే తెలంగాణాలో అభివృద్ధి బాధ్యత దేశంలోని ప్రజలందరూ వహించవలసి ఉంటుంది. 'తగినంత అభివృద్ధి' జరగలేదని చూపటానికి, ఉద్యమకర్తలు వెలువరించిన 'సంఖ్యా' లెక్కలు, వారు చూపిన లెక్కలు వేయించు పద్ధతులు చెప్పలేనంత అస్పష్టంగా, అందరూ అనుసరిస్తున్న ప్రాథమిక ఆర్థిక సూత్రాలకు విరుద్ధంగా ఉన్నాయి. ప్రభుత్వ వర్గాలు ప్రకటించిన 'అభివృద్ధి' వివరాలు, ఇతర ప్రచారం, సరియైన దృష్టిని వాటికి విరుద్ధంగా ఉన్నాయి.

* కొన్ని ఏర్పాట్లని సకాలంలో చెయ్యక పోవడంవల్ల, పరస్పర విరుద్ధంగా ఉండే ప్రచారాలకి ప్రోత్సాహం ఇవ్వడం వల్ల ప్రభుత్వంవారు ఎందరో అమాయకుల హింసకి, విపరీతమయిన విధ్వంసానికి బాధ్యత వహించవలసి వస్తోంది.

* విడిపోవాలనే ఉద్యమం తెలంగాణాలో వచ్చింది కాబట్టి ఈ విషయంలో తెలంగాణా ప్రాంతంలో ప్రజాభిప్రాయ సేకరణ జరిపి అధిక

(మిగతా ఎదురు పేజీ 1 వ కాలంలో)

తెలంగాణా సమస్యా పరిష్కారం ఎలా వీలవుతుంది?

సమస్యలను పరిష్కరించకుండా వాయిదావేస్తూ పోవడం నైజాంగారి నుండి మనం వారసత్వంగా పొందిన ఒక దుర్గుణం. ఆనాటి తెలంగాణా సమస్య ఈనాడు కూడా అలాగే ఉండడానికి ఒక విధంగా ఆయనే కారకుడేమో! ఫజల్ ఆలీ కమిషన్ స్పష్టంగా తెలంగాణా ప్రత్యేక రాష్ట్రంగా ఉండి తీరాలని చెప్పినప్పటికి వినకుండా తెలంగాణాకు కొన్ని రక్షణలు కల్పించి ఆంధ్రతో కలిపారు. దానికనే ఈనాడు ఈ సమస్య ఇంత జటిలంగా తయారై కూర్చుంది.

రక్షణలు కల్పించడంలోను, విశాలరాష్ట్రంలో అభివృద్ధి బాగా ఉంటుందని కోవడంలోను తప్పు ఏమీ లేకపోవచ్చు, కాని ఒక రాష్ట్రంలోనే ఒక ప్రాంతంవారికి రక్షణలు కల్పించడం ఆ రాష్ట్రంలోని మరో ప్రాంతం వారిదృష్టిలో వారు విడిపోవడానికి దారితీస్తుందని, వారిని రెండవ శ్రేణి పౌరులుగా చేస్తుందని, విశాల రాష్ట్ర వ్యవహారాల్లో ప్రత్యేకంగా ఒక ప్రాంతం అభివృద్ధి గురించి పట్టించుకోవడం కష్టమవుతుందని అనుకోకపోవడం తప్పు కాదా?

రక్షణలు కల్పించడం ఒక ఎత్తు, వాటిని అమలు పరచడం మరో ఎత్తు. గత పన్నెండు సంవత్సరాల నుండి తెలంగాణా రక్షణలు పెద్ద పెట్టున ఉల్లంఘించడం జరిగింది. అందు తెలంగాణా ఆంధ్రాల కలయికకి అనే మూల సూత్రాన్నే ఉల్లంఘించడం జరిగిందన్నమాట! అలాంటప్పుడు పన్నెండేళ్లు వేచి చూసి మోసపోయిన జనం 'ఇంకా రక్షణ లిస్తాం ఊరుకోండి' అంటే ఎలా నమ్ముతారు? ఇంకా ఎంత కాలం మోసపోవాలని కూర్చుంటారు?

ప్రజాస్వామ్యంలో 'మాకు న్యాయం జరిపించండి' అని కోరడం ఎక్కడా తప్పుగా లెక్కించరు, కాదా. ప్రజాభిప్రాయానికి అనుగుణంగా నడవడమే కదా ప్రజాస్వామ్యం ప్రాథమిక సూత్రం! అలాంటప్పుడు తెలంగాణాలో ప్రజాభిప్రాయ సేకరణ [రిఫరెండమ్]

మొదటి బహుమతి రు. 150 లు పొందిన వ్యాసం

(ముందు పేజీ తరువాయి)

సంఖ్యాకుల నిర్ణయాన్ని అమలుపరచాలి.

* ప్రజాభిప్రాయ సేకరణ జరిపితే ప్రత్యేక తెలంగాణా కోరేవారి సంఖ్యే ఎక్కువగా ఉంటుందని తోస్తుంది; కాని, ఒకవేళ 'సమైక్యత'నే కోరేవారి సంఖ్య అధికంగా ఉంటే 'రాష్ట్రంలో ఉపరాష్ట్రం' సిద్ధాంతానికి స్వాగతం ఇవ్వరాదు. 'ఆంధ్రప్రదేశ్'లో తక్కిన ప్రాంతాల వారివలెనే తెలంగాణా ప్రాంతంవారు కూడా సంరక్షణలమీదకాక స్వశక్తిమీద నిలబడటానికి ప్రయత్నించాలి. 'మిగుల్లు' సిద్ధాంతాన్ని చిత్తశుద్ధితో అనుశీలించి దానికి తగిన ప్రచారం చెయ్యాలి. (అవసరమయితే దానిని గురించి 'ఆంధ్ర' ప్రాంతం ప్రజల అభిప్రాయం ఏమిటో కూడా తెలుసుకుని వారి ఇష్టానుసారంగా నడుచుకొనాలి.)

'ఆంధ్రసచిత్ర వారపత్రిక' నెలకొల్పిన వ్యాసరచన పోటీలో మూడు బహుమతులు గెలిచిన వారి వ్యాసాలు ఈ కింద వేస్తున్నాము. ఈ మూడు వ్యాసాలుకాక మరి రెండింటిని వయి సంచికలలో ప్రచురిస్తాము; వీటికి కన్సోలేషన్ బహుమతులు ఇచ్చాము.

వ్యాసకర్తలు అందరినీ తమకి సంబంధించిన వివరాలు పంపమని కోరాము. వారు పంపించినంతవరకూ వేస్తున్నాము.

పోటీలో పాల్గొన్న వారందరికీ మా ధన్యవాదాలు!

'ప్రశ్నావళి' సమాధానాల వివరాలు ఈ సంచికలోనే ప్రచురిస్తున్నాము. వాటిమీద పాఠకులు తమ వ్యాఖ్యలని (క్లుప్తంగా!) రాసి పంపితే ప్రచురణకి పరిశీలించగలము!

—సంపాదకుడు ●

మొదటి బహుమతి పొందిన వ్యాసం రచయిత శ్రీ గజ్జల దక్షిణామూర్తిగారు తమ ఫోటో, జీవిత వివరాలు పంపటానికి ఇష్టపడటం లేదని తెలుపుతూ ఈ కింది విధంగా రాశారు—

"సామాన్యుడిని ఫోటోలు, డిస్క్రిప్షన్లు మొదలైనవి ఆడంబరాలనుకుంటాను. రచయితలను వారి రచనల్లోనే చూడటం అలవాటు."


రెండవ బహుమతి పొందిన వ్యాసం రాసిన శ్రీ కె. ఆర్. కె. మోహన్ 1933 లో మచిలీపట్నంలో జన్మించారు, బి. ఏ వరకూ చదివారు, వివిధ పత్రికలలో ఆంధ్రాంగ్ల భాషలలో వారు రాసినవి పడ్డాయి, 1962 లో వారి కథ 'అనుబంధం'కి ఆంధ్ర సచిత్ర వారపత్రిక దీపావళి పోటీలో రెండవ బహుమతి లభించింది, వారు ప్రస్తుతం హైదరాబాదులో ఏసిస్టెంట్ పోస్ట్‌మాస్టర్‌గా ఉంటున్నారు— ఇవి రచయిత పంపిన వివరాల సారాంశం.

మూడవ బహుమతి పొందిన వ్యాసం రచయిత్రి శ్రీమతి టి. వినోదాకృష్ణ ఈ కింది విధంగా రాశారు:

"వయసు 16 సంవత్సరాలు. విద్యాభ్యాసం సామాన్యం. వివాహం మార్చి 1969 లో జరిగింది. శ్రీవారి పేరు 'బాలకృష్ణ'. వారు హైదరాబాదులో తమ విద్యాభ్యాసాన్ని యింకా కొనసాగిస్తున్నారు. పుట్టిన చోటు కరీంనగర్ జిల్లాలోని వేములవాడ. మెట్టిన చోటు అదే జిల్లాలోని ధర్మపురి. ప్రచురింపబడ్డ నా ప్రథమ రచన యిదే. శ్రీవారి ప్రోత్సాహం, అన్నయ్య ప్రోద్బలం నా ప్రథమ రచనకు పురికొల్పేయి."



శ్రీమతి టి. వినోదాకృష్ణమూర్తి



శ్రీ కె. ఆర్. కె. మోహన్

కన్సోలేషన్ బహుమతి పొందిన శ్రీ సి. మురళి మోహన్‌గారు తమ ఫోటో పంపలేకపోతున్నామని తెలుపుతూ ఈ క్రిందివిధంగా రాశారు

"వయస్సు 28 సంవత్సరాలు. చదువు బి.ఎస్‌సి., ఎల్. ఎల్. బి., ఆయిల్‌సీడ్సు సంస్థ, హైదరాబాదులో ఉద్యోగం చేస్తున్నాను. పత్రికా పఠనమంటే [సాహిత్యమంటే] అమితాసక్తి కలదు. ఇది నా ప్రథమ రచన."

కన్సోలేషన్ బహుమతి పొందిన శ్రీ జి. [illegible]గారు తమ ఫోటో జీవిత వివరాలను పంపలేకపోతున్నామని [illegible] పాల్గొని పోటీని జయప్రదం చేసిన రచయిత(త్రు)లందరికీ మా ధన్యవాదాలు

—సం॥

ఎందుకు జరుప కూడదు? ప్రజాభిప్రాయం ప్రత్యేక రాష్ట్రానికి మద్దతునిస్తే ప్రత్యేక రాష్ట్రం ఎందుకు ఏర్పరచకూడదు? చిన్న రాష్ట్రాలవల్ల పరిపాలనా సౌకర్యం మెరుగుపడుతుందేకాని జాతీయ సమైక్యతకు ముప్పు వస్తుందనుకోవడం శుద్ధ అవివేకమే!

నెలలతరబడిగా సాగుతున్న ప్రత్యేక రాష్ట్ర ఉద్యమం ఏదో కొందరు స్వలాభాపేక్షకల నాయకులు నడుపుతున్నదనుకోవడం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయుటమే అవుతుంది. ఇది ముమ్మాటికీ ప్రజా చైతన్యంతో నడుస్తున్న ఉద్యమమని గ్రహించకపోవడం ప్రజాస్వామ్యాన్ని ముఠా రాజకీయాల్లో, స్వార్థపరుల చేతులో పెట్టడమే అవుతుంది. ఇదంతా ఎందుకు? ప్రజాభిప్రాయ సేకరణ జరిపిస్తే నిజానిజాలు తేలిపోవా?

తెలంగాణాకు ఉపరాష్ట్ర ప్రతిపత్తిని కల్పించడం గాని, తెలంగాణా ప్రాంతీయ కమిటీ అధికారాలు పెంచడం గాని, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వనాయకత్వంలో మార్పు చేయడంగాని ఎంతమాత్రమూ తెలంగాణా సమస్యను పరిష్కరించలేవు. ఈ మూడూ ఆంధ్ర రాయలసీమ ప్రజలలో తమకు అన్యాయం చేస్తున్నారనే భావన కలుగజేస్తాయి. రాయలసీమకు అభివృద్ధి బోర్డు ఏర్పడింది. ఆంధ్ర కూడా ఒక బోర్డు కోరడం జరుగక పోదు. మూడు ప్రాంతాలకు మూడు సంఘాలుండే బదులు, ఈ సంఘాలవల్ల మంచిఫలితాలు కనిపించక పోయినందున [తెలంగాణా ప్రాంతీయ కమిటీకి వలె] మళ్ళీ అశాంతి చెలరేగే బదులు, రాష్ట్రాన్ని విభజించడమే సబబుగా ఉంటుంది. అయితే తెలంగాణా ప్రత్యేకంగా ఉండాలన్నదే ప్రస్తుతం కావలసింది

ఒక ఈ విషయంలో మాత్రం తిరిగి రాష్ట్ర పునర్నిర్మాణ సంఘం అవసరమే లేదు. మొదటి రాష్ట్ర పునర్నిర్మాణ సంఘంలోనే తెలంగాణా రాష్ట్రం ఏర్పాటుకు అనుకూలత ఉంది

ప్రజాభిప్రాయ సేకరణ జరుపకుండా ప్రత్యేక రాష్ట్ర ఉద్యమాన్ని తక్కువ అంచనావేయడం ప్రజాస్వామికం కాదు. ఈ ఉద్యమాన్ని అణగ్రతొక్కుతూ తెలంగాణా సమస్యకి పరిష్కారం కోసం వెదుకుతుండడం ప్రజాస్వామ్యానికే అత్యంత ప్రమాదకరం!

—గజ్జల దక్షిణామూర్తి ●

తెలంగాణా వ్యాసరచన పోటీలో రెండవ బహుమతి రు. 125 పొందిన వ్యాసం

స్నేహితుల్లా విడిపోవడమే సమస్యకి పరిష్కారం

ఆది నుంచీ యావదాంధ్ర ప్రజల సంస్కృతి ఒక్కటనే విషయం నిర్వివాదం. అయితే ప్రాంతీయ, మాండలిక విభేదాలు ఎప్పుడూ ఉంటాయి. కొన్ని శతాబ్దాలుగా భిన్న పరిపాలన క్రిందవున్న ఆంధ్రప్రదేశంలోని విభేదాలు పోవాలంటే కనీసం ఒక తరం పడ్తుంది.

తెలంగాణా ఉద్యమాన్ని దృష్టిలో ఉంచుకుని, భాషా రాష్ట్రాల ఏర్పాటు పొరబాటు అనుకోవడం పొరపాటు. ఎందుకంటే ఈ ఉద్యమానికి వెనుకనున్న అసలు కారణం, నిత్యమూ ప్రచారం చేయబడుతున్నట్లుగా, ఆంధ్రులు చేసిన అన్యాయం కాదు. అది కేవలం రాజకీయ పెనుగులాట ఫలితం. మన రాజకీయ వేత్తలకు ఉద్యమాలు నడపడానికి సాకులు, ఎప్పుడూ ఏవో, ప్రతిచోటా, పుష్కలంగా దొరుకుతూనే ఉంటాయి. కార్య కారణాలు ఏవైనా తెలంగాణా ఉద్యమం తీవ్రస్థాయిలో జరిగింది. మన సామాన్య ప్రజల మూఢ మనస్తత్వాన్ని, డబ్బుకీ లొంగిపోయే స్వభావాన్ని, మోసపోయే వారి స్వార్థ నాయకులను ఒక పథకం ప్రకారం వెర్రిగా ఉపయోగించుకొని, ఇరు ప్రాంతాల ప్రజల మనస్సులు విరిచివేసి, తరంతరాలకూ ఆరిగిపోని ద్వేషాన్ని సృష్టించడంలో విజయులయ్యారు ఆ నాయకులు.

పోతే తెలంగాణాకు సంబంధించినంతవరకూ, కొన్ని ప్రత్యేక సమస్యలున్నాయి. హైదరాబాద్ రాష్ట్రం, భారతదేశంలో విలీనం కాకముందు ఇక్కడి రాజభాష ఉర్దూ. ఇంగ్లీషులో ప్రవీణులైన ఆంధ్రోద్యోగులకు వీరిపై చులకన భావం ఉండడంలోనూ, ఇక్కడివారికి తాము తక్కువవారమనే సంకోచభావం ఉండడంలోనూ అసహజం ఏమీ లేదు. ఒక్కతరంలో ఇవన్నీ సర్దుకుని ఉండేవి. పైగా రక్షణలు కల్పించబడడంలో, ఒకరు రక్షించువారు, ఇంకొకరు రక్షించబడువారు అని భావం ఏర్పడి, సమదృష్టికి అవకాశం లేకపోయి, తెలంగాణావారు తమని తాము ద్వితీయ శ్రేణి పౌరులుగా భావించుకోసాగారు.

ఆంధ్రప్రదేశ్‌లో, తెలంగాణా వ్యవసాయికంగా, పారిశ్రామికంగా ఎంతో అభివృద్ధి చెందింది. అయితే రెండు శాతం ప్రజలు కూడా లేని గవర్నమెంటు ఉద్యోగులలో, సర్వీసుల సంకలనంలో ఏర్పడిన చిక్కులను, అన్యాయమని చాటిస్తూ ఉండడం అన్యాయం. వీటన్నిటినీ రాజకీయ నాయకులు చక్కగా ఉపయోగించుకొని ఉద్యమం నడిపారు. అన్నిటికీ మించిన మూలకారణం మన ముఖ్యమంత్రి బ్రహ్మానందరెడ్డిగారి రాజకీయపు ఎత్తులు చిత్తు కావడం.

కలిసి ఉంటే, తెలంగాణా బాగా అభివృద్ధి చెందుతుంది. విడిపోతే నాగార్జునసాగర్ విషయంలో కూడా వేధిస్తుంది. ఒక్క తరంలో అంతరాలు అన్నీ తరించే అవకాశం ఉన్నా, మన రాజకీయ వేత్తలు ఆ అవకాశం ఇవ్వరు. వారి చేతుల్లో కీలుబొమ్మలైన ప్రజలు శాంతంగా జీవించలేరు. అలజడులను శాంతింప జేయడం కోసం, నాయకులను బుజ్జగించడంలోనూ, రాజకీయ సర్దుబాట్లు చేసుకుంటూ, వ్యవహార్ని వస్తుతూ గడపడంతో రోజులు గడుస్తూ అభివృద్ధికి అవకాశం ఉండదు. అప్పుడు ఆంధ్రప్రదేశ్ "అంధేరా పరదేశ్" అనే సార్థకనామాన్ని నిలుపుకుంటుంది. కనుక తుమ్మితే ఊడే ముక్కు వంటి దానితో కాలక్షేపం చేయడం కంటే, హాయిగా స్నేహితుల్లా విడిపోయి, ఎవరి మానాన వారు బ్రతకడమే మంచిది. విడిపోవడమొక్కటే ఈ సమస్యకు సరియైన పరిష్కారం.

—కె. ఆర్. కె. మోహన్

ఉన్నతాధికారాలన్నీ ప్రాంతీయసంఘానికివ్వాలి


ఉపరాష్ట్రంగా ప్రతిపత్తి కల్పించాలి

ఏ సమస్యైనా శాంతియుత పద్ధతులద్వారా మన భారతదేశంలో సాధించలేమని మన వాళ్ల దృఢ విశ్వాసం. అందుకు తగినట్లుగానే ప్రభుత్వ వైఖరి కూడా ఉంది.

ఆంధ్రప్రదేశ్ అవతరణకు పూర్వం తెలంగాణా ప్రాంతం వారికి ఇచ్చిన రక్షణలు, హామీలు ఖచ్చితంగా అమలు పరచడం జరగలేదు. అవతరణ పిమ్మట అభివృద్ధి జరిగినా అది తెలంగాణావారికి సంతృప్తి నివ్వలేక పోయింది. తమ న్యాయమైన హక్కులను ఆంధ్రులు కాజేస్తున్నట్లుగా భావించారు వారు. విద్వేషం చెలరేగింది. ఫలితంగా తెలంగాణా ఉద్యమం.

ఉద్యమ ఆశయం ఎలా ఉన్నప్పటికీ దాని పేర మానవత్వాన్నే సవాలు చేసే సంఘటనలు ఎన్నో జరిగాయి. సంస్కృతికి, సభ్యతకూ పేరుపడ్డ భాగ్యనగరంలో స్త్రీ శీలం బజారు కెక్కింది. ఏ స్త్రీ తలెత్తి చూడలేని 'సునాషితాల్ని' భాగ్యనగరం గోడలమీద 'సువర్ణాక్షరాల్లో' రాశారు. ఏ ప్రాంతానికి చెందినదైనా స్త్రీ శీలం, గౌరవ మర్యాదలు ఒక్కటేననే విషయాన్ని [illegible] ప్రబుద్ధులు [illegible]

తెలంగాణా వారికి జరిగిన అన్యాయానికి ఆంధ్రులు [illegible] ఆంధ్రప్రాంతంలో [illegible] వారిని వెలివేసినట్లు చూడడం, ద్వేషం పెంచుకోవడం



తెలంగాణా వ్యాసరచన పోటీలో 3 వ బహుమతి రు. 100 పొందిన వ్యాసం

నిమిత్తంగా లేదు. అందుకు ఆంధ్రులు బాధ్యులు కారు.

ఆ బాధ్యత ప్రభుత్వం వారిది. తెలంగాణా నాయకులది. కంచెయే చేను మేసినట్లు పదవి ఉన్నదే చాలని కొందరు దాన్ని నిలబెట్టుకోవడం కోసం ప్రభుత్వం చెప్పుచేతల్లో వ్యవహరించి తెలంగాణా వారి భవిష్యత్తు నాశనం చేసిన తెలంగాణా నాయకులదే ప్రధాన బాధ్యత.

“ప్రభుత్వ అధికారాలన్నీ ఆంధ్రుల చేతుల్లోనే ఉన్నాయి. మామాట వినిపించుకొనే వారు లేరు” అని తెలంగాణా నాయకులు అనుకోవడం అర్థరహితం. నిజంగా వారికి తమ ప్రాంతంవారికి న్యాయం కలుగ చేయ్యాలనే ఉంటే తమ వాదన నెగ్గనప్పుడు రాజీనామా చేయాల్సింది. అలా వారి వారి బాధ్యతను ఆనాడే గుర్తించి ఉంటే ఈనాడు ఈ క్లిష్ట పరిస్థితి పరిణమించేది కాదు. “చేతులు కాలేక ఆకులు పట్టుకొన్నట్లు” ఈనాడు ప్రత్యేక “తెలంగాణా నినాదం” అందులో అర్థం లేదు. ప్రత్యేక తెలంగాణా వల్ల అసలు సమస్య పరిష్కారం కాబోదు. ఈనాడు తెలంగాణాలో అధికారం చెలాయిస్తున్న అగ్రనాయకులందరూ ఒకప్పుడు మొత్తం అధికారాన్ని హస్తగతం చేసుకొన్నారు. వారిప్పుడు స్వార్థ

చిన్న తరగతి మధ్య తరగతి ప్రజలు కనుపించరు. ఇంకా అణచివేయబడతారు. సమస్యలు మరింత జటిలం అవుతాయి. అదొక విషవలయం కాబట్టి 'ప్రత్యేక తెలంగాణా' ఇందుకు పరిష్కారం కాజాలదు.

తెలంగాణా సమస్యకు సరియైన పరిష్కార మార్గం దీనికి ఆంధ్రప్రదేశ్‌లోనే ఒక ఉపరాష్ట్రంగా ప్రతిపత్తి కల్పించడమే.

ప్లానింగ్ శాఖ, బడ్జెటూ, విద్య, ఉద్యోగ వ్యవహారాలు పాలన వ్యవహారాలు అన్నీ ఈ ఉపరాష్ట్రానికి ప్రత్యేకంగా ఉండాలి. ఇందుకు అవసరమైన ఉన్నత అధికారాలన్నీ ప్రాంతీయ సంఘానికి ఇవ్వాలి. ఇందులో ప్రభుత్వం మళ్ళీ అనవసర జోక్యం కలిగించుకొంటే పరిస్థితి మళ్ళీ మొదటికి రాగలదని గుర్తించి వ్యవహరించాలి. అలాంటప్పుడే సమస్యకు సరియైన పరిష్కారం లభించగలదు.

—వినోదాకృష్ణ

రచయితలకి మనవి

ప్రచురణకి స్వీకరింపబడని తమ రచనలు తిప్పి పంపకోరే వారు వ్రాత ప్రతులతోబాటు తగుమాత్రం తపాలాబిళ్లలు అతికించిన, స్వంత చిరునామా కల కవర్లు పంపాలి. స్టాంపులు మాత్రం పంపిన రచనలు తిప్పిపంపటం సాధ్యం కాదు కనుక రచయితలు పై నిబంధనని గమనించ ప్రార్థన. (విడిగా స్టాంపులు అతికించిన, స్వంత చిరునామా కవరు పంపించినప్పటికీ రచనలు తిప్పిపంపటానికి వీలు కాదు.)

సం॥


ఒక వారం విపరీతం

ఫాలాక్షుడు

క్రిస్మస్ పండుగకు ఇల్లంతా దేదీప్యమానంగా అలంకరించుకుని, ఆనందించ బోతున్న ఒక కుటుంబం సొంతం సాయంత్రం లోగా బుగ్గి పాలై పోయిందట. వంటింట్లో పుట్టిన నిప్పు, పొగలో చిక్కుకున్న పిల్లల్ని రక్షించడానికి ఒకరివెనుక ఒకరు వెళ్ళి ఆ ఇంటాయన, ఆయన భార్య, ఐదుగురు పిల్లలు—మొత్తం ఏడుగురు చనిపోయారట. పిల్లలంతా మూడు నుంచి పదిహేడేళ్ళలోపు వారేనట. అయితే ఆపక్కకు రాకుండా ఒక గదిలో నిద్రపోతున్న పన్నెండేళ్ళ పిల్ల మాత్రం ఆ కుటుంబానికి వారసురాలిగా మిగిలిందట. హృదయవిదారకమైన ఈ సంఘటన పారిస్‌లో జరిగింది.

పట్టపగలు పసిగుడ్డు అపహరణ

ఒక అయిదేళ్ళ పిల్లాడు తన తమ్ముడు ఎనిమిది నెలల పిల్లాడిని ఆడిస్తుండగా ఎవరో ఇద్దరు వ్యక్తులు



వచ్చి ఆ పసిపిల్లాడిని ఎత్తుకు పోయారట. షహదారా అనే వూళ్ళో పట్టపగలు జరిగింది. ఆ ఎనిమిది నెలల పసిగుడ్డు తండ్రి పర్మానంద్ ఎంతో ఏడుస్తూ పోలీసుల శరణు కోరాడట. పాపం ఏం చేయగలడు!

దారుణ హింసాకాండ

మల్లవ్వ అనే ఆమెకు చెందిన భూభాగం తనది అని గిరిమల్లప్ప అనే ఆయన అన్నాడట. కానీ ఆమె అందుకు ఒప్పుకోక అది తన పిత్రార్జితమని, కనుక తనదేనని చెప్పిందట. గిరి మల్లప్ప ఆవూరు చైర్మన్ యం. ఆర్. పాటిల్ అనే ఆయన సహాయం కోరాడట. ఆయన మల్లవ్వని భయపెట్టి చూశాడట. దాంతో ఆమె అదే వూరుకు చెందిన కల్లప్ప అనే అతని శరణు కోరిందట. తనని పెడచెవినపెట్టినందుకు చైర్మన్ గారికి కోపంవచ్చి మల్లవ్వ కల్లప్ప మొదలైన వారు వున్న యింటికినిప్పు పెట్టించాడట. ఇంట్లోంచి కల్లప్ప బయటికి పారిపోయి వస్తే అతన్ని కాల్చి చంపేశారట. మొత్తం ఆయింట్లో ఆడ, మగ, పిల్లా పెద్దా చేరి 17 మంది మంటలకి ఆహుతి అయిపోయారట. అంతే గాక కల్లప్ప తమ్ముడు చిన్న బసప్పను గడ్డివాములో పెట్టి తగులబెట్టారట. ఈ హింసాకాండ పోయిన మార్చి 15వ తేదీ రాత్రి ధార్వార్‌కు చెందిన దూడ్గిలో జరిగింది. ఇందులో భాగస్వాములైన 14 మందినీ పట్టి వాళ్ళందరికి మరణశిక్ష విధించి చట్టం తన కర్తవ్యం నెరవేర్చుకుంది.

జబర్దస్తీ-దౌర్జన్యం

ఢిల్లీలో దేశబంధుగుప్తా రోడ్డులో వున్న ఓ టీ షాపులోకి శుక్రవారం 26వతేదీ రాత్రి ఓ ఇద్దరు జబర్దస్తీగా వెళ్ళి "అక్కారావ్‌కి పాలు కావాలన్" అన్నారట డబ్బులివ్వకుండా. డబ్బు లేకపోతే ఏ రావ్‌కైనా ఇచ్చేది లేదని టీ షాపు ఓనరు శివరావ్ అన్నాడట. వాళ్ళిద్దరూ వెళ్ళి, మరో ఇద్దరితో వచ్చి, వస్తూనే కత్తితో శివరావ్‌ని, అతని తమ్ముణ్ణి పొడిచి పారి పోయారట. శివరావ్ తమ్ముడు అక్కడి కక్కడే చనిపోయాడట.

తొందరపాటు


కుటుంబ విషయాల్లో వచ్చిన ఘర్షణలో మక్రియప్ప అనే అతను తన భార్య కావేరియమ్మను తిట్టి పోశాడట. భర్త చేత తిట్లు తిన్న తను బ్రతకడం అనవసరమని ఆమె నూతిలో దూకి ఆత్మహత్య చేసుకుందట. ఈ సంగతి తెలిసిన మక్రియప్ప తన తొందరపాటు భార్య చావుకు కారణమైనందువల్ల ఇక తను బ్రతక కూడదని కత్తితో పొట్టలోనూ, గొంతులోనూ పొడుచుకున్నాడట. ఇది కృష్ణగిరికి చెందిన పూలవుట్టు అనే వూళ్ళో జరిగింది. చావుతప్పి గాయాలకు చికిత్స పొందుతున్న మక్రియప్ప మీద పోలీసు ఆత్మహత్యా నేరం ఆరోపించి కేసుపెట్టింది. ఇట్స్ దైర్ డ్యూటీ!

* * *

బీహార్ షరీఫ్‌కు చెందిన అస్తవా అనే వూళ్ళో అర్ధరాత్రి ఓ ఇంట్లోకి ఓ దుర్మార్గుడు ప్రవేశించి ఇంటివారితో అసభ్యంగా ప్రవర్తించబోయాడట. మిగతావారు కేకలు పెట్ట గస్తీ తిరుగుతున్న కానిస్టేబులు రక్షించబోయేసరికి ఆ ఆగంతకుడు అతన్ని కాల్చి చంపి, ఇంకొకర్ని గాయపరచి, అంతర్ధానమై పోయాడట—పాపం! పోలీసు అతన్ని వెతుకుతోంది.

టెహ్రాన్ వింతలు

90 సంవత్సరాల అవివాహితుడొకాయన పట్టున ఓ 20 ఏళ్ళ అమ్మాయిని పెళ్ళాడేశాడట. మరో ఎనభై ఏళ్ళాయన తను మరోవివాహం చేసుకోవడానికి అనుమతినివ్వమని కోర్టును కోరాడట. ఈ రెండూ టెహ్రాన్ వింతలే! తన తొంభై తొమ్మిదో భార్య [62 ఏళ్ళవయస్సుట] తనతో పడకగదిలో పడుకోడానికి ఇష్టపడటం లేదని కనుక తనకు ఒక భార్య చాలా అవసరమని 80 ఏళ్ళ ఆయన ట్రాఫిక్ కోర్టుకు విన్నవించుకున్నాడట. కలియుగ కృష్ణపరమాత్మ వీరేనా.... హే భగవాన్!



* * *

ఒకే ఒక్క వారంలో బెంగళూరు పోలీసు 177 మంది జూదరుల్ని, 40 మంది దొంగల్ని 43 మంది తాగేవాళ్ళని పట్టుకుందట—శాబాషేనా!

* * *

పాపంపాడి అనే వూళ్ళో కుప్పుస్వామి అనే అతని భార్య చిన్నమ్మాళ్ అనే ఆమె పొరపాటున తాగిన కాస్త విషం వాంతి చేసుకుందట. ఆ వాంతి తిన్న కుక్క అక్కడే పడి చచ్చి పోయిందట. ఆమెను ఆసుపత్రిలో చేరుస్తే చికిత్స పూర్తి కాకుండానే చనిపోయిందట ఆమె; ఆ కుక్క ఏ కారణంగా చచ్చిందో తెలిసినా అది ఆమె కలుపుకున్నదా — లేక పరాయివాళ్ళ ప్రోత్సాహమా అనేది తెలియలేదింకా.

దొంగని పట్టించిన కాషియర్ గావుకేక

23 తేదీ వుదయం 11 గంటలకు కలకత్తా బ్యాంక్ ఆఫ్ అమెరికాకు ఒక వ్యక్తి బోలెడుడబ్బు తెచ్చి క్యాషియరుముందు పడేశాడట. ఆ కట్టలు క్యాషియరు లెక్కపెడ్తుండగా వో వ్యక్తి వచ్చి డబ్బుమీద పేపరొకటి పడేసి, అది తీస్తున్నట్టు తీసి, దాంతో పాటు వో మూడు కట్టల డబ్బు లాగేసి చెంగున గెంతు వేయబోయాడట. కానీ క్యాషియరు "ద్దొంగోచ్చే" అని వేసిన గావుకేక అతన్ని పట్టించిందట. ఆమె (క్యాషియరు గావుకేక సమయానికి వుపయోగ పడిందని ఆనందించారు— అలాని గావు కేకలన్ని వేళలా వేయరాదు.

* * *

కోయంబత్తూరులో చాలా ఖరీదైన ఒక హోటలులో తను మునిసిపాలిటీలో పని చేస్తున్న ప్యూను భోజనం చేస్తుండడం తాను ఇటీవల చూశానని, ఆ ప్యూనుకు సొంత బంగళా, ఇంట్లో రెండు టెలిఫోనులు వుండడమేగాక మధురలో చాలా సొంతిళ్ళు వున్నాయని, కారులో జామ్మని తిరుగుతుంటాడని— 15 సంవత్సరాల సర్వీసున్న ఆ ప్యూనును మరో శాఖకు బదిలీ చేశామనీ మధుర మునిసిపల్ చైర్మన్ మిస్టర్ ముత్తు అన్నారట.



* * *

వియత్నాం యుద్ధం గొడవలలో చనిపోయిన భర్తశవం మీద పడి హృదయ విదారకంగా ఏడుస్తున్న వో అభాగ్యవతిని ఫట్మన ఫోటో తీసి, ప్రపంచ పత్రికా సంబంధ ఫోటో పోటీకి పంపితే రెండో బహుమతి—వెండి పతకం వచ్చిందట.

'నా శరీర సౌష్ఠవాన్ని చూసి హిందీ తారలు ఆశ్చర్య పోతున్నారు'

- భారతి



"సినిమాల్లో పాడాలనే ఉంది కానీ ఎక్కువ చిత్రాల షూటింగుల్లో పాల్గొనడంవల్ల పాడలేక పోతున్నాను!"

నటి భారతి సి. ఐ. టి. కాలనీలో ఒక యిల్లు కట్టుకుంది. ఇల్లు చూద్దామని వెళ్లాను. నేను వెళ్లిన సమయానికి భారతి తన డ్రాయింగు రూంలో కూర్చుని 'అందమే ఆనందం' అనే పాటను పాడుతూ వుండింది 'లోపలికి రావచ్చా' అంటూ వెళ్లాను.

ప్ర: మీరు బాగా పాడుతున్నారే. సినిమాల్లో మీ పాటలను మీరే పాడవచ్చుగా?

జ: నేను బెంగుళూరులో చదువుకునే రోజుల్లోనే సంగీతాన్ని నేర్చుకున్నాను. సినిమాల్లో పాడాలనే వుంది. కానీ ప్రస్తుతం ఎక్కువ చిత్రాల షూటింగుల్లో పాల్గొనడంవల్ల, పాడలేక పోతున్నాను.

ప్ర: సంక్రాంతి కి మీరు ఏంచీరె కొంటారు?

జ: తెల్లరంగు పట్టుచీరె కొంటాను.

ప్ర: సంక్రాంతికి మీరేం చేస్తారు?

జ. నువ్వుల వుండలను చేసి దేముడికి చూపించి ఆ ప్రసాదాన్ని యిరుగు పొరుగు వాళ్లకు యిస్తాను ఆ రోజు ఆర్గురు ముత్తయిదువులను పిలిచి దక్షిణతోకూడిన తాంబూలం యివ్వడం నాకు అలవాటు. ఆ రోజు షూటింగుకు వెళ్లను.

ప్ర: మీ పేర వచ్చిన లెటరును మీ యింట్లోవాళ్లు చదివితే, మీరు కోప్పడుతారా?

జ: నాకువచ్చే వుత్తరాలను మొదట్లో నా చెల్లెలు చదువుతుంది. ఆపైనే నేను

ప్ర: మీకు వంట వచ్చా?

జ: ఓ. బాగావచ్చు. టొమాటో రసం నా స్పెషాలిటీ.

ప్ర: ఈ మధ్య, మీరు ఒక హీరోను పెళ్లాడారనే పుకారు వచ్చింది? దీనికి మీ సమాధానం?

జ. అలాంటి అపవాదులను, అభాండాలను విన్నప్పుడు మనస్సు చివుక్కుమంటుంది. ఎవరు ఎందుకు యిలాంటి గాలికబుర్లు విసురుతారో అర్థంకాదు మనలో తప్పులేనప్పుడు ఎవరేమనుకుంటే మనకేం చెప్పండి.

ప్ర: షూటింగు లేని సమయాన్ని ఎలా గడుపుతారు?

జ: కొన్నేపు చదువుతాను (నవలలను) కొన్నేపు క్యారెమ్స్ ఆడుకుంటాను.

ప్ర మీరు క్యారెమ్స్‌లో ఎక్స్‌పర్టా?

జ: నేను బాస్కెట్‌బాల్, రన్నింగ్ రేసు, షాట్‌పుట్, టెన్నీకాయిట్‌లో ఎక్స్‌పర్టును

ప్ర: మీకు ఈత, కారు డ్రైవింగు వచ్చా?

జ: నాకు ఈత రాదు. కారు డ్రైవింగు వచ్చు. కానీ యింతవరకు డ్రైవ్ చెయ్యలేదు

ప్ర: మీకు ఎన్నిభాషలు వచ్చు? ఎంత వరకు చదువుకున్నారు?

జ: నాకు ఇంగ్లీషు, తమిళం, కన్నడం, సంస్కృతం, హిందీ, వుర్దు భాషలు వచ్చు నేను పి. యు సి. వరకు చదివాను షార్టుహ్యాండు, టైప్‌రైటింగు పాసయ్యాను.

ప్ర. మీ మాతృభాష ఏది?

జ: మహారాష్ట్రం.

ప్ర: మీ శరీరం పెరగకుండా తరగకుండా వుండడానికి కారణం?

జ: నాకేం తెలుసు ఇదే ప్రశ్న చాలామంది అడుగుతున్నారు ముఖ్యంగా హిందీ తారలు చాలామంది నా శరీర సౌష్ఠవాన్ని చూచి ఆశ్చర్య పోతున్నారు.

ప్ర: మీరు ప్రస్తుతం ఎన్నిచిత్రాల్లో నటిస్తున్నారు?

జ: డజను (తెలుగు + తమిళం + కన్నడం) చిత్రాలున్నాయి. ఇవిగాక మనోజ్‌కుమార్ నిర్మిస్తున్న 'పూరబ్ అవుర్ పశ్చిమ్' హిందీచిత్రంలో ఇండియన్ గర్ల్‌గా నటిస్తున్నాను

—శ్రీనివాస్ ●

1970 లో మీ రాశిఫలం

ధనుస్సు

ప్రతి సంవత్సరం నవంబరు 22వ తేదీ నుంచి డిశంబరు 21వ తేదీవరకు సూర్యుడు ధనూరాశియందు ఉంటాడు కాబట్టి యీ తేదీల మధ్యను పుట్టినవారు ధనూరాశియందు జన్మించిన వారుగా పరిగణింపబడుతున్నారు. జనన సమయంతో కాని, నక్షత్రంతో దీనికి నిమిత్తం లేదు.

8, 17, 26 తేదీల్లో జన్మించిన వారికి యీ సంవత్సరం చాలా బాగుంటుంది.

విద్యార్థులు శ్రమమీద కృతార్థులు కాగలరు.

జనవరి :

వృత్తిలో శ్రమమీద స్వల్పాభివృద్ధిని సాధించగలరు. రావలసిన డబ్బు మీద ఆధారపడి యే వ్యవహారమూ ప్రారంభించడం తగదు. వ్యాపారంలో పోటీ వారితో పోటీ పెరుగుతుంది. ఉద్యోగంలో చెప్పుకురాని కార్యభారాన్ని వహిస్తారు. రాజకీయ వ్యవహారాల్లో చికాకులు యేర్పడతాయి. బంధువుల వ్యవహారాల్లో శ్రమపడినా, మాట దక్కదు. అధిక వ్యయం జరుగుతుంది.

ఫిబ్రవరి :

వృత్తి వ్యాపారాల్లో, మీ కార్యక్రమాలు చురుకుగా సాగుతాయి. మీరు యిదివరకు చేసిన ప్రయత్నాలు యిప్పుడు కార్యరూపాన్ని వహిస్తాయి. సాహసముతో కూడిన వ్యవహారాలు లాభిస్తాయి. విద్యా వైజ్ఞానిక రంగాల్లో మీ కృషి రాణిస్తుంది. ఆరోగ్యం బాగా ఉంటుంది. సంతానానికి సౌఖ్యసంతోషాలు లభిస్తాయి. వినోదకాలక్షేపాల్లో పాల్గొంటారు.

మార్చి :

ఏ వ్యవహారంలోను విశేషమైన ఫలితం లభించదు. నూతన వ్యాపారాలు నిరుత్సాహంగా ఉంటాయి. సమయానికి యేదో ఒక విధంగా డబ్బు చేతికి రాగలదు. సాంఘికంగా గౌరవం బాగా ఉంటుంది. విద్యా వైజ్ఞానిక రంగాల్లో మీ కృషికి ఆటంకాలు వస్తాయి. స్థిరాస్తి వ్యవహారాలు అనుకూలంగా ఉంటాయి. ప్రయాణాలోచనలు చేస్తారు.

ఏప్రిల్ :

వృత్తి వ్యాపారాల్లో అనుకూలమైన పరిస్థితులు యేర్పడతాయి. కాని యింతకుమించిన దేమీ సహాయము ఆశించడానికి అవకాశం లేదు. ప్రయాణాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. ఉద్యోగంలో మీ లబ్ధ ప్రయోజనాలకు తగిన అవకాశాలు లభిస్తాయి. నూతన మిత్రులను తెచ్చుకొంటారు. సంతానానికి సౌఖ్య సంతోషాలు లభిస్తాయి.

మే :

సహాయం చేస్తామన్నవారు సమయానికి తప్పుకోవచ్చును. ప్రయత్నించిన ప్రతిపని మెలువుగా నెరవేరుతుంది. కాని ఫలితం మాత్రం సంతృప్తికరంగా ఉండదు. ఆర్థిక వ్యవహారాల్లో మొగమాటాలు తగవు. స్థిరాస్తి వ్యవహారాల్లో చికాకులు యేర్పడతాయి. దూరప్రయాణాలు వాయిదా వేయడం మంచిది. దైవకార్యాలు నెరవేరుతాయి.

జూన్ :

కొన్ని వ్యవహారాల్లో మీరు యెంతమంచిగా ప్రవర్తించినా, ప్రయోజనం ఉండదు. వృత్తి వ్యాపారాల్లో శ్రమమీద స్వల్పాభివృద్ధిని సాధించగలరు. అధికారులవలన జరగవలసిన వ్యవహారాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. కుటుంబ వ్యవహారాలు సంతృప్తికరంగా ఉంటాయి. బంధుమిత్రులను కల్సుకొంటారు. వినోదకాలక్షేపాల్లో పాల్గొంటారు.

జూలై :

ఏ వ్యవహారంలోను సాహసించడానికి వీలులేని సమయం. కొంతమంది వ్యక్తులు మిమ్మల్ని మోసం చేయడానికి ప్రయత్నిస్తారు. సాహసముతోకూడిన వ్యవహారాల్లో నష్టం వస్తుంది. ఆందోళన కలుగుతుంది. ఉద్యోగంలో మీరు యిదివరకు చేసిన నిర్ణయాలవల్ల యిబ్బంది కలుగుతుంది. రాజకీయ వ్యవహారాల్లో చికాకులు యేర్పడతాయి.

ఆగష్టు :

వృత్తి వ్యాపారాల్లో యిదివరకు యేర్పడిన చికాకులు క్రమంగా తగ్గిపోతాయి. సమయానికి యేదో ఒక విధంగా డబ్బు చేతికి రాగలదు. ప్రయాణాలు లాభదాయకంగా ఉంటాయి. అధికారులవలన జరగవలసిన వ్యవహారాల్లో అనుకూలత లభిస్తుంది. విలువైన వస్తువులు కొంటారు. ఆరోగ్యం బాగా ఉంటుంది. మిత్రులకు సహాయం చేస్తారు.

సెప్టెంబరు :

కొన్ని వ్యవహారాల్లో మీ మంచితనమే మీకు యిబ్బందిని కలిగిస్తుంది. సామాన్యమైన పనులకు కూడా విశేషమైన ప్రయత్నం చేయవలసివస్తుంది. ఉద్యోగంలో చెప్పుకురాని కార్యభారాన్ని వహిస్తారు. రావలసిన డబ్బు మీద ఆధారపడి యే వ్యవహారమూ ప్రారంభించడం తగదు. స్థిరాస్తి వ్యవహారాలు బాగా ఉంటాయి. పుణ్యకార్యాలు చేస్తారు.

అక్టోబరు :


మీరు యిప్పుడు జరిపే వ్యవహారాలవల్ల ముందు కూడా ఉపయోగం ఉంటుంది. ప్రయాణాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. సమయానికి యేదో ఒకవిధంగా డబ్బు చేతికి రాగలదు. నూతన వ్యవహారాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. రాజకీయ వ్యవహారాల్లో అనుకూలత లభిస్తుంది శుభకార్యాల విషయంలో అభివృద్ధిని సాధించగలరు

నవంబరు :

వృత్తి వ్యాపారాల్లో ప్రయాస మీద ప్రయోజనం పొందవలసి రావచ్చును. ఉద్యోగంలో అకారణంగా అపోహలకు గురికాగలరు. మీ తాలూకు వస్తువులు పోయే ప్రమాదం ఉంది. అధిక వ్యయం అవుతుంది. కుటుంబ వ్యవహారాల్లో కార్యభారం పెరుగుతుంది. దూర ప్రయాణాలు వాయిదా వేయడం మంచిది. దైవకార్యాలు నెరవేరతాయి.

డిశంబరు :

వృత్తి వ్యాపారాల్లో మీ కార్యక్రమాలు చురుకుగా సాగుతాయి. భాగస్వాములతో కలిసి చేసే వ్యాపారాల్లో ఆదాయం బాగా ఉంటుంది. అధికారులవలన జరగవలసిన వ్యవహారాలు శ్రమమీద నెరవేరతాయి. సాంఘిక కార్యక్రమాల్లో మీ ప్రాముఖ్యత పెరుగుతుంది. ఆరోగ్యం బాగా ఉంటుంది. సాహిత్య కళారంగాల్లో మీ కృషి రాణిస్తుంది.



మకరం

ప్రతి సంవత్సరం డిశంబరు 22వ తేదీనుంచి జనవరి 20వ తేదీవరకూ సూర్యుడు మకరరాశియందు ఉంటాడు కాబట్టి యీ తేదీల మధ్యను పుట్టినవారు మకరరాశియందు జన్మించిన వారుగా పరిగణింపబడుతున్నారు. జనన సమయంతో కాని నక్షత్రంతోకాని దీనికి నిమిత్తం లేదు.

8, 17, 26 తేదీల్లో జన్మించిన వారికి యీ సంవత్సరం చాలా బాగుంటుంది.

విద్యార్థులు కొంచెం శ్రమమీద మంచి మార్కులతో కృతార్థులు కావచ్చును.

... మీ రాశిఫలం

జనవరి:

వృత్తివ్యాపారాల్లో అనవసరమైన శ్రమకు గురి కాగలరు. ఏ వ్యవహారంలోను ఇతరులను విశేషంగా నమ్మడం తగదు. సాహసముతో కూడిన వ్యవహారాల్లో నష్టం వస్తుంది. ఉద్యోగంలో ముఖ్యమైన పనులు మీరు స్వయంగా చూడడం మంచిది. కుటుంబ వ్యవహారాల్లో కార్యభారం పెరుగుతుంది. ప్రయాణాల్లో ప్రయాస అధికంగా ఉంటుంది.

ఫిబ్రవరి:

భాగస్వాములతో కలసి చేసే వ్యాపారాలు బాగా ఉంటాయి. ఇతరుల వ్యవహారాల్లో మీరు జోక్యం చేసికోవలసి వస్తుంది. రావలసిన డబ్బు సమయానికి అందుతుంది. భారీ యెత్తున చేసే వ్యాపారాలు బాగా ఉంటాయి. ఆరోగ్యం సామాన్యంగా ఉంటుంది. ప్రయోజనం గల పరిచయాలు యేర్పడతాయి. నూతన విషయాలను తెల్సుకొంటారు.

మార్చి:

మీకు నష్టం కలిగించడానికి ఇతరులు చేసే ప్రయత్నాలు మీకు అనుకూలంగా మారుతాయి. వృత్తిలో నూతనావకాశాలు లభిస్తాయి. ఉద్యోగంలో అధికారుల అభిమానాలను పొందగలరు. ప్రయోజనం గల వ్యక్తులను కల్సుకొంటారు విద్యా వైజ్ఞానిక రంగాల్లో మీ కృషి రాణిస్తుంది. రాజకీయ వ్యవహారాలు బాగ ఉంటాయి.

ఏప్రిల్:

నమ్మిన వారివల్ల ఇబ్బందులకు గురికాగలరు. ఇతరుల నిమిత్తం మీరు శ్రమ పొందవలసి వస్తుంది. సాహసముతో కూడిన వ్యవహారాలు మొత్తంమీద లాభించగలవు. విద్యావైజ్ఞానికరంగాల్లో మీ కృషి రాణిస్తుంది ఆరోగ్యం బాగా ఉంటుంది సంతానానికి సౌఖ్యసంతోషాలు లభిస్తాయి. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు.

మే:

కొంతమంది వ్యక్తులు మిమ్మల్ని నమ్మించి మోసం చేయడనికి ప్రయత్నిస్తారు వృత్తివ్యాపారాల్లో మీ కార్యక్రమాలు బాగానే ఉంటాయి. మీరు కొన్ని మొగమాటాలకు లొంగిపోవడం వలన ప్రయాస కలుగుతుంది. అధికారులవలన జరుగవలసిన వ్యవహారాలు శ్రమమీద నెరవేరతాయి. శుభకార్యాల విషయంలో అనుకూలమైన సంఘటనలు జరుగుతాయి

జూన్:

వృత్తివ్యాపారాల్లో మీ ఆలోచనలకు తగిన అవకాశాలు లభిస్తాయి. మీ మంచితనమే మీకు ఇబ్బందిని కలిగిస్తుంది. రాజకీయ వ్యవహారాలు బాగా ఉంటాయి. స్థిరాస్తి వ్యవహారాల్లో అనుకూలత లభిస్తుంది. సాటివారిలో గౌరవం బాగా ఉంటుంది. కుటుంబ సంతోషం లభిస్తుంది. ప్రయాణాలు లాభదాయకంగా ఉంటాయి. సజ్జన సాంగత్యం లభిస్తుంది.

జూలై:

భాగస్వాములతో కలసి చేసే వ్యాపారాలు బాగా ఉంటాయి. వృత్తిలో శ్రమమీద స్వల్పాభివృద్ధిని సాధించగలరు. రావలసిన డబ్బుమీద ఆధారపడి యే వ్యవహారమూ ప్రారంభించడం తగదు. రాజకీయ వ్యవహారాల్లో చికాకులు యేర్పడతాయి. ఆడంబరం కోసం వ్యయం చేస్తారు.

ఆగస్టు:

ఏ వ్యవహారంలోను మీరు తొందరపడటం తగదు. కొంతమంది వ్యక్తులు మిమ్మల్ని కవ్వించి కలహ ప్రసంగం తీసికొని రావడానికి ప్రయత్నిస్తారు. ఉద్యోగంలో కార్యభారం పెరుగుతుంది. కుటుంబ వ్యవహారాల్లో అధిక వ్యయం జరుగుతుంది. సాహసముతో కూడిన వ్యవహారాల్లో నష్టం రాగలదు. ప్రయాణాలు వాయిదా పడతాయి.

సెప్టెంబరు:

వృత్తివ్యాపారాల్లో ఆదాయ వ్యయాలు రెండూ కూడా పెరుగుతాయి. కొన్ని వ్యవహారాల్లో అధిక వ్యయం జరుగడం వలన ఆర్థికంగా ఒత్తిడి వస్తుంది. ఉద్యోగంలో మీ కృషిని అధికారులు గుర్తించగలరు. సాహిత్యకళారంగాల్లో మీ కృషికి అవకాశాలువస్తాయి. ప్రయాణాల్లో శ్రమ కలుగుతుంది. ఆరోగ్యం సామాన్యంగా ఉంటుంది

అక్టోబరు:

అన్ని వ్యవహారాల్లోను మీ ప్రయత్నాలు బాగా ఉంటాయి. వృత్తివ్యాపారాల్లో ఇదివరకు ఆగిపోయిన వ్యవహారాలను తిరిగి లాభదాయకంగా పూర్తి చేయగలరు. నూతన వ్యవహారాలు లాభించగలవు. వృత్తిలో ప్రయోజనం గల వార్తలను వింటారు. విలాస వస్తువులు కొంటారు. బంధుమిత్రులను కల్సుకొంటారు. దైవకార్యాలు నెరవేరుతాయి.

నవంబరు:

వృత్తివ్యాపారాల్లో మీ కార్యక్రమాలు బాగానే ఉంటాయి. కాని ప్రతి వ్యవహారంలోను మీకు యేదో ఒక సందేహం కలుగుతుంది. సాహసముతో కూడిన వ్యవహారాలు మొత్తం మీద లాభిస్తాయి. సాటివారిలో గౌరవం బాగా ఉంటుంది. కుటుంబ వ్యవహారాలు సంతృప్తికరంగా ఉంటాయి. నూతన విషయాలను తెల్సుకొంటారు. సజ్జన సాంగత్యం లభిస్తుంది.

డిశంబరు:

మీ ఆలోచనలు ఇతరులకు సలహా రూపంలో బాగా ఉపకరిస్తాయి. మీరు తాత్కాలికోద్రేకానికి లొంగిపోవడంవలన చేజిక్కిన అవకాశాలను కోల్పోయే ప్రమాదం ఉంది. నూతన వ్యవహారాలు శ్రమ మీద ఫలిస్తాయి. కుటుంబ వ్యవహారాల్లో చికాకులు యేర్పడతాయి. అధిక వ్యయం జరుగుతుంది. పుణ్యకార్యాలు చేస్తారు.

(వైవాహం కుంభం, మీనం)

—మహేష్

ప్రశ్నోత్తరం

....కె. రామలక్ష్మి....

ఏ. వి., గుంటూరు

నన్ను ఆదర్శంగా రచయిత్రులు కావా లనుకునేవాళ్ళకి ఏమిచ్చే సలహా?

బాగా ఇబ్బందిలేకుండా, కొంచెం పెద్ద రచనలు చేసే వీలిక పెంచుకోమంటాను — లాభసాటి లు!

కె. ఆర్. కె విశాఖపట్నం

మీకు పాండిత్యం మీద నమ్మకం ఉందా?

ఉంది. ఇతరులు కష్టపెట్టే పాండిత్యం, కొంచెం కష్టమైనా ఆనందమైనా లభ్యం కల్పించ టం పాండిత్యం అని నేను భావిస్తాను.

ఆట సరదా వచ్చేటప్పుడు సెలాఖ రులో ఎవరినైనా దేవుడు తీసుకో బోతా ఉండేవాణ్ణి ఇప్పుడు మూడు ఇంటోస్తున్నా అంటే...

ఎంత వెన్నెక్కి ఎంతగాలి అని ఏలేదా? సంపాదన పెరిగే అంతే ఖర్చు అదే పెరుగుతుంది! [ఖర్చులతోపాటు సంపాదన పెరగదు ఏదేం కర్మా?]

ఎం. జి. ఎస్., పాత మత్తగిరి

స్త్రీ విద్యం మాట్లాడరా అప్పుడు ఉన్న వాళ్ళాంటివారి రచనలు పెద్దపత్రికలు ప్రచురించటం లేదు చెప్పి మమ్మల్ని బాధలు కొత్త పేరున్న రచయితలు ఏ పత్రికలో తిప్పు కుంటుండా ప్రచు రిస్తాయి — చిన్న పత్రికలు...

ఏం చేద్దా మంటారు సుబ్రహ్మణ్యంగారూ? పేరున్న రచయితలు చెత్త రాయనీయకుండా, ఎవ్వరూ విద్యం స్త్రీలికలు మాలాంటి వారిని తిర గ్గొట్టకుండా ఏం చేద్దాం చెప్పండి—..... నిరాహార దీక్ష తప్పింది ఏదైనా సూచించండి మరి!!

ఎస్. ఎస్. డీ., వ్యాఘ్రేశ్వరం

ప్రేమ విశ్లేషణా 'కొల్చుకు తినడమా?' అని మీరు వ్రాసినదాంట్లో పెళ్ళి కాకుండా అబ్బాయిని పెంచుకుంటున్నానని రాసి, పిల్లాడివెంత ఇంపోజిషన్ వ్రాయిస్తూంటే చూడాలో చ్చాలని వ్రాశారు. ఇక్కడ మీరు వ్రాసిన దానికి అర్థం వివరించండి ఉన్నయ్యా.

బిడ్డ తల్లి నీవా వచ్చిందీ అనా అనుమానం. బాబు కుంది ఏముంది పెట్టిందక్కడ.... నేను అలా ఏ పద్ధతి రాస్తే పొరపాటేమైనా అను కుంటారని వాళ్ళు కొంచెం ఎడిట్ చేశారు". అందుకే అర్థం అలా మారిపోయింది.

ఆర్. ఎస్. సి. వి. జి. ఆర్, పాడిపేట

అమ్మగారూ, దైవంతన్న తల్లి ఎలా గొప్పది

దైవం కూడా నిన్ను తప్పేది చెల్లి గర్భంలో పెంచి పోషించదు. ఒక్క తల్లి తప్ప!

ఒక బిడ్డకందు తల్లి ప్రేమ పరుగానూ, వార్య కండక్టరుగానూ అంటే? జీవితం బస్సు అనుకుంటే ఇప్పుడు జరిగేది అంతే కదా?

ప్రకాష్, బరంపురం

మీ 'వారిజ' లోని రామలక్ష్మి పాత్ర ప్రత్యక్షమయి నట్టుండి అప్పుడు మిమ్మల్నే ఆ పాత్రలో ప్రతిబింబింప చేశా రేమోనని అనుమానం. నిజమేనా?

నేను 'వారిజ' పూర్తిగా చదవలేదు. అది పుస్తకాలలో తెలిసిన పేర్లన్నీ ఎక్కువున్నది. అది ఆపడ అలవాటు. అవి పేర్లే!

బి. ఎస్. ఆర్. కె. సికింద్రాబాదు

మీరు ఆశించిన ప్రేమను మీరు పొందివుండక పోయివుంటే మీ కాలంబన మైన మార్గం ఏమిటి?

స్వయంపోషణా ప్రయత్నం!!

వై. ఆర్. ఆర్, మద్రాసు

ఆర్యా, మీరు మీరావేశము దాల్చి సంపాదకులకు వ్రాసిన సుదీర్ఘమైన లేఖ చదివాను. ఇప్పటికి స్త్రీలకి బొట్టు అలంకరణమేఅని, ఆచారం చాలా కొత్తదనని చెప్పడానికి సాహసిస్తున్నాను. బొట్టు మనకు మిగిలిపోయిన ఆటవిక సంప్రదాయ చిహ్నం అని ఒక అభ్యుదయ రచయిత చెప్పారు—బొట్టు పుట్టుపూర్వోత్తరాలను గురించి అడిగినప్పుడు. అలాగే ఒక ప్రముఖ భాషాశాస్త్ర వేత్తనీ, సంప్ర దాయ సందర్భాలు క్షుణ్ణంగా తెలిసినవారిని అడిగినప్పుడు అది అలంకరణ ప్రాముఖ్యమే గాని శాస్త్ర ప్రాముఖ్యంకలది కాదని తెలియ చెప్పారు. నే తెలుసుకున్న విషయాలనే మీరాముందు పెడు తున్నాను. అనవసరంగా ఆవేశపడి ఎన్ను కొప్పడ్డారు !!

టి. టి. డి. మడికొండ

జీవిత భాగస్వామిని ఎన్నుకోవేటప్పుడు తన యిష్టంవచ్చిన వ్యక్తిని ఎన్నుకో వాలా? తల్లితండ్రులు తెచ్చిన సంబంధం చేసుకోవటమే మంచిదా?

ధైర్యం, ఆత్మవిశ్వాసం లేకపోతే తల్లి తండ్రులు తెచ్చిన సంబంధం ఒప్పుకోవటమే మంచిది.

మోహన్ బాబు, ఆగ్రా

రామలక్ష్మిగారు, ఒక హిందూ సంప్రదాయము ప్రకారము వివాహం అయినాకే భర్తయింటిపేరే స్త్రీయింటి పేరుగానూ ఉంటుంది కదా నాగరిక పేరుతో స్త్రీ స్వంత ధోరణితో తన పుట్టింటి పేరుకొనే కొనసాగించ ఉనుకొంటే, అలాంటి స్త్రీని ఏం చేయాలి? ఏమనాలి?

సంప్రదాయ ప్రకారం అయితే ఉప్పు పాతరి వేయవలసిందే!

టి ఆర్. ఆర్, C/O 99 ఏ, పి. ఓ.

భార్య చెప్పుమాట వినకుండా తల్లి తండ్రులమాట విన్నప్పుడు భర్త ఏమి చేయవలయును?

ఆ తల్లిదండ్రుల దగ్గరే ఉండమని సలహా ఇవ్వాలి.

వి. ఏ, విజయవాడ

పెళ్ళి అనేది లేకపోతే ఏమిటి?

కష్టేలేదు!

వి. పి. ఎస్, కిన్నెర

ఆశ ఉన్నవాడే జీవిస్తాడు కాని ఆశ లేనివాడు జీవించలేడా?

ఆశలేని వ్యక్తులు ఉండరు. ఆశ అనేది ఒక ఆనందం ఈ ప్రపంచంలో అందరికీ అందు బాటులో ఉండేది అదొక్కటే నేమో.

యు. ఎస్. ఆర్. బిలాస్‌పూరు


మీరు ప్రశ్నలకు యిస్తున్న సమాధానాలు చమత్కారంగా ఉంటాయి...

కొంతవిద్యా కొంత విజ్ఞానం, కొంతఅజ్ఞానం కూడా ఉంటేనే— ఏదో ఉపయోగం!

వి. వి. ఆర్. కే, బందరు

నాకు అందరితోనూ స్నేహం చేయా లని ఉంటుంది. కాని స్నేహం నిలవటం లేదు. కారణం ఏమి అంటారు? నా తో పాటు స్నేహితుల లోపమా?

స్నేహం నిలబెట్టుకోవడం, నేను పెంపొం దించు కోవడం మంచి గుణమనడానికే మానా సిక వారధ్యానికి ముఖ్యం. ●


HLP
APBD
BOOKS FOR YOU
ఇంటింటా సొంత గ్రంథాలయం ప్రణాళిక
ఇప్పటివరకు 26,000 చేరారు!
వారు కోరుకున్న పుస్తకాలు 6,00,000 పైగా అందచేశాం.
ఇందులో 1,35,000 పుస్తకాలు ఉచితంగా పంపాము. ఇవన్నీ
52,000 పైగా బంగీలలో ఖర్చులు మేమే భరించి రవాణా చేశాం.
పుస్తకప్రియుల మాసపత్రిక పుస్తకప్రపంచం 10,00,000 ఉచితంగా పంపాం
* దేశంలో అన్నిరేట్లూ పెరిగాయి గాని హెచ్. ఎల్. పి చందారేటు మాత్రం ఇప్పటికీ అదే-అదే... రేపటిమాట చెప్పలేము - కాబట్టి వెంటనే మా హెచ్.ఎల్.పి ప్రణాళికలో చేరి - ఈ రేటుతోనే అన్ని సదుపాయాలూ పొందండి!
* 3500 పైగా ఉత్తమ తెలుగు పుస్తకాలూ, 400 పైగా ఇంగ్లీషు పుస్తకాలూ, ఎమెస్కో పుస్తకాలు చేరిన జాబితానుండి మీకు కావలసినవి మీరే కోరుకోవచ్చు.
* మంచి మంచి పుస్తకాలు చవగ్గా సంపాదించి స్వంత గ్రంథాలయం నెలకొల్పుకోవాలని లేదూ? - ఉంటే పేజీ తిప్పండి →
* రోజుకు 25 పైసలు కూడా పడని లెక్కను నెలకు రు 7-50 చందా 12 నెలలు కడితే మీకు...
* రు 100 విలువచేసే మంచిమంచి తెలుగు, ఇంగ్లీషు పుస్తకాలూ.
* ఇవి కాక 10 ఉచిత పుస్తకాలూ...
* వివిధ విషయాలతో నెలనెలా వచ్చే పుస్తకప్రియుల పత్రిక 'పుస్తక ప్రపంచం' 12 నెలలు ఉచితం!
* పోస్టు ఖర్చు పైసాలేకుండానే ఇవన్నీ మీకు ఉచితంగా చేరతాయి!
* ఇవన్నీకాక ఫిబ్రవరి 15 లోగా చేరేవారికి గొప్ప బహుమతి!!

హెచ్.ఎల్.పి. ప్రణాళిక పూర్తి వివరాలు

మీరు చెయ్యవలసింది

నెలనెలా రు 7.50 చొ॥ వరసాగ్గా 12 నెలలు కట్టండి



12 X 7.50 = 90.00!

దాని ఫలితం



రు90=రు136!!!

'మీరు కట్టిన ఆ మొత్తం రు90లకూ మీకు రు136ల ప్రతిఫలం ముడుతుంది!

అదెలాగంటారా

* రు100 లకు: దేశంలోని పెద్దపెద్ద సంస్థలు ప్రచురించిన సుమారు 3500 ఉత్తమ తెలుగు పుస్తకాలు, 400 పైగా ఇంగ్లీషు పుస్తకాలూ, ఎప్పటికప్పుడు వచ్చే పుస్తకాలూ గల పెద్ద కేటలాగులో నుంచి మీరే ఏరి కోరుకునే పుస్తకాలు వస్తాయి!



* రు20 పైగా ఖరీదు చేసే 10 ఉచిత పుస్తకాలు మీకు అదనంగా వస్తాయి!
* ఆరు రూపాయలు ఖరీదు చేసే 'పుస్తకప్రపంచం' మాసపత్రిక ఆ పన్నెండు నెలలూ మీకు ఉచితంగా అందుతుంది
* పోటికయ్యే రు 8.50 పైగా రవాణా ఖర్చు యావత్తూ మేమే భరిస్తాము
* రు1-50 ఖరీదు చేసే పెద్ద కేటలాగు ఉచితంగా పంపుతాము -

ఫిబ్రవరి 15 లోగా చేరేవారికి గొప్ప బహుమతి! వివరాలకు పక్కపేజీ →

అంటే

రు 100.00	{మీరు కోరుకునే పుస్తకాలు}
రు. 20.00	{10 ఉచిత పుస్తకాలు}
రు. 6.00	{పుస్తక ప్రపంచం 12 సంచికలు}
రు. 8.50	{రవాణా ఖర్చులు}
రు. 1.50	{పెద్ద కేటలాగు}
రు 136.00	విలువగల

పుస్తకాలూ సదుపాయాలూ పొందడం మీకు దాదాపు 50% లాభం!

ఇవన్నీ వచ్చే విధానం

మొదటి నెల చందా రు7.50. కట్టగానే...

1. మీరు కోరుకునే నాలుగు ఉచిత పుస్తకాలూ..
2. పుస్తక ప్రపంచం పత్రికా
3. దాదాపు 3500 తెలుగు పుస్తకాలూ 400 పైగా ఇంగ్లీషు పుస్తకాలూ, ఎప్పటికప్పుడు పుస్తకాల వివరాలున్న పెద్ద కేటలాగు
4. మీ ఖాతా వివరాలు మీకై మీరు రాసిపెట్టుకోడానికి రికార్డు పుస్తకమూ వెంటనే అందుతాయి!




6 నెలలు చందా కడితే

1. మా కేటలాగు నుంచి మీకై మీరే ఏరి కోరుకునే రు45ల. విలువైన పుస్తకాలూ-
2. మరి మూడు ఉచిత పుస్తకాలూ అందుతాయి;


12 నెలల చందా పూర్తి కాగానే

1. మీరు ఏరుకునే రు55ల విలువ గల పుస్తకాలూ
2. మరో మూడు ఉచిత పుస్తకాలూ అందుతాయి
* ఈ పన్నెండు నెలలూ 'పుస్తక ప్రపంచం' మాసపత్రిక నెలనెలా అందుతూనే వుంటుంది
* పైవాటికయ్యే రవాణా ఖర్చులన్నీ మేమే భరిస్తాము




మధ్యలో మానేస్తే

మీకేమీ నష్టం వుండదు- చందాదారులు ఒకవేళ ఎప్పుడైనా ఏ కారణం చేతైనా అర్ధాంతరంగా చందా మానివెయ్యదలిస్తే- నిరాక్షేపణగా మానవచ్చు. అప్పటికి వారు కట్టిన సొమ్ము వారికి పుస్తకాల రూపంలో ముట్టి తీరుతుంది - ఎటొచ్చీ- ఈ నెల్లో వారికి అంతవరకూ పంపిన ఉచిత పుస్తకాలూ, పుస్తక ప్రపంచం సంచికల ధరా- రవాణా ఖర్చులూ మినహాయిస్తాము



ఫలించని కోరిక



ఎ. విజయలక్ష్మి

'రైలు వేగంగా కదలిపోతూనే వుంది.

లలిత మనసులో ఆలోచనలు సుళ్ళు తిరుగుతూ హృదయము భారమై తల వేడెక్కిపోయి, బెర్తుమీద వాలిపోయింది కళ్ళు మూసుకుని. అలా ఎంతసేపు పడుకుందో ఆమెకే తెలియదు.

'భోజనము తీసుకుంటారా అమ్మా!' అనే జవాను మాటతో వులిక్కిపడి లేచి, 'నాకేమీ వద్దు. ఆకలి లేదు. నువ్వు తినేసిరా' అని చెప్పింది.

'పాలు తేనా అమ్మగారూ!'

'వద్దు. ఫ్లాస్కులో వున్నాయిలే, నువ్వు వెళ్ళు'

చేసేదేమీలేక పనివాడు వెళ్ళిపోయాడు. అంతలో ఓ వ్యక్తి సూటుకేసుతో లోపలికొచ్చాడు. అతను అందంగా, పొడుగ్గా వున్నాడు. అతన్ని చూస్తూనే అతనెవరో గుర్తుపట్టింది. 'జుట్టుకూడ నెరవలేదు. వయసు అతనిమీద తన ప్రభావము చూపలేదు. సందేహము లేదు. ఇతను మోహనే. అతన్ని ఒకటి రెండు సార్లు అక్కృతో చూచింది. అయినా ఎందరిలో అతను వున్నా అతన్ని పోల్చగలదు. అక్క ఎక్కడుందో...అసుదీర్ఘ లోకాలలో ఈతని కోసము నిరీక్షిస్తూ వేచి వుందేమో' అనుకుంటూ, అతనికేసి చూచింది. అతనూ పరీక్షగా తన్నే చూస్తున్నాడు.

పలకరించాలని అనుకుంటూ 'తను జ్ఞాపకమున్నట్లే వుంది' అనుకుంటూ.

'ఎక్కడకు వెళుతున్నారు? కులాసా?' అంది. మనసులో ఇంకా అడగాలని వున్నా.

'మద్రాసు వెడుతున్నాను. ఏదో మీ దయవల్ల ఇలా వున్నాను. మీరు రాధ చెల్లెలు లలిత కదూ!' అన్నాడు...

'అవును. గుర్తుకొచ్చానన్నమాట'.

'రాధపోలికలు మీలో చాలా వున్నాయి'.

రాధ స్మృతిలో అతని అంతరంగములో మానుకున్న గాయము రేగినట్లయింది, వదనము వాడిపోయింది.

అతని వాడిన మోము చూచి మరి మాట్లాడక చూపులు తిప్పుకుని ఆలోచనలలో మునిగిపోయింది. మనసు గతము లోనికి జారిపోతూంది. మనసు గత స్మృతులలో బాధగా బరువుగా వుంది.

ఆ రోజుల్లో మోహన్‌వాళ్ళు రాజమండ్రిలో తమ యింటికి నాలుగిళ్ళ అవతల వుండేవారు. మోహన్ నాన్నగారు, రాధ తండ్రి సుందరరావుగారు మంచి స్నేహముగా, ఒకరి యింటికి ఒకరు వచ్చిపోతూ, తరుచు విందులు ఏర్పాటు చేసుకుంటూ ప్రాణమిచ్చుకునే వారు. స్నేహధర్మానికి అడ్డురాని పట్టింపు, భోజన విషయాలు, రాధ పెళ్ళి విషయములో సంప్రదాయము, కులం గుర్తు వచ్చాయి ఆ తండ్రికి.

మోహన్, రాధ అన్న రామం ఇద్దరూ స్నేహితులు. తరుచు మోహన్, రామంతో, రాధతో బాట్‌మింటన్, కారమ్స్ ఆడుతూ చీకటిపడితే అక్కడే భోజనము చేసేవాడు. రామం, రాధ వాళ్ళ యింటికి వెళ్ళినా అలానే జరిగేది. ఎప్పుడేనా వాళ్ళతో లలిత కలిసేది. అక్క ఎప్పుడూ నవ్వుతూ, నవ్విస్తూ తిరుగుతూండేది. మోహన్ని చూడగానే ఆ కళ్ళు మరింత అందంగా కాంతిగా ప్రకాశించేవి.

ఎప్పుడూ చిరునవ్వు చిందే మోముతో ఎంత అందముగా వుండేది !

రోజూలానే ఆ రోజు సాయంత్రము మోహన్ వచ్చాడు. శుక్రవారమని అక్క తలంటు పోసుకుంది. అన్నయ్య ఎక్కడికో నాన్నగారు పనిమీద పంపుతే వెళ్లాడు.

తాను మర్నాడు టెస్టు వుందని వరండాలో పడక కుర్చీలో పడుకుని చదువుకుంటూ అప్రయత్నంగా తలెత్తి తోటలోకి చూచింది.

వెంటనే దృష్టి మళ్లించి, 'అమ్మో... నాన్నగారేనా, అమ్మేనా చూస్తే' అనుకుంటూ లేచి కంగారుగా వెనక్కు తిరిగింది. తాను ఇంతసేపూ గమనించనే లేదు. నాన్నగారు తన వెనకగుమ్మంలో నుంచుని వున్నారు. తాను చదువువంకన వాళ్లను చూస్తోందనుకోలేదు కదా! అనుకుంటూ గబగబా లోపలికి వెళ్లిపోయింది. ఆ దృశ్యము ఎప్పుడూ మరువలేదు. నీ రెండలో అక్క, మోహన్ ఎంత బావున్నారు. అక్క మోహన్ మెడచుట్టూ చేతులు వేసి నవ్వుతూ ఏదో చెపుతోంది.

అతను ఆసక్తిగా వింటున్నాడు. చేతిలో బొటు లేదు. వాళ్ళు అలా ఎప్పటినుండి వున్నారో అనుకుంది. తన మనసులో ఎంతో దిగులుగా వుంది. అక్క తన్ని ఎవరూ చూడలేదను కుందేమో! ఎంతో వుత్సాహముగా మరో ఐదు నిమిషాలకు హాల్లో అడుగు పెట్టింది. భయంగా చెవులు నిక్కపొడుచుకుని వింటోంది. తండ్రి ఏమంటాడో? 'ఎన్ని రంకెలు వేస్తాడో!' అనుకుంటూ. కానీ యిల్లంతా నిశ్శబ్దముగా వుంది. తండ్రి గొంతు విన్పించలేదు, అక్క గదిలో సన్నగా పాడుకుంటూంది. పిల్లలు ఆటలకు వెళ్లిపోయారు.

ఆ నిశ్శబ్దము, ఆ ప్రశాంతత లలిత మనసులో శాంతి కలిగించలేక పోయాయి.

రాత్రి భోజనాలు అయిపోయాయి. మంచినీళ్లు తాగి పడుకుందామనుకుంటూ వంటింట్లో అడుగుపెట్టిన లలితకు పెరటిలోనుండి మాటలు విన్పిస్తున్నాయి. గుమ్మంలోనుండి చూచింది. అక్క, అమ్మ. అమ్మ కళ్ళు తుడుచుకుంటూ ఏదో చెప్పుతోంది. స్పష్టంగా తెలియకపోయినా సాయంత్రము జరిగిన సంఘటన గురించే అనుకుంది.

అంతలో అక్క 'ఎన్నయినా చెప్పు నేను మోహన్ని తప్ప చేసుకోను మరోలా జరిగిన్నాడు నేను ఈ లోకంలోనే వుండను' అంటూ విసురుగా వచ్చేస్తూ గుమ్మంలో నిలపడ్డ తన్ను ఒక నిమిషము చూచి లోపలి కెళ్లిపోయింది.

అమ్మని ఓదార్చాలన్నా తన శక్తి చాలదు. నాన్నగార్కి ఎదురు చెప్పలేక కూతురి కోరిక కాదనలేక అమ్మ నలిగిపోతూందని భోజనాలవేళ గమనించిన లలిత నెమ్మదిగా లోపలి కెళ్లిపోయింది.

ఏ గొడవా లేకుండా పదిరోజులు దొర్లిపోయాయి. అక్క గదిలోనుండి బయటకు రావటములేదు. మోహను వచ్చినా అన్నయ్యతో మాట్లాడి వెళ్లిపోతున్నాడు. 'రాధేది' అని అన్నయ్యని అడిగినప్పుడు 'ఒంట్లో బావుండడము లేదురా' అని తప్పించుకున్నాడు.

* * *

ఆవేళ అక్కని చూచుకోడానికి పెళ్లి వారు వస్తారని అమ్మ ఒకటే హడావిడి పడిపోతూంది మధ్యాహ్నము నుండి. అక్క గది విడిచి బయటికి రాలేదు.

ఎంత ప్రయత్నించినా, అక్కని వాళ్ళ ఎదరకు తీసుకు వద్దామన్న అమ్మ తలపు ఫలించలేదు. దువ్విన జుట్టు విరబోసుకుని, వికృతంగా నవ్వుతూ, ఏదో... ఏదో మాట్లాడుతూ పిచ్చిచేష్టలు మొదలుపెట్టింది. నాన్నగారు అక్కని చూచి నిర్విణ్ణులయిపోయారు. అమ్మ కన్నీళ్ళు పెట్టుకుంటూ 'అది చేసుకుంటానన్న వాడికి ఇవ్వాల్సింది. మతి కూడా పోగొట్టుకుంది' అని కట్టలు త్రెంచుకున్న నదీ ప్రవాహములాటి కన్నీరు ఆపలేక అక్కడనుండి వెళ్లిపోయింది.

అక్కకు ఒంట్లో బాగులేని కారణము చేత చూపులు నాలుగురోజులు వాయిదా వేయమని కంబురంపారు నాన్నగారు. అక్కలో మార్పేమీ లేదు. పైగా అక్కని చూచిన డాక్టరు కూడ మతి స్థిరము తప్పింది అని నిద్రకు మందు ఇచ్చి వెళ్లిపోయాడు.

అమ్మతో ఏం చెప్పారో కానీ అమ్మ నా దగ్గరకువచ్చి 'లలితా! మీ నాన్నగారు ఆ పెళ్లివారు ఈ రోజు వస్తారని చెప్పారమ్మా! అక్కని చేసుకోవడము ఎలాగూ కుదరదు. నువ్వు చూడమ్మా! నీ కిష్టమైతే చేసుకోవచ్చు' అంది పిచ్చి అమ్మ. 'తన యిష్టము, నా యిష్టము గుర్తించే దెవరు ? గుర్తించే వారుంటే అక్క కీ గతే పట్టేదా: అక్క మనసు సున్నితము కాబట్టి దెబ్బతింది. తను మొండిది ఏది ఎలా జరిగినా తట్టుకోగలదు

అక్కకన్న, ఏడాదే చిన్నది అవటం వల్ల యిద్దరూ ఒక్కలా వుండేవారు. తాను అక్కకన్న ఒక చాయ తక్కువయినా యిద్దరూ కవలపిల్లల్లా వుండేవారు. పెళ్లివారు వచ్చి తన్ని చూసుకున్నారు. రెండో అమ్మాయిని ఇస్తున్నారు కనుక మరో రెండు వేలు ఎక్కువ యివ్వాలని, లాంఛనాలు కనీసం రెండువేలు యివ్వాలని కబురు చేసారు. మొత్తము పన్నెండువేలు అన్నమాట. నాలుగు వేలు ఎక్కువిస్తే, తమ పరువు ప్రతిష్టలు, లోటుపాట్లు సర్దుకుపోతాయి గావును. అవకాశము వస్తే జారవిడవక ఎక్కువ గుంజాలన్న దురాశ కాకపోతే మరేమిటి? తనకేం లోటు? అక్కకన్న ఏడాదే చిన్న అయిన తను బి.యస్.సి. ఫస్టియర్ చదువుతోంది. ఈ జలగల్లాటి మనుష్యులలో కాలం మారుతూన్నా వీళ్లలో మార్పు రాదు. తన మనసు ఆలోచనలతో, ప్రమేయం లేకనే పెళ్లి స్థిరపడిపోయింది. అక్క విషయం గుట్టుగా వుంచాలన్నా పాక్కిపోయింది. నలుగురూ, నాలుగు విధాలా అనుకుంటున్నారు. అక్కకి అపవిత్రత కూడా అంటగట్టి, అవి విన్నప్పుడు అమ్మ చూరు క్రిందకుపోయి దుఃఖము తగ్గాక లోపలికి వచ్చేది.

'పెద్దదానికి చెయ్యకుండా చిన్నదాని పెళ్లి చేస్తున్నారేవిటమ్మా! సావిత్రమ్మా' అని అమ్మనే అడిగేశారు ఓ రోజు. 'అ... దానికి కుదిరేదాకా దీన్ని అట్టే పెట్టడమెందుకూ...అలా అనే చేస్తున్నామమ్మా. అయినా దాని వంట్లో బాగులేదు.' అన్న అమ్మ మాటలకు ఒకళ్ల మొహాలు ఒకళ్ళు చూసుకుంటూ నవ్వుకున్న ఇరుగు

ఫలించని కోరిక

పొరుగు అమ్మలక్కలని చూచి తన వళ్ళు మండిపోయింది. వాళ్ళకూ ఆడపిల్లలు వున్నారు. ఈ కష్టాలు వాళ్ళకే వచ్చి వప్పుడు వీళ్ళ పరిస్థితి ఎలా వుంటుందో; అనుకుంటూ.

వాళ్ళకేసి అసహ్యంగా చూస్తూ, 'అమ్మా! లోపలికి పద! నాన్నగారు పిలుస్తున్నారు.' అని అమ్మని తీసుకు గదిలో అడుగు పెడుతూంటే హాల్లో వాళ్ళు వ్యంగ్యంగా నవ్వుకుంటూ పేళనగా, 'గురివింద తన నలుపు ఎరుగ దన్నట్టు, 'వీళ్ళు దాస్తే దాగుతుందా, మనకి తెలియనట్లు ఆ నటన చూడు.' అనుకుంటూ వెళ్ళిపోయారు. ఆ రోజు అమ్మ ఎంత బ్రతిమిలాడినా అన్నమే తినలేదు. అక్క జీవితము ముందు ఎలా గడుస్తుందో అన్న ఆవేదనతో అమ్మ మనసు కృంగిపోయింది. పదిరోజులకే అమ్మలో ఎంతో నీరసము ఆవహించింది. ఎంతో గంభీరముగా వుండే నాన్నగారు కూడ ఎప్పుడూ ఏదో ఆలోచిస్తూ గంట లకీ గంటలు వాలుకుర్చీలో పడుకుని ఇంటి వాసాలు చూస్తూ గడిపేవారు. రమ స్నేహితులతో ఆటలకు పోతే, అన్నయ్య ఫ్రెండ్ దగ్గఱకు వెడితే, ఆ గదిలో అమ్మ, ఆ హాల్లో కుర్చీలో నాన్నగారు, ఈ గదిలో అక్క, ఏం తోచక అటు ఇటూ తిరుగుతూ తను. ఏదో చెప్పాలని చెయ్యాలనీవున్నా చెయ్యలేని అసహాయతా అమ్మని ఓదార్చే శక్తి లేని వయసు. అయినా అమ్మ పక్కలో కూచుని ఓదార్పుగా వీపు మీద చెయ్యి వేసేది.

అమ్మకు నా పెళ్ళి విషయము గుర్తు వచ్చింది కాబోలు నాలుగురోజుల తరువాత లేచి మనసు రాయిచేసుకుని పెళ్ళిపనులు మొదలు పెట్టింది. పనిలోనేనా అమ్మ దిగులు మరిచిపోతూంది కదా; అనుకుంది లలిత.

అక్కకు భోజనము, కాఫీ వేళకు అందించే డ్యూటీ లలితే చూచేది. గది లోకి తీసుకువెళ్ళి తానే పెట్టేది.

ఆరోజు పొద్దుటి కాఫీ తీసుకు గదిలో అడుగుపెట్టిన లలిత కెవ్వుమంటూ అరచి చేతిలో గ్లాసు జారవిడిచి పరుగున పోయి, మంచంమీద అడ్డంగా తల క్రిందకు వేలాడ వేసి పడుకున్న రాధని సమంగా పడుకో పెట్టింది.

అక్కని చూడగానే లలిత వేసిన కేకకు ఇంటిల్లిపాదీ హడావిడిగా గదిలో అడుగు పెట్టారు. లలిత కళ్ళు వర్షిస్తున్నాయి. సావిత్రమ్మ దుఃఖము కట్టలు త్రెంచు కుంది. రామం డాక్టరుని తీసుకొనివచ్చినా ఫలితం లేకపోయింది. ఆమె ప్రాణం ఎప్పుడో పోయింది.

రాధ పోయిందని తెలియగానే మోహను తండ్రి జగన్నాథరెడ్డి, తల్లి సరళమ్మా కొడుకుతో వచ్చారు. స్పృహ తప్పిన అమ్మను ఆవిడే చూచి సపర్యలు చేసింది.

రాధని చూచిన మోహను అచేతనుడై, అలా చూస్తూండి పోయాడు. క్రమంగా తేరుకున్న అతను వాడిన మోము పెకెత్తి అసహ్యత కురుస్తున్న నేత్రాలతో నుంద రావుగారి చూస్తూ 'మీరు...మీరు... మనుషులు కాదు' అంటూ తడబడే అడు గులతో అరికట్టలేని దుఃఖంతో వెళ్ళి పోయాడు. జగన్నాథముగారు మౌనంగా వుండిపోయారు.

అంతా అయిపోయింది. రాధక్కను పసుపు కుంకుమలతో పాడెమీద పెట్టి తీసుకుపోయారు. అక్క మరి లేదనుకుంటే మనసు బరువుగా, భారముగా అయిపో యింది.


ఆ ప్రక్క బట్టలు తీసివేస్తున్నప్పుడు లలితకు నీలిరంగు కాగితము కనపడింది. దిండు క్రింద.

'నాన్నగార్ని కాదనలేక, మోహనుకు అర్పించిన తన హృదయాన్ని మరి ఒక రికి అర్పించలేని కారణముగా, మోహ నుకు తను ఎలాగ దక్కనని తెలుసుకుని, ఓ నిర్ణయానికి వచ్చేదాకా మతి తప్పిన దానిలా నటించి, తరువాత ఈ లోకాన్ని విడిచిపోతున్నానని' వ్రాశింది.

రామం ఆ వుత్తరాన్ని ఇంటో, వాళ్ళకు చదివి వినిపించి, మోహను కిచ్చాడు ఆ వుత్తరాన్ని.

మరి కొద్దిరోజులకే మోహన్‌వాళ్ళు ఆ వూరు విడిచి వెళ్ళిపోయారు. అను కున్న ముహూర్తానికి కాక ఆ తరువాత తన వివాహము జరిగిపోయింది. అమ్మ ఆ బెంగతో మంచముపట్టి ఏడాది తిరగ కుండనే ఈ లోకాన్ని వదిలిపోయింది.

తన తరువాతది రమ కాలేజీలో జేరింది. నాన్నగారు ఏ విషయము పట్టించు కోడము మానివేశారు. దెబ్బతిన్న హృద యము మళ్ళీ దెబ్బలగులుతే తట్టుకో లేదనేనేమో! అది తనక్లాస్‌మేటు రజాక్‌ని పెళ్ళి చేసుకుని వచ్చి, పాదాభి వందనము చేస్తూంటే నిర్వికారముగా వుండిపోయారు. దాని రాకపోకలని ఏమా త్రము ఆటంక పెట్టలేదు.



తన భర్త, అత్తగారు ఏం సాధించే వారనీ, వాళ్ళు, కాశీవెడుతూ, ఢిల్లీకూడ వెళ్ళి వాళ్ళింట్లో వుండి వచ్చారు. రమా, దానిమొగుడూ ఎంతో అపేక్షగా చూచారనీ, అన్నీ త్రిప్పి చూపించేరనీ నాలుగురోజులు మురిసిపోయింది అత్తగారు.

*   *   *

ఆలోచనలలో నుండి వులిక్కిపడి ఎదరకు చూస్తూ, 'అన్నయ్య నాలుగేళ్ళ క్రితము ఇతన్ని కలుసుకున్నప్పుడు పెళ్ళి అయినట్లు చెప్పినట్లు గుర్తు. పెళ్ళి అవులేకూడా భార్య లేదేమో; పని మీద వెడుతున్నట్లున్నాడు. భార్య ఎలా వుంటుంది.' అనుకుంటూ కళ్ళు మూసుకుని పడుకున్న అతన్ని చూస్తూండిపోయింది చాలాసేపు.

ఎంత ప్రశాంతముగా నిద్రిస్తున్నాడో! అక్కని మరచి వుంటాడు. తను కనుపించగానే కొద్దిగా పూర్వపు స్మృతివల్ల బాధ కలిగినా ప్రశాంతముగా పలకరించాడు. వేదన తొలగిన అతని వదనము ఎప్పటిలా నిర్మలంగా వుంది. భార్యా, పిల్లలతో అతని జీవితము వొడిదుడుకులులేక సాఫీగా సాగిపోతోందేమో! అక్క బ్రతికి వున్నా అతని సుఖమే కోరవుండేది. అక్కలాటి కొందరు దురదృష్టవంతులు మినహా చాలామంది జీవితము సుఖప్రదముగానే గడచిపోతుంది. అందరూనా సుఖముగా బ్రతకనీ తండ్రీ! అనుకుంది.

ఆలోచనలో ఎప్పుడో కనులు మూసింది.

రాధవే తలుస్తూ ఏకాకిగా బ్రతుకు వెళ్ళబోస్తున్నాడని లలితకు తెలియదు. తల్లి, తండ్రి వివాహము చేయాలని చేసిన ప్రయత్నాలన్నీ వ్యర్థమైనాయి. తన హృదిలో రాధకున్న ఎవరికీ స్థానము లేదని ఎవరినీ వివాహము చేసుకోలేనని చెప్పివేశాడు. పైకి నవ్వుతూ కనిపించే మోహను హృదయాంతరాళములో దాగిన అతని జ్వాల ఎవరికీ తెలియదు.

ఇవేమీ పట్టనిరైలు అదృష్టవంతులనూ, దురదృష్టవంతులనూ మోసుకుంటూ బరువుగా సాగిపోతూంది. ●

వారఫలం

16-1-1970 శుక్రవారంమొదలు 22-1-1970 గురువారం వరకు

మేషం: అన్ని వ్యవహారాల్లోను మీ శ్రమకు తగిన ఫలితం లభిస్తుంది. రావలసిన డబ్బు సమయానికి అందుతుంది. వ్యాపార విస్తరణ ప్రయత్నాలు బాగా ఉంటాయి. రాజకీయ వ్యవహారాలు అనుకూలంగా ఉంటాయి. మిత్రులకు సహాయం చేస్తారు.

స్త్రీలకు:— కుటుంబ వ్యవహారాలు సంతృప్తికరంగా ఉంటాయి. సంతోషకరమైన వార్తలను వింటారు.

వృషభం: వృత్తిలో నూతనావకాశాలు లభిస్తాయి. సాటివారిలో గౌరవం బాగా ఉంటుంది. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు. సజ్జన సాంగత్యం లభిస్తుంది. విద్యా వైజ్ఞానికరంగాల్లో మీ కృషి రాణించ గలదు. ప్రయోజనం గల పరిచయాలు యేర్పడతాయి.

స్త్రీలకు:— ఆరోగ్యం బాగా ఉంటుంది. శుభ కార్యాల విషయంలో అనుకూలమైన మార్పులు వస్తాయి.

మిధునం: కొన్ని వ్యవహారాల్లో అనవసరమైన శ్రమ కలుగు తుంది. ఉద్యోగంలో కార్యభారం పెరుగుతుంది. దైవకార్యాలు నెరవేరుతాయి. వారం మధ్యలో వ్యాపారంలో ఆదాయం బాగా ఉంటుంది. ఉద్యోగంలో గౌరవ ప్రాబల్యాలు బాగా ఉంటాయి.

స్త్రీలకు:— కుటుంబ వ్యవహారాల్లో అధిక వ్యయం జరుగుతుంది. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు.

కర్కాటకం వ్యాపారంలో మీ ప్రయత్నాలు ఫలిస్తాయి. నూతన వ్యవహారాలు అనుకూలంగా ఉంటాయి. రావలసిన డబ్బు సమయానికి అందుతుంది. వారం మధ్యలో మీ తాలూకు వస్తువులు పోయే ప్రమాదం ఉంది. వృత్తిలో యెవరిని విశేషంగా నమ్మడం తగదు.

స్త్రీలకు:— ఆరోగ్యం బాగా ఉండదు. బంధు మిత్రులను కల్సుకొంటారు.

సింహం: అన్ని వ్యవహారాల్లోను గౌరవ ప్రాబల్యాలు బాగా ఉంటాయి. ప్రయాణాలు ఫలిస్తాయి. వృత్తిలో ముఖ్యమైన వ్యక్తులను కల్సుకొంటారు. సాహసముతో కూడిన వ్యవహారాలు లాభించ గలవు. విద్యావైజ్ఞానిక రంగాల్లో మీ కృషి ప్రోత్సాహకరంగా ఉంటుంది.

స్త్రీలకు:— ఆరోగ్యం బాగా ఉంటుంది. నూతన విషయాలను తెల్సు కొంటారు.

కన్య: వ్యాపారంలో అనుకూల వార్తలను వింటారు. రావలసిన డబ్బు సమయానికి అందుతుంది. మిత్రులకు సహాయం చేస్తారు. అధికారుల [illegible] నెరవేరతాయి. స్థిరాస్థి వ్యవహారాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి.

స్త్రీలకు:— సాహిత్య కళారంగాల్లో ఖ్యాతి లభిస్తుంది. దైవకార్యాలు నెరవేరుతాయి.

తుల: నమ్మిన వారి వల్ల యిబ్బందులకు గురికాగలరు. సాహసముతో కూడిన వ్యవహారాల్లో నష్టం వస్తుంది. ప్రయాణాల్లో శ్రమ కలుగుతుంది. వారం మధ్యలో వృత్తిలో నూతనావకాశాలు లభిస్తాయి. వ్యాపారంలో ఆదాయం పెరుగుతుంది.

స్త్రీలకు:— ఆరోగ్యం బాగా ఉండదు. శుభ కార్యాల విషయంలో అభివృద్ధిని సాధించ గలరు.

వృశ్చికం వృత్తిలో ముఖ్యమైన వ్యక్తులను కల్సుకొంటారు. ఉద్యోగంలో గౌరవం బాగా ఉంటుంది. ప్రయాణాలోచనలు చేస్తారు. వారం మధ్యలో ఉద్యోగంలో చికాకులు యేర్పడతాయి. సాహసముతో కూడిన వ్యవహారాల్లో జోక్యం చేసికోవడం తగదు.

స్త్రీలకు:— కుటుంబ వ్యవహారాలు బాగా ఉంటాయి. అధిక వ్యయం జరుగుతుంది.

ధనుస్సు వృత్తిలో శ్రమ మీద అనుకూలత లభిస్తుంది. సాటివారితో మాట పట్టింపులు తగవు. ప్రయాణాలు శ్రమ మీద ఫలిస్తాయి. ప్రయోజనం గల పరిచయాలు యేర్పడతాయి. సమయానికి ఏదో ఒకవిధంగా డబ్బు చేతికి రాగలదు.

స్త్రీలకు:— కుటుంబ వ్యవహారాలు బాగా ఉంటాయి. ఆడంబరం కోసం వ్యయం చేస్తారు.

మకరం: మీకు ముఖ్యందు లాభించగల వ్యవహారాల్లో అభివృద్ధిని సాధించ గలరు. వ్యాపారంలో ఆదాయం బాగా ఉంటుంది. నూతన విషయాలను తెల్సు కొంటారు. వృత్తిలో సాటివారితో పోటీ పెరుగు తుంది. రాజకీయ వ్యవహారాల్లో చికాకులు యేర్పడతాయి.

స్త్రీలకు:— వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు. పుణ్యకార్యాలు చేస్తారు.


కుంభం: మీరు యెంతగానో ఆశించిన వ్యవహారాల్లో ఫలితం సామాన్యంగా ఉంటుంది. స్థిరాస్థి వ్యవహారాలు బాగా ఉంటాయి. సాటివారిలో గౌరవం లభిస్తుంది. సాహసముతో కూడిన వ్యవహారాలు అనుకూలంగా ఉంటాయి. వ్యాపారంలో నూతనావకాశాలు లభిస్తాయి.

స్త్రీలకు:— దైవకార్యాలు నెరవేరతాయి. సంతానానికి సౌఖ్య సంతోషాలు లభిస్తాయి.

మీనం: వృత్తి వ్యాపారాల్లో మీ కార్యక్రమాలు చురుకుగా సాగుతాయి. రాజకీయ, వ్యవహారాలు బాగా ఉంటాయి. మిత్రులకు సహాయం చేస్తారు. ఆర్థిక వ్యవహారాల్లో మొగమాటాలు తగవు. ఉద్యోగంలో గౌరవం లభిస్తుంది. ప్రయాణాలోచనలు చేస్తారు.

స్త్రీలకు:— సంతోషకరమైన వార్తలను వింటారు. బంధు మిత్రులను కల్సుకొంటారు.

—మహేష్


సంక్రాంతి కార్టూనులు
మీనాన్న వాలకం చూస్తుంటే పండక్కి బట్టలు కూడా పెట్టేట్టు లేడే!
మీరు నాకు పండుగ బహుమతి ఏమి ఇవ్వనవసరంలేదు గాని మావ గారు - మీ అమ్మాయిని వాగడం తగ్గించమనండి చాలు!
అదే పదివేలు!
మీనాన్న స్కూటరు ఏడుస్తూ కొనిస్తే ఏమవుతుంది మరి!
నాకు పంచె కట్టుకోడం రాదని మీ నాన్నకి తెలిసి కూడా నాకు పంచె పెడుతుంటే ఏమనుకోవాలి!



జరిగిన కథ

రాజ్యలక్ష్మమ్మగారి కొడుకు రాజశేఖరం అతనికి రాధతో వివాహమైంది. కాని, కొన్నాళ్ళకే ఆమె అందరికీ దూరమైపోయింది. రాజశేఖరం రాధ తలపులో పిచ్చివాడైపోయాడు. భరించుకోలేక తనకి హాయిగా వుంటుందని రాధ చెల్లెలు మాధవిని రమ్మని రాసింది రాజ్యలక్ష్మమ్మ. రాజశేఖరానికి మాధవిలో రాధ కనిపించింది. అతనికి కొంత శాంతి కల్గింది. సారధి మాధవి అన్నగారు. అతనికి అరుణతో పెళ్ళవుతుంది. మాధవిపై సారధి ఎక్కువ అనురాగం కనబరచడం అరుణకి ఇష్టముండేది కాదు. ఫలితంగా యిద్దరి మధ్య వివాదాలు వస్తుండేవి. మాధవి ఆ చోటు విడిచి పెట్టి వెళ్ళిపోతుంది. చివరుగా ఉద్యోగం సంపాదించుకుంటుంది. ఆమె అనురాధ శ్రీకాంత్‌ల మధ్య అనురాగాన్ని పెంచాలని చూస్తుంది.

10

ఆమె మనస్సు నిండుగా సంతోషం మల్లెల్ని పరుస్తోంది చెప్పకుండా వచ్చిన చెల్లెల్ని చూడగానే, సారధి హృదయం ఆనందంతో పురివిప్పిన నెమలిలా నాట్యం చేసింది. కనుల నిండుగా నవ్వులు నింపుకుని ఎదురువచ్చాడామెకు.

'బాబు ఎవరి పోలికరా! అన్నాయ్!' ఆతురత నిలువనీయడం లేదు.

'చూడబోతున్నావుగా! అయినా మరీ యింతగా చిక్కిపోయావేమిటమ్మా!' ఆప్యాయత వెల్లువలై ధ్యాక్షింది.

అతని మాటలేమాత్రమూ విన్పించడమే లేదామెకు. ఒక్క అడుగువెళ్ళి తల్లి ఒడిలో ఒదిగి వరున్న బాబును మృదువుగా తీసికొని ముద్దు పెట్టుకుంది.

'ఏం వదినా! నీ ఆరోగ్యం ఎలావుంది? బాబు అమ్మ అన్నయ్యే గదూ? చూడు! ఎలా నవ్వుకుంటున్నాడో! అల్లరి దొంగ! బంగారు కొండలా! ఇదిగో! అన్నాయ్! ఇక నీవని వుత్తదే! క్షణం కూర్చోనీయడు ఈ దొరగారు. భుజాల మీదెక్కి కూర్చుంటాడు!' హుషారుగా, నవ్వుతూ నవ్విస్తూ ఆ పసిబిడ్డని చూస్తూ ఎంతగానో ముద్దుపెట్టుకుని మురిసి పోతుందామె.

తెచ్చిన వస్తువుల్నిచూసి అరుణకూడా నోరు విప్పలేదు. కామాక్షమ్మగారి సణుగుడు కూడా రవ్వంత తగ్గుముఖం పట్టింది.

నాలుగు రోజులే వుంది. 'సెలవులు లేవన్నాయ్! ఆ! నీ ఆరోగ్యం బాగుంటుందా లోటులు బావున్నాయా?' అంటూ అన్నను పరామర్శించింది.

'శ్రమంతా నీదేగదమ్మా! ఇంకెందుకు బావుండదు? కానీ యింట్లో ఖర్చు పెరిగిపోతోంది విపరీతంగా' అన్నాడు సారధి.

తర్వాత చెల్లెల్ని ఏకాంతంగా వున్నప్పుడు ఏదో అడగాలనుకున్నాడు.

కాని మాధవి, అతని ప్రయత్నాన్ని పసిగట్టి మాట మార్చివేసింది కావాలనే. అతడు పెళ్ళిగురించి ప్రశ్నించుతాడని గ్రహించింది. అందుకే అతడెంతగానో బాధపడుతున్నాడని అతని వదనాన పరుచుకున్న నీలినీడలే చెబుతున్నాయి. కానీ ఆ సమస్య కిపుడు పరిష్కారం దొరకదు.

కానీ అయినా చేతుల్లో లేనపుడు వివాహాన్ని గురించి వూహించడం గూడా పొరబాటే అని నిర్ణయించుకుంది. అందుకే ఏమాత్రమూ యిష్టత చూప లేదా సంభాషణపై.

రైల్లో కూర్చుని అన్నది—

'మన మధ్యతరగతి సంసారాల్లో సమస్యలు వేలకువేలు వాటిని పట్టుకుని దిగులుగా కూర్చుంటే బ్రతకలేం! ధైర్యంగా ముందుకు పోవాలి! కాలమే తీరుస్తుంది కష్టాల్ని? పరిశ్రమించడమే మన కర్తవ్యం.'

సారధి విరక్తిగా నవ్వుకున్నాడా సమాధానం విని. మాధవి వెళ్ళిపోగానే తిరిగి అతని మనస్సున ఆవేదన కొండంతై కూర్చుంది.

ఎవరితోనూ మనస్సు విప్పి కాదుగదా; అవసరమైనా మాట్లాడాలన్పించడం లేదతని కెందుకనో. 'తాను అసమర్థుడు' అన్న భావమే ఆతడిని చెదపురుగులా తొలిచి వేస్తోంది. పేదరికం మరింత క్రుంగదీస్తోంది. మాధవి జీవితం యిలాగే ఏ సుఖమూ లేకుండా మిగిలి పోతుందేమో! అన్న చింత మరింత బాధపెడుతోంది.

అణుమాత్రమైనా ఆత్మవిశ్వాసం పెరగడం లేదెంతగా ప్రయత్నించుతున్నా. మాధవినుంచి వుత్తరం రాగానే మనస్సున కోటివేల ఆలోచనలు ముసురుకుంటున్నాయి. ఏపని చేద్దామన్నా వుత్సాహం వుండటం లేదు. నిస్పృహ, నిరుత్సాహమూ వూడలువేసి మరీ పెరిగి పోతున్నాయి రానురాను. భవిష్యత్తును గురించి ఆలోచించడమే మానుకున్నా డతడందుకే.

* * *

మాధవి, హైద్రాబాదు చేరుకునేసరికే

అనూరాధ వచ్చింది. ఆమె కూడా ఎంతో సంతోషించింది సారధికి కొడుకు పుట్టిన వార్తవిని. 'ఎందుకు వ్రాశావు? నన్ను రమ్మని' అని ప్రశ్నించింది.

'ఇపుడుకాదు రాత్రికి చెబుతాను! ఆట్టే వ్యవధిలేదు-స్కూలుకు టైమయి పోతోంది.' అని స్కూలుకు వెళ్ళి పోయింది. స్నేహితురాలికి కావలసినవన్నీ అందించి, మధ్యాహ్నానికి 'టిఫిన్' చేసి వుంచి వెళ్ళింది.

చివరి పీరియడ్ 'ఖాళీ' అవడంవలన 'ప్రిన్సిపాల్' అనుజ్ఞ తీసికొని యింటికి వచ్చింది.

అనూరాధకు ఓ కప్పు టీ తయారు చేసియిచ్చి డాబా పైకి తీసికెళ్ళింది. క్షేమ సమాచారాలు ముగిసిన తర్వాత మాధవి అన్నది గంభీర స్వరంతో—

'మీ బావగారికి యిక్కడే దొరికిందే వుద్యోగం?'

'అవును! కావాలనే వేయించుకున్నాడు! విష్ణు చూడ్డానికి వచ్చాడా? మధ్యాహ్నం ఫోను చేశాను. 'కేంప్'నుంచి రాలేదండి అత్తయ్య.'

ఇంకా చెప్పమన్నట్లు చూసింది మాధవి.

'రేపటికి వచ్చేస్తాడట. ఏదో చిత్రం మొదటి బహుమతిని గెల్చుకుందట. చిత్రాల ప్రదర్శన రేపేనట. చూద్దాం రమ్మంది'

'ఆ బొమ్మని చూశావా?' అడిగింది మాధవి.



'ఏ బొమ్మనో? [illegible] దావ్నా! ఆ! అచ్చు! వీలాగే అందాల్ని విరజిమ్ముతోంది! ఎంతో బా వుంది! అందుకే నేనే వుంచుకుందా మనుకుంటు న్నాను దాన్ని' అన్నదామె స్నేహపూర్ణ స్వరంతో.

'బొమ్మకేం గాని! నాకో వాగ్దానం కావాలి నీనుంచి?' గంభీరత వెల్లి విరి సింది కంఠాన.

ఆశ్చర్యం విరిసిన కనులతో 'ఏమి టది?' అని ప్రశ్నించింది.

'ప్రశ్నించవద్దు! కాదని చెప్పొవద్దు' ఆజ్ఞాపించింది.

అనూరాధకంతా పెద్ద వింతగా గోచ రించుతోంది. ఏనాడూ అంత స్నేహంగా వున్నా దేన్నీ అడగని మాధవి ఆజ్ఞాపించు తోందీనాడు దేన్నో కావాలని.

'సరే! అలాగే! మాట యిస్తున్నాను?' అన్నది.

'నీ పెళ్లి విషయంలో నేను చెప్పి నట్లు వినాలి! వింటానని నా చేతిలో చెయివేసి మరీ చెప్పు!' చేయి జాచిందామె సూటిగా అనూరాధ నేత్రాల్లోకి చూస్తూ.

ఆశ్చర్యంనుంచి తేరుకున్నాక మరో మాటైనా మాట్లాడకుండా ఆ స్నేహ మయి చేతిలో చేయివేసి 'అలాగే'నని మాట యిచ్చింది.

'కొన్ని విషయాలు వినటానికూడా కటువుగా, బాధగా వుంటాయి! అనూ!

[illegible]

కానీ చెప్పకపోతే అపార్థాలూ, అపోహాలూ అడ్డు వస్తాయి. అనుబంధాల్ని నలిపి వేస్తాయి. మనస్సున ఆవేదన ఆరంభ మౌతుంది.' మధురంగా నినదించిందామె స్వరం.

అది చెప్పబోయేదానికి వుపోద్ఘాతమని గ్రహించింది అనూరాధ. కానీ ఆ చెప్ప బోతూన్న విషయం మేధ కందడం లేదెంతగా ఆలోచించినా. అందుకే నిశ్శ బ్దంగా, పాఠం వింటూన్న విద్యార్థిలా బుద్ధిగా కూర్చుండి పోయింది.

'మీ బావ వూహా సుందరి ఎవరో కాదు నీ మాధవే! ఆశ్చర్యపడకు. అంతే గాదు. ఆతని హృదయాన ప్రణయగీతాల్ని వింటూన్న అనురాగ మయిని నేనే. కానీ నానుంచి ఒక్క అక్షరం కూడా రాలేదు. రాదు. రానీయను. ఆతడెంత ప్రయత్నిం చినా...' ఆగిపోయిందామె.

అనూరాధకు ఎదుటనున్నవ్యక్తి దేవ తలా అగుపించుతోంది. తానేం అంటు న్నదీ తనకే తెలియడంలేదు.

'శ్రీకాంత్ నన్ను ప్రేమించాడట. ఆజీవన వీణియపై నేనే నాదమై నిన దించాలట. ఆ కన్నుల్లో వెలుగై, ఆ గుండెల్లో గుడి మలుచుకుని, తన ఆశల్ని, ఆశయాల్ని పండించి, మల్లెల తేరుపై చల్లనిగాలిలో, తీయని కంఠంతో, హాయిగా, మనస్సు మందారాలు పూయగా, వెన్నెల వితియగా నవ్వులు [illegible] ... అని వ్రాసుకున్నాడు ఓ పుస్తకం నిండుగా.'

అనూరాధ బొమ్మలా కదలడమే లేదు.

'ఎలావుంది?! కవిత్వం! ఇంకా చెప్పనా? వింటున్నావా?'

తల వూపింది మంత్రించినట్లు మరో లోకంలో విహరించుతున్నట్లు.

'బ్రతుకున బంగారుకలలా మెరిసి, విరిసిన కలలో ఆశలన్నీ కలబోసి, వెల సిన ఆలయాన మమతల మల్లెలు కురి పించి మధువు లొలికించి, మధురాను రాగ విపంచినై, ఆనందాన్ని అందిం చుతూ దేవతలా నిలిచిపో!...అంటాడు' నవ్విందామె అనురాధవంకే చూస్తూ.

'ఈ విరిసిపోడాలూ, మెరిసిపోడాలూ వినడానికి బాగానే వుంటాయి. కానీ పాపం ఎవరూ మాధవి వాటిని చెవిని వేసుకోవడం లేదు. వినవలసినవాళ్ళే నిర్లక్ష్యంగా వుండడంమూలాన శ్రీకాంత్ బాధ యింతని వర్ణించలేను అనూ!'

'వినడమే మంచిదని నా వుద్దేశ్యం!' పెదవి విప్పింది అనూరాధ.

'నువ్వలా అంటావని తెలుసు! అందుకే ముందుగానే జాగ్రత్తపడ్డాను. శ్రీ కాంత్ ఎవరో నాకు తెలియదన్నట్లు మాట్లాడకు!'

'ఎవరైతే ఏముంది?'

'ఏమీలేదూ?' కనుబొమలు ముడి వడ్డాయి ఆశ్చర్యంతో.

'లేదు!' ఖండితంగా వుంది జవాబు.

'నీకు లేకపోవచ్చు! కానీ నేను ఒప్పు కోను. అతడు నా అనూరాధకి బావ! అంతకన్నా ఏమీగాదు? కాలేదు!' స్నేహం భంగున మ్రోగిందామె కంఠాన.

'ఆ అనూరాధే దూరంగా జరిగి పోతే...'


'ఎవరికి దూరంగా?'

'బావకూ, నీకూ'

'అయితే మాట తప్పుతావన్నమాట!'

ఆ అనురాగమయి త్యాగానికి అడ్డు కట్ట పడింది. నివ్వెరపోయింది. నోట మాట రాలేదు. మాధవివైపే చూస్తూండి పోయింది.

'నువ్వు అపార్థం జేసికొంటావనే



తెప్పించుకోను. మనస్ఫూర్తిగా చెప్పాలని [illegible]

కాబట్టి ప్రాశాను. నాకుతెలుసు అనూ! నువ్వు ఈ సంగతి తెలియగానే నా కోస మని మీ బావను కాదనుకుని వెళ్లిపోతావు. నా కది నచ్చదు. నా మనస్సున శ్రీకాంత్‌కి చోటులేదు. అసలు అనురాగ గీతాలాలపించే ఓపికలేదు నాలో. ఎందు కని ప్రశ్నించకు...'

'ఏమో! మాధవీ! నా కంతా అయో మయంగా వుంది! బావ మనస్సునువ్వు! నీ మనస్సున బాధ్యతలు! నా మనస్సున బావ! పరిష్కారం ఎలా వుంటుం

[illegible] మోయాలి?!'

కమ్ముకొను వస్తూన్న చీకట్లనే చూస్తోంది మాధవి. అనూరాధ సందే హాల్ని వినికూడా నిశ్శబ్దంగానే వుండి పోయింది కొంతసేపటి వరకు.

ఆ స్నేహమయి వదనాన పరచుకున్న నీలి నీడల్నిచూసి ఆగిపోయింది అనూ రాధ. బరువుగా నిట్టూర్చింది మాధవి—

'జీవితమే సమస్యల తోరణం అనూ రాధా! ఫలితాన్ని ముందుగానే వూహించి సాగిపోవడం అన్నివేళలా సాధ్యంగాదు.

[illegible]

సిందే! పారిపోవడం పిరికివాళ్లు చేసే పని. భయపడడం అసమర్థుల పంతు. ఏమంటావ్?' వేదాంతిలా ప్రశ్నించింది.

'నిన్నెపుడూ కాదన్నదీ అనూరాధ!?'

'మరి అంతగా తలపూపకు అనూ! ఎవరివూహాలు వాళ్లకుంటాయి. వాటిని ఒకరి కోసమని మార్చుకోవడం నాకు నచ్చదు. నీ యిష్టాయిష్టాల్ని నియం తలా శాసించను. స్నేహబంధం అల్లు కుంది గనుక మాట తీసుకున్నాను నీ నుంచి. మనస్సున మనస్సైన నిమ్మ

భరించరాని ఒళ్లునొప్పి నిముషాలలో పోయింది!



అమృతాంజనం ప్రభావంవల్లనే!

ఒళ్లునొప్పులు, జలుబులు, తలనొప్పి, బెణుకులు—వీటిని చప్పున చల్లగా తగ్గించుకోండి. బాధగా ఉన్న చోటుమీద అమృతాంజనం రాయండి. వెం టనే గుణమిస్తుంది. 75 సంవత్సరాలపైగా ఇంటింటి దీపమై వెలుగుతోంది అమృతాంజనం! ఎప్పుడూ ఒకసీసా దగ్గిర ఉంచుకోండి. అమృతాంజనం ఇదాచేసే పెద్ద సీసాలలోను, చిన్న డబ్బాలలోనూ కూడా దొరుకుతోంది.

అమృతాంజనం 10 ఔషధాలు కలిసినది. నొప్పులను జలుబులను చప్పున, చల్లగా తగ్గిస్తుంది.



అమృతాంజన్ లిమిటెడ్: మదరాసు. బొంబాయి - కలకత్తా - న్యూఢిల్లీ. హైదరాబాదు - [illegible]

'కాప్పెరచలేను !'

'ఉహూ ! నేను ఒప్పుకోను! జీవితాన ఒకే ఒక్క వ్యక్తి ముందు పూర్తిగా అర్పించుకుని మనస్సున దాగినవన్నీ విప్పేయించుకుంటేనే అనురాగం పరిపూర్ణంగా అందుతుంది. అందుకే నీ మాటను కాదనలేను. ఇది బలహీనతే గావచ్చు ! కానీ ఆ బలహీనతలోనే ఆనందం లభిస్తుంది నాకు. అయినప్పుడెందుకు ఆగిపోవాలి ?!'

మాధవి క్షణమాత్రం మౌనం వహించింది. ఆలోచనారేఖలు కనులలో నాట్యం చేస్తున్నాయి.

'మన స్నేహం యిలాగే శాశ్వతమైపోవాలి అనూ ! నీ ఆనందానికి ఏమైనా చేయగలశక్తి ఆ అనుబంధమే అందిస్తుంది ! పద! పొద్దుపోతోంది ! భోజనానికి !' అంటూ లేచింది మాధవి.

* * *

అనూరాధను చూడగానే శ్రీకాంత్ విస్తుపోయాడు.

'సెలవులు లేవన్నావేమో ! మరెలా వచ్చావ్?' అన్నాడు. ఏ భావమూ వ్యక్తం కాని స్వరంతో.

'సెలవులే కావాలా రావడానికి ?'

'మాధవి వ్రాసిందట బాబూ ! రమ్మని ? అయినా చాలా రోజులయింది

మనుషులూ...

నాయనా ! 'అనూ'ని చూసి ! అందుకే నేనూ వ్రాయమన్నాను' అన్నది శ్రీకాంత్‌తల్లి కాఫీ అందిస్తూ.

'నిజమే!' తనలో తాను అస్పష్టంగా గొణుక్కున్నాడు.

'సాయంత్రం 'చిత్రకళా ప్రదర్శన'కు వెళ్దామా బావా ? మాధవికూడా వస్తానంది !'

'వస్తానని అన్నదా ?!' ఉత్సాహం తొంగిచూసింది.

'ఏం ? ఎందుకు అనదు ? మనిషి గాదా ? దేన్ని చూడాలని వుండదా ?'

'అబ్బే ! అదేంగాదు అనూరాధా ! మాధవికి యిలాంటివి నచ్చవేమో! అని అడిగాను' అన్నాడతడు.

ఆ సాయంత్రం అత్తా కోడళ్ళు సిద్ధమై, మాధవికి కబురంపారు వెంటనే రమ్మని.

మాధవి రాగానే శ్రీకాంతుని హృదయాన మల్లెలు విరిశాయి. మధురభావాలు జల్లులై కురిశాయి.

నీలిరంగు చీరలో, నిరాడంబరంగా, అందమంతా నాదేనన్నట్లు నడచి వస్తూన్న మాధవిని చూడగానే అతడు ముగ్ధుడై పోయాడు.

'నాదే ఆ లేస్య మనుకుంటాను !' అంటూ నవ్వుతూ కారెక్కింసాము.

'దేవతంకోసం ఎంతకాలమైనా వేచి వుండవలసిందే !'

'లేకపోతే శిక్షించుతారా? ఏమిటి? డోయ్ ! ఇంజనీరుగారూ !' హాస్యమాడింది మాధవి.

'నిన్ను శిక్షించడం బావకు మరో జన్మలో కూడా సాధ్యంగాదు మాధవీ !' అన్నది అనూరాధ.

'ఏం? నేనంటే అంత భయమా ?!' కారు స్టార్టయ్యింది.

'భయం ! ఎందుకూ ! భక్తితోనే ప్రసన్ను లౌతారేమో మీ ఆడవాళ్ళు!''

'అయితే కొన్ని మాత్రాలు నేర్చుకున్నా రన్నమాట !' అందరూ నవ్వుకున్నారామాటలకు. ప్రదర్శన ప్రారంభమైంది. శ్రీకాంత్‌ని గౌరవపూర్వకంగా ఆహ్వానించారు. అతని చిత్రం 'ఊహాసుందరి'నే విరగబడి చూస్తున్నారు వచ్చిన వారందరూ. ఆ వూహాసుందరిని చూడగానే మాధవి, అనూరాధ రెండు బొమ్మల్లా నిలిచిపోయారు. నిలువెత్తు చిత్రంలో అందం పరిపూర్ణ రూపం దాల్చి చూపరుల హృదయాన్ని పులకింపజేస్తోంది. మందహాసం విరిసిన ఆ పెదవులపై మెరుస్తూన్న లరుసను వింత సోయగాన్ని ఒలుక బోస్తోంది. సుందర విశాల నయనాలలో వెన్నెల వెలుగులు, బంగారుకలల్ని సృష్టించుతున్నాయి. నుదుట తీర్చిన కుంకుమరేఖ ఒంపులో వయ్యారం చూడ సొంపు గొల్పుతోంది.

నాజూకుగా వున్న కుచ్చెళ్ళ పాదాలు నతి సున్నితంగా ముద్దు పెట్టుకుంటున్నాయి. విమర్శలు దొరలి పోతూన్నాయి ముత్యాల్లా —

'దివినుంచి దిగివచ్చిన దేవత కాదు గదా !' పరవశతతోవున్న సత్యాన్ని అందంగా వర్ణించుతోందో స్వరం—

'ఒక్క రేఖలో ఎంత చక్కని భావం యిమిడ్చింది !!' ఆశ్చర్యం, ఆనందం సమపాళ్లలో మేళవించాయి మరో కంఠాన.

'ఆ కనులలో హాయి కలుగుతోంది !'

'ఆ నవ్వులో పువ్వులు విచ్చుకుని



టున్నాయి!'

'అందంలో ఆకర్షణీయత మెరుపు లీనుతోంది.'

శ్రీకాంత్ కూడా తదేకంగా చూడ సాగాడు ముగ్ధుడై. మాధవి వదనాన ఆనందరేఖలు తళుక్కుమంటున్నాయి. అనూరాధ వంకచూస్తూ అన్నది—

'మంచి ప్రావీణ్యం వుంది మీ బావ గారికి! కానీ నాలో యింత అందం లేదు. ఊహల సౌందర్యమే మరింత మెరిసి పోతోంది.'

'నిజమే! ఊహ యింత అందంగా వుంటుందని నే నెపుడూ అనుకోలేదు' అన్నది అనూరాధ.

శ్రీకాంతుని చిత్రానికి ఎంతో విలువ, వెల వచ్చాయి— ఇంటికి వచ్చిన తర్వాత మాధవి సెలవు దీసికొంటూ అనూరాధను రేపు కలుసుకుంటానని చెప్పింది.

'పదండి! కారుందిగా! నేనూ వస్తాను' అన్నాడు శ్రీకాంత్.

మాధవి, అనూరాధవంక చూసి చిత్రంగా నవ్వింది. ఆ నవ్వులో విరిసిన భావం ఆమెలో నిశ్చింతను మేల్కొల్పింది. కనులతోనే సమాధాన మిచ్చింది.

మాధవి తనను వద్దని వారించ వందుకు ఆశ్చర్యపోయాడు శ్రీకాంత్.

మౌనంగా కూర్చుంది మాధవి కార్లో. అతడేదో చెప్పడానికే వస్తున్నాడని గ్రహించిందామె.

వెన్నెల వెలుగులో ప్రకృతి అందాల్ని విరజిమ్ముతోంది. సాగర్ ప్రక్కనే కారు ఆపాడు.

'మీతో ఒక్క విషయం.'

'మాట్లాడతారని తెలుసులెండి! కానీ మరీ ప్రొద్దుపోనివ్వకండి!' అంటూ కారు దిగింది మాధవి.

హుసేన్‌సాగర్ తళతళా మెరుస్తోంది వెన్నెల వెలుగులో. ఆకసాన అందాల తారల మిలమిలలతో జగమంతా దీపాల పందిరిలా కాంతులీనుతోంది. చల్లని గాలి మనస్సును సేద దీరుస్తోంది. శ్రీకాంత్ ఆకసాన వెలుగుతూన్న నక్షత్రాలనే చూస్తూండిపోయాడెంతోసేపు.

'అనూరాధకీ సంగతి చెబుదామను కుంటున్నాను' అన్నాడు మాధవి వైపు తిరిగి.

'ఏ సంగతి?'

'అదే! అనూరాధ జీవితాన అడుగు పెట్టలేనని...తనకేమీ కానని...'

'అనడానికి ఒప్పుకోను!' అన్నదామె అర్థోక్తిలోనే.

'ఎందుకని?!!' కొండంతైంది ఆశ్చర్యం.

'అనూరాధ మనస్సున మీరున్నందుకు!'

'కానీ నా మనస్సున అనూరాధ గాదు వున్నది...'

'మరెవరు?!'

'మీరే!...'

'నిజమేనా? ఈ మాట?!'

'అక్షరాలా! సాక్ష్యం గావాలంటే...'

'వద్దులెండి! అయితే నాదో కోరిక, కాదనగూడదు!' అన్నదామె.

'ఒకటేమిటి?! ఎన్నయినా కాదన లేను! మీరడిగితే' ఆనందం అనంత సముద్రంలా పరవళ్ళు త్రొక్కుతోంది.

'అంతటివారని తెలుసులెండి. అందుకే ఎవరిముందూ దేన్నీ యాచించని ఈ మాధవి మిమ్మల్నే అడిగిందీనాడు.'

'చెప్పండి!' ఆతురత పెరిగిపోతోంది.

'అనూరాధను వంచించలేను.'

'అంటే!'

'మా యిద్దరి మధ్యా వున్న స్నేహ బంధం తెగిపోతే భరించలేను.'

'మీ రంటున్నదేమిటో నాకర్థ మవడం లేదు!'

'అనూరాధ మిమ్మల్ని ప్రేమిస్తుంది!'

'అని తెలుసు!'

'మాధవి హృదయాన ఎవ్వరూ లేరని మీకు తెలియదు!'

'నమ్మలేను.'

'ఉన్న నిజం అది! నమ్మినా, నమ్మ లేకపోయినా ఆ నిజం మారదు.'

'అయితే...'


'అనూరాధే మీ అర్ధాంగి కావాలి.'

'అసంభవం! ఎప్పటికీ...'

'జరగదని అనలేరు మీరు! ఈ మాధ వికి కావలసినవన్నీ యివ్వగలనని యింతకుముందే మాట ఇచ్చారు.'

'మాధవీ! ఏమిటీ పద్మవ్యూహం?!' బాధతో మెలిదిరిగిపోతోందతని కంఠం.

'ప్రతిమనిషి హృదయమూ పద్మ వ్యూహమే! మిమ్మల్ని బాధపెడు తున్నాను. అందుకు క్షమించకపోయినా బాధపడను. అనూరాధ మనస్సు పూవులా కోమలమైంది. బాల్యంనుంచీ మిమ్మల్నే మనస్సున నిల్పుకొంది. ఆ కల కరిగి పోగూడదు ... మీరు నన్ను ఆరాధించు తున్నారు దేవతకన్నా అధికంగా. కానీ అంత అదృష్టం భరించలేనన్పించు తోంది. మధురమైన మీ హృదయాన నిలిచేంత వోపిక లేదు నాలో, అర్హతాలేదు నాకు. అవన్నీ అనవసరం అంటుంది మీ సహృదయత. అనురాగమే అలా



కన్పించుతుంది. ఆ అనురాగాన్నే అర్థిస్తున్నాను. మీ జీవితాన్ని నా కోసం ఎడారి చేసుకోవద్దు! అనూరాధతో మీ బంగారు కలల్ని పంచుకోండి.'

'చెప్పడం చాలా తేలిక' నిట్టూర్చాడు బరువుగా.

'మీరలా అంటారని తెలుసు. కానీ తప్పదు. నన్ను మరిచిపోలేనంటారు. నిజమే చాలా కష్టంవుంది ఆ మరిచిపోవడంలో. అంతటి పవిత్రమైన అనురాగం ఈ మాత్రం త్యాగం చేయగలదనే నమ్ముతున్నాను. నా కోసం ... మీరు మనస్సున నిల్పుకున్న మాధవికోసం— అనూరాధను అర్ధాంగిగా స్వీకరించండి. నామాట త్రోసి పుచ్చినట్లయితే మీ అనురాగాన్ని నమ్మలేను'

'ఊ! చాలా తెలివిగా మాట్లాడతారు మీరు!' కటువుగా వుందతని జవాబు.

'మీమాట కాదంటే ఏం జేస్తారు?' మొండిగా ప్రశ్నించాడు.

'అనలేరు! అననీయను!'

'మీ రెవరు? అననీయక పోడానికి? ఆజ్ఞాపించడానికి?!'

'ఎవరినని చెప్పమంటారు?'

నిర్ఘాంత పోయాడా యువకుడా ప్రశ్న వినగానే. తిరిగి తననే ప్రశ్నించింది. మనస్సున కదులుతూన్న అనురాగం అలలుగా లేస్తోంది.

ఆ ప్రశ్నకేమని జవాబు చెప్పాలో తోచకుండా పోయింది. ఎందుకా అనురాగమయి అదృష్టాన్నీ, అనురాగాన్నీ కాదని నిరాకరించుతుందో అవగతమవడం లేదతనికి.

'అందంవుంది. ఆశించినంత చదువూ, ఆస్థి వున్నాయి. అందుకు తగిన కళాహృదయం వుంది. కలల నల్లుకోగలిగినంత అనురాగం ఏరులై ప్రవహించుతోంది. వీటన్నింటినీ మించినది మరొకటి— వలచి వచ్చిన సహృదయుని, కాదంటోంది? ఎందుకని? త్యాగమా? నాపై న మనసు లేదేమో! ఊహూ! నమ్మలేను. స్నేహం కోసం హృదయాన్ని ముక్కలు చేసుకుంటోంది! ఆ త్యాగానికి విలువ కట్టలేనేమో!

ఆ విశాల నేత్రాలలో తొంగి చూస్తూన్న కాంతులే చాలు! ఆమె మనస్సున వేనున్నానని చెప్పడానికి!

మనుషులూ...

కానీ... ఆమె జీవితాన బాధ్యతలు కూడా బరువైనవే అయ్యాయి! అనూరాధను నొప్పించలేనంత మృదు హృదయిని. వేయిభ్రూహలు వ్రూయలి నల్లుతున్నాయి అతనిలో.

అతని కన్నుల్లో గిర్రున నీరు తిరిగింది. అటువైపు తిరిగి వుండడం మూలాన మాధవికి కనిపించలేదు. అయినా ఆర్ద్రమైన ఆతని స్వరాన్ని వినగానే గ్రహించింది.

'శ్రీకాంతుడి జీవిత సర్వస్వమూ మీరే నంటే నమ్ముతారా? లేక పరీక్షించాలంటారా?'

'అనలేను అనను శ్రీకాంత్‌గారూ! నా మనస్సు...... ఆ!......ఏం లేదు!' ఆమె కంఠాన సుడులు తిరుగుతోం దేదో భావం.

'మరి నన్నెందుకిలా శపించుతున్నావ్ మాధవీ! ఎన్నో కలల్ని అల్లుకున్నానే! ఎంతో అపురూపంగా మలుచుకున్నానే! కాదని ఒక్కమాట—ఒక్కచూపులో చెప్పలేక పోయావా?! మనస్సుతో ఆడుకోవాలనుకున్నావా? ఎందుకిలా ఈ దుర్బలుణ్ణి వూపి వేస్తున్నావ్? ఈ మాట ముందే ఎందుకు చెప్పలేక పోయావ్?' ఆత్మీయంగా పిలిచి బాధనంతా వెల్లడించాడు.

'మీ అనురాగం ఆరాధనగానే వుండి పోతుందను కున్నాను.'

'నిజం చెప్పడంలేదు!'

'ఏం చెప్పినా నమ్మవలసిందేనని నేనేమీ నిర్బంధించడం లేదే మిమ్మల్ని! ఈ మాధవి మీకు తెలియనపుడు అనూరాధే మీ ఆరాధ్యదేవత! అనురాగాల పంట. మధ్యలో వచ్చినదాన్ని జీవితమంతా నిలిచి పోవడం బావుండదు.'

'మరో మలుపు నల్లుతున్నారు!' అడ్డు వచ్చాడతడు.

'అందుకే! అనూరాధా శ్రీకాంతులకు స్నేహమయిగానే నిలిచి పోనివ్వండి! ఈ మాధవిని. అంతకన్నా విలువైనది వున్నా ఆశపడదీ మనస్సు అందుకోవాలని'

బరువుగా నిశ్వసించాడతడు.

'రండి! ప్రొద్దుబోయింది!' కారువైపు నడిచిందామె. వెనుదిరిగి చూడకుండానే మౌనంగా అనుసరించాడతడు.

ఇంటిముందు దిగుతూ అన్నదామె—

'మృదువైన మీ హృదయాన్ని బాధపెట్టిన ఈ మాధవిని మరిచిపొమ్మని అర్థిస్తున్నాను. స్నేహితురాలిగానే గుర్తుంచుకోండి— ఇలా అంటున్నందుకు క్షమించండి. క్షమించ లేననుకుంటే అనూతో కలిసి శిక్షించండి. ఆనందంగా భరించుతానే శిక్షనైనా!!

'వద్దు! వద్దు! మీరలా మాట్లాడకండి. వినలేను దేవతగానే నిలిచిపొండి నా వూహల్లో...వస్తాను...' సుడిగాలిలా దూసుకుపోయాడతడు. మరో మాట మాట్లాడకుండా కారు స్టార్టయిన శబ్దం విన్పించింది. వెంటనే ఆతని మనస్సులా దూసుకుపోయింది కారు చర్రున. అలాగే చూస్తూండి పోయింది మాధవి.

'ఎన్నాళ్ళకీ మృదు హృదయుడు మనిషి కాగలడు?! ఎంత బాధ వుందో ఆ హృదయాన?! ఎప్పటికి మరిచిపోగలడు? ఏమో... వూహించలేను' అలిపి పోయిందామె మనస్సు.

గది తలుపులు తెరుచుకుని పక్కమీద వాలిపోయింది. కనులు మూతలు పడుతున్నాయి. కానీ ఆలోచనలు నిదుర కన్నెలను మనఃస్ఫూర్తిగా ఆహ్వానించడం లేదు.

ఊహలు గజిబిజిగా చిత్ర విచిత్రంగా అల్లుకుంటున్నాయి. మనస్సు తెలియని లోకాల్లో విహరించుతూ, తనను తాను మరిచి కలలు గంటోంది. ఎన్నోభావాలు— అలల్లా, బొంగరాలై తిరుగుతూన్నాయి. అనూరాధ! శ్రీకాంత్! సారధి! అరుణ! రాజశేఖరం అందరూ ఏదో అంటున్నారు. కానీ స్పష్టంగా విన్పించడం లేదు.

ఎక్కడికో తేలిపోతోంది మనస్సు. అలసిన ఆమె హృదయం నిదురలోకి జారి పోయింది ఎప్పటికో. ఊహలన్నీ వుయ్యలలా వూగుతున్నా ఓపిక లేక తూలిపోయిందామె హృదయం.

(ఇంకా వుంది)

ఈ యింటి కెందుకొచ్చామా అనిపించేట్లు చేస్తారు కొందరు. ఈ ఇంటికి యింకా వస్తాం అనిపిస్తారు కొందరు. ఈ రెండు తెగలకీ మధ్యన ఉంటారు ఒక వర్గం. ఎవరేనా వస్తే ఆత్మీయతా ఒలకపోయరు నిరాదరణా ప్రదర్శించరు. వచ్చారా? అంటూ పలకరిస్తారు. వెళ్ళడానికి లేస్తే వెడతారా? అంటూ సాగనంపుతారు. మహ కష్టం వీళ్ళతో. అవసరం కొద్దికో, మొహమాటానికో వెళ్ళక తప్పని యిటువంటి ఇళ్ళనే కబోలు పాతకాలంలో అంపశయ్య అన్నారు!

కొత్త పెళ్ళికూతురు యింటిని వెచ్చని ఆత్మీయతతో నింపకల్గాలి. 'వాళ్ళింటికి వెడితే ఎంతో హాయిగా ఉంటుంది' అని మళ్ళీ రావాలన్నకోర్కె పుట్టించకల్గాలి అమ్మాయి. అంటే వచ్చినవాళ్ళు వచ్చినట్టే ఉండిపోరా? ఏ తిరపతి యాత్రవారో పెద్దాసుపత్రి వారో సత్రంలా వాడుకోరా? అని అడగవచ్చు. అక్కడే అమ్మాయిగారి చాకచక్యం వెల్లడవ్వేది. ఉచితానుచితాలని గ్రహించకల్గిన అమ్మాయి ఓ సంవత్సరం తిరిగేసరికి భర్తకి కావలసిన వారెవరు, ఎవరువస్తే వారికి ఆనందంగా ఉంటోంది? ఎవరిని ప్రోత్సహించవచ్చు? ఎవరిని దూరంగా ఉంచాలి? అన్నవి గ్రహించకల్గాలి.



తీరావచ్చాక వారు మంచివాళ్ళకి కూడ మొహంవాచేలా చేయడం తప్పుకదా! (ఇక ప్రొహిబిషన్ ఎత్తేసిన ఆంధ్రాలో చెప్పాలా?) కొందరు భర్తలు గొప్పకి స్నేహితుల సందడిని వెంటేసుకువస్తారు. కాఫీ టిఫిన్లు పెట్టలేకపోయినా తక్కువ ఖర్చులో పోయే ఏ లెమనేడేనా వంటింట్లో ఉంచుకోవడం అలవాటు చేసుకోవాలి... ఒక్క సంగతి గ్రహించితే అమ్మాయి యిటువంటి ఆగంతుకులని విసుక్కోదు. పార్టీలు పెట్టిపోతలూ కాదిక్కడ ముఖ్యం. స్నేహితులు. ఏ వ్యక్తికైనా స్నేహితులు ఎంతైనా అవసరం. మంచికీ చెడ్డకీ, మాట సహాయానికీ అక్కరకు వచ్చేది ఏనా స్నేహితులే నన్న సంగతి మరిచిపోకూడదు. ఒకఏడు దాటేలోగానే భర్తకూడా వచ్చేవారిలో నిజమైన స్నేహితులెవరన్నది తెలివైన భార్య కనిపెట్టకల్గాలి.

పెళ్ళికాగానే పై ప్రపంచంతో మాకేమిటి అని పాత స్నేహితులని కావలసినవారిని కాదనుకునేవారు తరవాత జీవితంలో అనవసరంగా దుఃఖాన్ని అశాంతిని కొని తెచ్చుకున్నట్టు అవుతుంది...వయస్సులో పెరగను భర్త తన సమయాన్ని తన వృత్తిలో, యితర జీవనోపాధి వ్యాపకాలలో వ్యయపర్చడం ప్రారంభిస్తాడు. భార్య ఇంటి బాధ్యతలతో పిల్లల పెంపకంతో తలమునకలు అయిపోతుంది. అప్పుడు అనిపిస్తుంది, బయట ప్రపంచంలో కొంచెం పరిచయం ఉంటే బాగుండునని. జీవితంపై విసుగూ, విరక్తీ పుట్టకుండా, చేసే పనిలో అయిష్టత పెరిగిపోకుండా ఉండాలంటే—ఇతరమైన వ్యాపకాలు, సరదాలు, మనసువిప్పి మాట్లాడుకోగల స్నేహితులు ఉండాలనిపిస్తుంది. కాని అప్పటికప్పుడు స్నేహితులెక్కడనుంచి వస్తారు? సరదాలెలా పుట్టుకొస్తాయి? అందుకే తొలి సంవత్సరంనుంచీ వీటిని పెంచుకోవాలి. లేకుంటే పండు కావలసినప్పుడు విత్తు నాటినట్టు అవుతుంది!

జీవిత సంబంధాలన్నీ మనిషికీ మనిషికీ మధ్యన పెరిగినవే. ఒకయింట్లో వాటిని పాదుకొల్పి పెంచడమే గృహిణి చేసేపని. భర్త, అతనిచుట్టూ మనుషులు, కావాలన్నవాడే భర్తను సరిగా అర్థం



చేసుకొని మనస్సుకి ఆహ్లాదాన్ని కల్గించే వాతావరణాన్ని సృష్టించ కల్గుతుంది.

పెళ్ళయిన కొత్తలో చుట్టూ మనుషులని దూరం చేసుకుంటే వచ్చే చిక్కులు—అర్థం చేసుకోవాలి అమ్మాయి. కొత్త మోజులో చుట్టూ వాళ్ళ న్యూసెన్సుకింద తోచినా—నేర్పుతో చాక

(80 వ పేజీ చూడండి)



నటాషా లిన్

ఒక రష్యన్ వనిత జీవితంలో ఒకరోజు

[రష్యన్ వనితలు, సమాజంలో వారి పాత్ర—ఈ రెండింటినీ గురించి తెలుసుకుంటే రెండు రకాల ప్రచారాలవల్ల సుప్రసిద్ధమయిన రెండుజాతుల స్త్రీలు గుర్తుకి రావచ్చు. ఒకటి. పార్టీ ప్రచారం వర్ణించే 'నాయిక', రెండు, ఈ ప్రచారానికి విసిగి ప్రతిపక్షంవారు సృష్టించే భారీ రష్యన్ వనిత. ఈ వ్యాసం రాసిన ఆమె ఒక రష్యన్ గృహిణే, ఇంజనీరూ కూడా. ఆమె తన దైనందిన జీవితాన్ని వర్ణిస్తున్నది. ఆమె నివాసం మాస్కోలో.]

ప్రతి మార్చి 8 వ తారీకు రష్యాలో మహిళల దినం. ఆరోజు భర్తలు, కొడుకులు, ఇతర శ్రేయోభిలాషులు ఆడవారికి శుభాకాంక్షలు, పుష్పాలు, మిఠాయి, పంపిస్తారు — వీలయితే ఇతరవిధాల గౌరవిస్తారు. ఆ రోజు అందరికీ సెలవ. అందరూ మంచి దుస్తులు ధరిస్తారు. బస్సులలో, ట్రాములలో యువకులు, ఆడవారు సీట్లులేక నుంచోకుండా తామే లేచి నుంచుని వారికి ఆసనాలు అర్పిస్తారు.

కాని, ఇదంతా ఆ ఒక్క రోజు మాత్రమే! తక్కిన 364 రోజులూ పరిస్థితి వేరు. నేటి సోవియట్లు అధికంగా రష్యా వనితల భుజబలం వల్లనే అభివృద్ధి చెందాయి అనవచ్చు. రెండవ ప్రపంచ యుద్ధంలో రష్యా ఆడవారు మగవారితో సమానంగా నిలబడి నాజీ దురాక్రమణ దారులతో అతి సాహసంగా పోట్లాడారు. ఆ తర్వాత దేశ పునర్నిర్మాణానికి వారుచేసిన కృషి మగవారి కృషికి ఏమాత్రం తీసిపోలేదు. మగవారిలో ఎందరు ఉద్యోగులు ఉన్నారో ఆడవారిలోనూ అందరు ఉన్నారు. 10 డాక్టర్లలో 8 మంది వనితలే.

కాస్త తెరపి ఆఫీసులోనే

నేను మాస్కో విశ్వవిద్యాలయంలో మెకానికల్ ఇంజనీరింగ్‌లో డిగ్రీ తీసుకున్నాను. నా భర్త కూడా ఇటువంటి డిగ్రీ కలవాడే. మేమిద్దరమూ ఒక మూడుగదుల వాటాలో మరి ముగ్గురు జంటలతో కలిసి ఉండేవారము. ఈవాటా మాస్కోలో ఒక 'మంచి' పేటలో ఉండేది.


ఇక నా దినసరి కార్యక్రమం— గృహిణిగా, ఇంజనీర్‌గా! పొద్దున్నే 6 గంటలకి లేచేదాన్ని. ఆ తర్వాత ప్రతి నిముషం లెక్క వెయ్యవలసి వచ్చేది!

ముందు మంచం దిగటం. తర్వాత హడావుడిగా కాకిస్నానం—అసలు స్నానానికి తీరిక ఏదీ! లిప్‌స్టిక్ పూత, జుట్టు దువ్వుకోవడం. ఆ పయిన మిగతా ముగ్గురు ఆడవారితోబాటు ఉమ్మడి వంటగదిలో వంట ప్రారంభం...

7 గంటలయ్యేసరికి హడావుడిగా మా మెట్లు దిగి అండర్‌గ్రవుండ్ రైలు స్టేషన్ వయిపు పరిగెత్తేవాణ్ని. మా ఇన్‌స్టిట్యూట్‌కి 50 నిముషాలు ప్రయాణం. మాస్కోలో ఉండేవారెందరికో ఈ రకం ప్రయాణం అలవాటు.

ఆఫీసు చేరుకున్న తర్వాతనే కాస్త తెరపిగా ఉండేది. ఆఫీసు, ఫాక్టరీ ఇటువంటిచోట్లలోనే కొంత తీరిక దొరికేది ఏ వ్యాసంగానికయినా. పత్రిక చదువుకొనడం; స్నేహితులకీ, చుట్టాలకీ టెలిఫోన్ చెయ్యడం వగయిరా. మా ఆడవారికి మరొక ముఖ్యమయిన పని ఉండేది. అదేమిటంటే విదేశమహిళాపత్రికలని చదవడం. వీటిలోనే కదా ఫాషన్‌లు మొదలయినవి మాకు కనిపించేవి! అంతేకాదు, మా ఇన్‌స్టిట్యూట్‌లోనే మా మేకప్ సరిగ్గా చేసుకునేందుకు అవకాశం దొరికేది!

సోవియట్ సమాజంలో ఎన్నో నియమాలూ నిబంధనలూ కఠినంగా ఉంటాయి. కార్యాలయాలలో పని విషయంలోమాత్రం ఇవి సడలిపోతాయి. పని ఎగగొట్టడం, నానుడు సోవియట్ పారిశ్రామికరంగంలో అతి సామాన్యము.



క్యూ ప్రవేశం

మధ్యాహ్నం భోజనం వేళ 30 నిముషాలు ఉంటుంది. ఈ సమయంలోనే అన్నిటికన్నా కష్టమయిన పనిని ముగించుకోవాలి—అదే 'షాపింగ్' ఆహార వస్తువులు, వస్త్రాలు మొదలయినవి. (ఉర్లగడ్డలు, పాలు, తప్ప అన్నీ బయట కొనవలసినవే.) 1965లో 10,000కి 28 షాపులుమాత్రమే ఉండేవి. మాంసం, పళ్ళు తేలికగా దొరకవు. సర్వ సాధారణ వస్తువులు కొనటానికి కూడా పెద్దక్యూలలో నుంచోవాలి. మాస్కోలో దొరికేవి బయట ఊళ్ళలో దొరకవు. అందుకని ఎందరో ఆడవారు వచ్చి ఈ క్యూలని మరింత దీర్ఘం చేస్తూ ఉంటారు!

తల్లిగా ఉన్న వనితకి షాపింగ్ పెద్ద పని. నాకు మాస్కోలో సంతానం లేక పోవటం నా అదృష్టమే అనుకుంటాను. రష్యాలో ఎందరో ఆడవారు ఒక బిడ్డ కన్నా కనటానికి సందేహిస్తారు, ఇందు కోసమే. రష్యా జనాభా అంతగా పెరగక పోవటానికి ఇదొక కారణం. అసలే తగ్గిపోకుండా ఉందంటే గ్రామ ప్రాంతాలలో కుటుంబనియంత్రణ పద్ధతులపట్ల ఉన్న అయిష్టమే. ఇక వివాహాల సంగతి—పోయిన ఏడు 700,000 జంటలు విడాకులు పుచ్చుకున్నారు.

ఇది అధికారవర్గాలలో ఆందోళనకి కారణం అవుతూ ఉంది. అందుకనే ఇంటి పట్లనే ఉండి సంసారంపట్ల శ్రద్ధ తీసుకునే ఆడవారికి వేతనాలు ఇవ్వాలనే సూచన వచ్చింది. కిండర్‌గార్టెన్‌ల, శిశువిహారాల సంఖ్యలని పెంచితే బాగుంటుందని నా నమ్మకం. నేడు మాస్కోలో ఉన్న చిన్నపిల్లలలో 25 శాతం వారికి మాత్రమే ఈ సౌకర్యాలు ఉన్నాయి. గృహిణులకి దొరికే కొన్నిరకాల సదుపాయాలు ఏ మాత్రం చాలవనటానికి ఇప్పటి లాండ్రీలు 2 శాతం వస్త్రాలకే పరిపోతాయన్న అంచనా నిదర్శనం!

'లంచ్ టయిమ్' అయిపోతుంది. తిరిగి నా వ్యాసంగాలానికి వచ్చేస్తాను. ఎంతో నీరసంగా ఉంటుంది. పని మీద ఆసక్తి సన్నగిల్లుతుంది. నా సహోధ్యాయునుల విషయమూ అంతే...

సాయంకాలం 7 గంటలకి ఇన్‌స్టిట్యూట్ మూసివేస్తారు. మళ్ళీ షాపులకి. అవసరమయితే నా కేశాలంకరణ చేసుకునే సెలూన్‌కి. సాధారణంగా ఇది శనివారాలకి రిజర్వు చేసుకుంటూ ఉంటాను. ఇక్కడ కొన్ని గంటల ఆలస్యం! సౌందర్య పోషణ కర్చుతో కూడిన పని...

సెలవులు

ఇంటికి చేరేటప్పటికి 9 గంటలు. చేతినిండా సంచులు! మా ఇద్దరికీ రాత్రి భోజనానికి వంట మొదలుపెట్టాలి. తినే ప్పుడు టెలివిషన్ చూస్తూ ఉంటాము. తర్వాత మా టేప్‌రికార్డర్ వింటాము. మేము రికార్డు చేసిన సంగీతం ఏ విదేశీ స్టేషన్‌దో అయి ఉంటుంది, సాధారణంగా ... ఈ మధ్య మాస్కోలో నాలుగు పాఠశాలలో అభిప్రాయ సేకరణ చెయ్యగా 47.5 శాతంవారు (తక్కువ వర్గాలకన్నా పెద్దతరంకి) టేప్ రికార్డరే తమ మొదటి ఎన్నిక అన్నారుట. (తర్వాత 11 శాతంవారు ఎలక్ట్రిక్ గిటారుని ఎన్నుకున్నారుట.)

ఎప్పుడయినా స్నేహితులు వస్తారు. ఆడవారు నలుగురు కూడితే ఫేషన్లని గురించీ, 'సొసయిటీ' తమాషాలనిగురించీ మాట్లాడుకుంటాము...


ఎవరి ఇళ్ళకి వాళ్ళు వెళ్ళిపోయిన తర్వాత మిగిలిపోయిన నిట్టింగ్, బట్టలు ఉతుక్కోనడం, బట్టల్ని రిపేర్లు చేసే వారి వద్దకి వెళ్ళడం—ఇవన్నీ శనివారాలకి వాయిదా వెయ్యవలసిందే! ఎప్పుడయినా స్కీయింగ్ (చలి కాలంలో), ఈత (వేసవిలో)కి వెడతాము.

పావు తక్కువ పన్నెండవగా శయనం. మధ్య రాత్రికి మాస్కో మట్టుమణిగిపోతుంది. పక్క వాటాలవారి గురకలు సన్నగా వినిపిస్తూ ఉండగా మగత నిద్ర... (సో. వ. ఫీ.)

సినీ ప్రియులకు

ఆంధ్ర సచిత్ర వార పత్రిక సింథాల్ పోటీ

ప్రతి సంవత్సరం ఆంధ్ర సచిత్ర వారపత్రిక సినిమా బాలట్ నిర్వహిస్తున్న విషయం పాఠకులకు తెలిసినదే. ఈ సంవత్సరం సినిమా బాలట్ నిర్వహణలో 'సింథాల్' టాయిలెట్ సబ్బు తయారుచేసే గోద్రెజ్ సోప్స్ ప్రయివేట్ లిమిటెడ్ వారు కూడా పాల్గొంటున్నారు.



అంతేగాక బాలట్ నిర్వహణ మరింత ఆకర్షణీయంగా ఉండడానికని ఒక పోటీని కూడా నెలకొల్పడం జరుగుతోంది. పోటీలో నెగ్గినవారికి ఎన్నో బహుమతులు ఇవ్వబడుతాయి: వాటి వివరాలను ఈ పేజీలలో చూడవచ్చు. ఈ పోటీలో పాఠకులందరూ ఉత్సాహంతో పాల్గొని జయప్రదం చెయ్యగలరని ఆశిస్తున్నాము.

మొదటి బహుమతి **రు 2000**

రెండవ బహుమతి **రు 750**

మూడవ బహుమతి **రు 500**

ఇంకా ఆకర్షణీయమైన **25** కన్సొలేషన్ బహుమతులు

పోటీ నిబంధనలు

● ఈ పోటీలో పాల్గొనడానికి ప్రవేశరుసుము లేదు. ఒకరు ఎన్ని ఎంట్రీలనైనా పంపవచ్చును. కానీ ఒక పోటీదారునికి ఒక బహుమతికి మాత్రమే అర్హత ఉంటుంది. ● ఆంధ్ర సచిత్ర వారపత్రిక సంచికలలో ప్రచురించిన బాలట్ పత్రాన్నే ఉపయోగించాలి. ● పూర్తిచేసిన ప్రతి బాలట్ పత్రంతో ఒక సింథాల్ సబ్బు (పెద్దది లేక మీడియం) రేపర్‌ని జతపరచి పంపాలి ● పోటీకి గడువు తేది **28-2-1970.** ● గోద్రెజ్ సోప్స్ ప్రయివేట్ లిమిటెడ్, వారి వ్యాపార ప్రకటన సంస్థలు, ఆంధ్రసచిత్రవారపత్రికలలోని ఉద్యోగులు ఈ పోటీలో పాల్గొనడానికి అర్హులు కారు. ● న్యాయ నిర్ణేతల సంఘం ఒకటి

(మిగతా ఎదురు పేజీలో)

రు. 25 కన్సొలేషన్ బహుమతులు పొందిన వారిలో పదిమందికి ఆంధ్రసచిత్రవారపత్రిక మూడు నెలలపాటు ఉచితంగా పంపబడుతుంది. మిగతా పదిహేను మందికి గోద్రెజ్ సబ్బులు, అలంకరణ సామగ్రి కల ఆకర్షణీయమైన బహుమతి పాకెట్లు అందజేయబడుతాయి.

ఫలితాలని నిర్ణయిస్తుంది. పోటీలో పాల్గొనేవారందరూ ఆ నిర్ణయానికి బద్ధులై ఉండాలి ● ఈ సందర్భంగా ఎలాంటి ఉత్తర ప్రత్యుత్తరాలూ జరుపబడవు. ● 1969 లో విడుదలైన తెలుగు చిత్రాలననుసరించి పోటీదారులు బాలట్ పత్రాలని సిరాతో రాసి పంపాలి (చిత్రాల జాబితా ఈ సంచికలోనే మరొకచోట వేశాము). ● పోటీ ఫలితాలు 'ఆంధ్రసచిత్రవారపత్రిక ఉగాది ప్రత్యేకసంచిక'లో ప్రకటింపబడతాయి. ● బాలట్ పత్రాలను 'ఆంధ్రసచిత్రవారపత్రిక - సింథాల్ పోటీ', కేరాఫ్ ఆంధ్రసచిత్రవారపత్రిక, 7, తంబుచెట్టి వీధి, మద్రాసు-13 పంపాలి. కవరు మీద "ఆంధ్రసచిత్రవారపత్రిక - సింథాల్ పోటీ" అని స్పష్టంగా రాయాలి.

<u>గమనిక</u> : ఈ పోటీకి మావద్ద సరైన సమాధానం అనేది ఏదీ లేదు. పోటీదారులు బాలట్ పత్రాలలో యిచ్చిన ప్రాముఖ్యాతనుబట్టి సరైన సమాధానాన్ని తయారుచేయడం జరుగుతుంది.

బాలట్ పత్రం

ఉత్తమ చిత్రం	ఉత్తమ దర్శకుడు	ఉత్తమ నటుడు	ఉత్తమ నటి
ఉత్తమ సహాయనటుడు	**ఉత్తమ సహాయనటి**	**ఉత్తమ హాస్యనటుడు**	**ఉత్తమ సంగీతదర్శకుడు**

ఆంధ్రసచిత్రవారపత్రిక అంటే నాకు ఎందుకు యిష్టం (6 మాటలకు మించకుండా) ______

______

సింథాల్ సబ్బు అంటే నాకు ఎందుకు యిష్టం (6 మాటలకు మించకుండా) ______

______

మీ నిబంధనలన్నింటికీ నేను బద్ధుడను/బద్ధురాలను. పోటీదారుని సంతకం ______

పోటీదారుని పూర్తి పేరు ______

పూర్తి చిరునామా ______

ముళ్ళ పొదల మధ్య మల్లె పువ్వు



ఆకొండి వెంకటరత్నం

రహదారికి విడాకులిచ్చిన 'ముఖారివారి వీధి' తూర్పుగా, కుడిచేతి వెంపు తిరిగి, ముకిరిపేటలిగుండా అలా అలా వెళ్ళి సినిమా హాలు దగ్గిర అంతమై పోతుంది. ఆ వీధిమొగలో ఒక వారగా తూర్పుముఖంగా ఆంజనేయస్వామి కోవెల ఒకటి వుంది. ఎత్తుగా మెట్లు — ఊచలతో ముందు వరండా—వెనుక, నాలుగు గోడలతో గర్భగుడి—పైన, గోడలు లేని డాబావంటి గోపురం—ఇది ఆ గుడి బాహ్య రూపం. గర్భగుడిలో, నిలబడి నమస్కరిస్తున్న హనుమంతుల వారి పాలరాతి విగ్రహం దాదాపు పీదికొనవరకూ కనిపిస్తుంది.

పూర్వం ఎప్పుడో ఒక పెద్ద కోతి ఆ ఊళ్లో తిరుగుతూ వుండేదిట. ప్రజలకి అది చాలా హానిచేస్తున్నప్పటికీ అదంటే అందరికీ అభిమానమట. ఆ కోతినీ, ఆ కోతి పొందుతున్న అభిమానాన్నీ సహించలేని ఆ ఊర్లో ఉన్న ఒక ఇంగ్లాండ్ దొరగారు ఒకరోజున తన తుపాకీకి పని చెప్పారట. ప్రజలు, 'పాపం' అంటూ కడవల కొద్దీ కన్నీళ్లు కార్చి, ఆ కోతిని చనిపోయిన స్థలంలోనే సమాధి చేశారట. రాజాగారు సమ్మతించరేమోనన్న భయంచేత రాత్రికి రాత్రే దేవతల్ని తలతన్నే లాగ గుడి నిర్మాణం పూర్తిచేశారట. మరి కొన్నాళ్లకి పాలరాతి విగ్రహాన్నికూడా ప్రతిష్ఠించారట. నిత్యం దర్శనం చేసుకుంటూ ఆనాటి ప్రజలు తమ భక్తినీ, అభిమానాన్నీ చాటుకున్నారుట! ఇదీ క్లుప్తంగా ఆ గుడి తాలూకు గత చరిత్ర. ఇప్పటికీ గుడిలో దీపధూపనైవేద్యాలు సాగుతూనే వున్నాయి. ఇప్పుడు పూజారి నిత్యం ఉండకపోవడంచేత భక్తులు చిక్కిపోయారు.

ఆ గుడిమెట్లే చలమయ్యకి పాలరాతి భవనం. చలమయ్య, చిక్కిపోయిన హనుమంతులవారికి ప్రతిరూపంలా వుంటాడు. పొడవైన మూతి, పొట్టిగా చిన్నముక్కు. లోతైన కళ్ళు, పీక్కుపోయిన దవడలు, నుదిటిని కప్పేసే చింపిరిజుట్టు; చామన చాయగా ఉండే శరీరం, భుజంమీద చిరిగిపోయిన తుండు, మోకాళ్ళదాకా తోలులాటి పంచె. చిన్నపిల్లలు ఈ ఆకారాన్ని చూడ్డానికి భయపడుతూ వుంటారు.

చలమయ్య గొప్పవాడేంకాదు కాని అతని చరిత్రలో గొప్పతనం వుంది. అందుకే

ఈ కథ ఊపిరి పోసుకుంది.

ఉదయాన్నే లేస్తాడు చలమయ్య. కాల కృత్యాలు తీర్చుకొని, రెండు అరటి పళ్ళు కొని గుళ్ళోయిస్తాడు ప్రక్కనే వున్న సూర్యకాంతం బడ్డీ హోటల్లో టీ తాగుతాడు. కర్ర, జోలి చేత్తో పుచ్చుకొని వీధుల వెంట బయలుదేరుతాడు. ఇళ్ళన్నీ తిరుగుతాడు. బియ్యం, డబ్బులు, అన్నం— ఏది దొరికితే అది పుచ్చుకుంటాడు. మధ్యాహ్నం పన్నెండు గంటలయ్యేసరికి తిన్నగా గుడిదగ్గిరికి వచ్చేస్తాడు. తెచ్చుకున్న అన్నం, గుడిప్రక్కనే ఉన్న రావిచెట్టు కింద కూచుని తింటాడు. ఆపైన మరెక్కడికీ వెళ్ళడు. మోకాళ్ళ మీద గడ్డం ఆన్చుకుని గుడిమెట్లమీద చీకటిపడేవరకూ కూచుంటాడు. అప్పుడు అతనిలో ఏ ఆలోచన లుంటాయో తెలియదు. సూర్యకాంతం హోటలు మూసేసే ముందు మళ్ళీ కాస్త టీ తాగివచ్చి మెట్ల మీద నిద్రపోతాడు. వర్షం పడితేమాత్రం ఏ ఫకీరు అరుగుమీదికో చేరతాడు. అతను ఎవ్వరికీ అడ్డురావడంలేదు గనక ఎవ్వరూ అతన్ని గుడిమెట్లు ఖాళీ చెయ్యమంలేదు.

ఒకప్పుడు బాగానే బతికి, ఇప్పుడు కూడా కూతురూ, అల్లుడూ, మనుమలూ ఉండి కూడా తాను బిచ్చమెత్తుకోవలసి వచ్చినందుకు చలమయ్య ఎప్పుడైనా విచారిస్తూ వుంటాడు. అల్లుడు తనని ఆదరించకపోవడం అల్లుడి తప్పు కాదు. అల్లుడి కడుపులో స్థిరనివాసమేర్పరచుకున్న ఘనమైన కాపురాది ధనం— అని చలమయ్యకి తెలుసు.

అల్లుడు, కూతురు ఇప్పుడు ఏవూర్లో వుంటున్నారో కూడా చలమయ్యకి తెలియదు.

శరీరంలో శక్తి ఉన్నన్నాళ్ళా గౌరవంగా కూలిపని చేసుకు బతికాడు చలమయ్య. ఇప్పుడు అడుక్కుంటున్నందుకు అతను కించపడడంలేదు. పరిస్థితులకి దాసుడు.

తన వృత్తిలో చలమయ్యకి కొన్ని చిత్రమైన నియమాలున్నాయి. ఆ నియమాల్లో ఒక విచిత్రమైన నీతి వుంది. మధ్యాహ్నం పన్నెండు గంటలవరకూ ఎంత దొరికితే అంతే— ఆపైన అతను ఎవ్వరినీ ఏదీ యాచించడు. డబ్బులుంటే మొలలో దాచుకుంటాడు. బియ్యం— వండుకుంటాడు అన్నం — తింటాడు. మిగిలింది ఏ ప్రాణికో పెడతాడు. బియ్యం ఎక్కువగావుంటే సూర్యకాంతం దగ్గిర దాచుకుంటాడు. తనకంటే బీదవాళ్ళకి ఏదో సహాయం చేస్తూంటాడు. ఉదయం టీ, మధ్యాహ్నం భోజనం, సాయంత్రం టీ—ఇవే అతని జీవనాధారాలు. బతకడం కోసం తినాలనే తత్వంగల మనిషి.

చలమయ్యకి పరిచయస్తులు కూడా ఆ చుట్టుపట్ల ఐదారుగురు తప్ప ఎక్కువగా ఎవరూ లేరు.

గుడి సమీపంలో కుడిచేతి వైపున ఆశ్రమం వుంది. పూర్వం అందులో ఎవరో స్వాములవారు ఉండేవారుట. ఆయన ఒకరోజున తమ దర్శనార్థం ఒంటరిగా వచ్చిన, యౌవనంలో వున్న విశ్వస్తని బలాత్కరించడంవల్ల పెద్ద గడబిడ జరిగిందిట. ఆరోజున ఆయనకు ఆశ్రమంలో స్థానమూ దూరంగా [illegible]గిందిట. ఆ తరువాత ఆశ్రమంలోకి ఏ స్వాములవారూ దిగలేదు. కాని ప్రస్తుతం, 'తాతయ్యమూర్తి' యాజమాన్యంలో ఆశ్రమం నడుస్తూంది. అతనే యిప్పుడు ఆశ్రమానికి స్వామి.

తాతయ్యమూర్తి, ఆశ్రమం అరుగులన్నీ కొట్లుగా మార్చి అద్దెకిచ్చాడు. ఒక కొట్లో ఫకీరు కుట్టుమిషన్లు— మరో దాంట్లో, వెల్లుల్లిపాయ అని పిలవబడే షావుకారు కిరాణాకొట్టు— ఇంకొకదాంట్లో బియ్యం దుకాణం బ్రహ్మయ్య— మరొకటి అప్పలస్వామి కిళ్ళీకొట్టు ... ఆశ్రమం కళకళ్ళాడుతూంది.

ఈ దుకాణదారులూ, తాతయ్యమూర్తి కాక రావిచెట్టు, గుడిమెట్లు, గుడి వెనకనే ఉన్న చిన్న ఖాళీస్థలం—చలమయ్య స్నేహితాన్ని సంపాదించుకున్నాయి.

తాతయ్యమూర్తి, ఆకారానికి మటుకు విలకమూర్తివారి గణపతిలా వుంటాడు. తరుచు ఆశ్రమం అరుగుమీదనే వుంటాడు. గ్లాస్కోపంచె, లాల్చీ—తన ఐశ్వర్యాన్ని చాటలేక పోతున్నందుకు కించిత్తు కూడా విచారించకుండా, ఆ పనికి స్వంత కంఠాన్నే పురమాయించి ధారావాహికంగా ప్రసంగిస్తూ మురిసిపోతూ వుంటాడు తాతయ్యమూర్తి. చలమయ్య జీవితాన్ని చూసి ఈర్ష్యపడడంవల్ల తాతయ్యమూర్తి గొప్పతనాన్ని చాలా తేలిగ్గా గ్రహించవచ్చు.

'ఒరే చెలమయ్యా. నీకేరా—అదురుష్టవంతుడివి. ఒంటరి పక్షివి! నే చెప్పేదేటంటే—ఒకళ్ళకోసం నువ్వేడవక్కర్లేదు. ఊరుమీదబడి ఒళ్ళొంచక్కర్లేకుండా దొరికినకాడికి తింటావు —మెట్లమీద అయినా తొంగుంటావు, నీకేరా—సుబ్బరమైన బతుకు.' అని తాతయ్యమూర్తి అప్పుడప్పుడు తన గుండెని ప్రదర్శిస్తూ వుంటాడు. చలమయ్య చిన్ననవ్వు నవ్వేసి ఊరుకుంటాడు.

* * *

'ఉస్...' అంటూ, ఏ మాటకి అర్థం ఏమన్నా ఫకీరుని మాట్లాడవద్దన్నట్టు చెయ్యి చూపించి, ముఖాన్ని వేదాంతమయం [illegible] చేసుకొన్నాడు తాతయ్యమూర్తి. సరిగ్గా అప్పుడే ఫకీరు కొట్టుదగ్గిరికి చుట్ట అంటించుకోడానికి వచ్చాడు చలమయ్య.

'నే చెప్పేదేటంటే...ఆయాళ నేనుగానక్కడ లేకపోయాన్రా అంటే ఆ దొరగారి సుబ్రం, ఆయన్ని కిందపడేసి తొక్కి పచ్చడి చేసేవి. ఊఁ ఈసారి చెప్పు నువ్వేటి [illegible] కొన్నావో.' అంటూ ముగించాడు తాతయ్యమూర్తి.

ఫకీరు మాట్లాడలేదు.

'ఫకీరు బాబా—అగ్గిపెట్టో పారెయ్యండి' ఒకమారగా [illegible] అడిగాడు చలమయ్య.

'ఇంద.' అంటూ తాతయ్యమూర్తే అగ్గిపెట్టె యిచ్చాడు. 'ఏరా చెలమయ్యా. ఈవేళ బాగా దొరికిందా? మాయ ఫకీరూ [illegible] !... ఒరే చెలమయ్యా—రేపో మాపో చచ్చేవాడివి కదా ఉన్నన్నాళ్ళా కాస్త హాయిగా బతక్కూడదట్రా? ఆ పళ్ళు పంచి, ఆ తుండుగుడ్డ అవతల పారేసి—కొత్త పంచె, [illegible] సుద్దా అవుతుంది కావద్దూ?' తాతయ్యమూర్తి అడిగాడు.

'ఏటో బాబూ — నాకు మంచి పద్ధ

లేందుకా అడుక్కునేవోణ్ణి. బనా బతకే డానికే బట్ట సాల్దంటారేటి!' చిర్న వ్వుతో అన్నాడు చలమయ్య.

'చాల్రా—గోచీగుడ్డైనా చాలు. ఐతే ఈ డబ్బంతా కూడబెట్టి ఏంచేకిస్తావ్? ఒంటరి పచ్చివి!'

'నా దగ్గిరేటుంది బాబూ మీరట్టా గమకోటవేగాని నా కెక్కువున్నాది ఆడికీ ఈ వాడికే యిస్తానే వున్నాను.'

'నీకేరా — విచ్చేవంలా గున్నావు!' అమాయగా చూస్తూ గట్టిగా నవ్వాడు తాతయ్యమూర్తి.

చలమయ్య మామూలుగా చిరునవ్వాడు.

*   *   *

ఉపవాసాలు చేసిన భక్తుల్లాగ అక్కడొకటి అక్కడొకటి వీధిదీపాలు వెలుగుతున్నాయి. ఆంజనేయస్వామి గుడి తలుపులు మూసేసి రాత్రి ఏనిమిది గంటలకే పూజారి వెళ్లిపోయాడు.

అర్ధరాత్రి — బద్ధకంగా ఆవులిస్తూంది. గుడిమెట్లమీద చీకట్లు గుసగుసలాడుకొంటున్నాయి. చలమయ్య, మెట్లమీద నిశ్చింతగా నిద్రపోతున్నాడు.

నిద్రపోతున్న చలమయ్యని — ఏవో కేకలూ, మాటలూ మేల్కొలిపాయి. లేచి కూర్చున్నాడు. అంతటా నిశ్శబ్దంగా కనిపించింది. చిటికలువేసి ఆవులిస్తూ టైముకోసం నక్షత్రాలవెంపు చూశాడు.

'ఎక్కడికిపోతావే గుంటా? మర

మంళ్లపొదల మధ్య...

చేతిలో పడితే జారిపోడం వుత్తదే. రా. మరియాదగా నా మాటిను.' ఎవరిదో మగ గొంతు నిశ్శబ్దాన్ని బద్దలు చేసింది, అస్పష్టంగా.

'ఛీ—వొదులు, వొదులు.' అనే ఆడ గొంతు, దానితోపాటు విసురుగా గాజుల చప్పుడు.

ఆ మాటలు గుడి వెనుకనుంచే వస్తున్నాయని చలమయ్యకి తెలిసింది. పరిస్థితి క్షణంలో అతనికి అర్థమైంది—

'ఎక్కడికి పోతావేం? నిన్ను రక్షించడానికిక్కడెవరూ లేరు. రా...రా.'

'వొదుల్తావా లేదా—వొదులు—ఛీ.'

'ఎవడ్రా వాడు?' గట్టిగా అరిచి, కర్ర తాటించుకొంటూ చలమయ్య వేగంగా సందులోకి వెళ్లాడు.

కీనీడలో పెనుగులాడుతూ రెండు ఆకారాలు నీడల్లా కనిపించాయి.

'కాపాడండి. నన్ను కాపాడండి ... ఛీ. వొదులు.'

'వొదల్రా—వొదలెహె.' రెండు చేతులతోనూ కర్రపట్టుకుని గట్టిగా నేల మీద రెండుసార్లు కొట్టాడు చలమయ్య.

ఒక్క క్షణంలో ఒక ఆకారం అదుర్దాగా రోడ్డుమీదికి పరిగెత్తింది.

'ఆగు. ఆగరా, ఆగెహె.' అంటూ వెంటబడిన చలమయ్య విసురుగా కర్ర విసిరాడు.

కర్ర తగిలింది కాబోలు —'బాబోయ్' అంటూ ఆ ఆకారం రోడ్డుమీద మాయమైంది.

'యెదవలు — యెదవలని. మడుసులు కాళ్లీరు పశువులుగాని.' పారిపోయిన మనిషితో పాటు పరిగెత్తే ఓపికలేని చలమయ్య నిలబడే తన కోపాన్ని ప్రదర్శించాడు.

'సమయానికి మీరు రాంపోతే నాబతుకు నాశనమై పోను: దేవుండిలా వచ్చారు.' స్త్రీ కంఠం కృతజ్ఞతలు కురిపించింది.

'దాందేంవుందిలేమ్మా. ఎవరు మీరు? ఇంతద్దరేత్తిరేళ ఒంటరిగా ఎక్కణ్ణించొస్తున్నారు'' ఆమెను సమీపించి అడిగాడు చలమయ్య.

'ఏం చెప్పమంటావురే. ఈ ఊళ్లో మా అక్కయ్య వుంది. ఒకసారి చూసిపోదాం గదాని ఉదయం బయలుదేరాను. పొయ్యంత్రావి కర్రా ఇక్కడుండాల్సిన రైలు అర్ధరాత్రికి గాని చేరలేదు. ఎక్కడా రిక్షాలు దొరకలేదు. నడిచే వొస్తున్నాను. దారిలో వాడు నావెంట బడ్డాడు మీరు రాంపోతే నేను తప్పించుకోలేక పోయేదాన్ని. మీకు నా కృతజ్ఞతలు...'

'ఓస్ — ఈ పాటి దానికే నేనేం జేసిన్నమ్మా. ఊఁ. సరే పదండి — మీకు తోడుగా వస్తాను.'

ఇద్దరూ మాట్లాడుకుంటూ సాయిబాబా గుడివెంపు నడక సాగించారు.


'ఏటోనమ్మా—ఈ యెదవలకి శరీరం వొంకటే ముఖ్యమై పోయింది. మనసుకీ మంచితనానికీ యిలువ లేకుండా పోతుంది.' చేతికర్ర ఆడుచేస్తుండగా చలమయ్య అన్నాడు. అతని కళ్లలో ఏదో అనిర్వచనియమైన బాధ గూడుకట్టుకుంది.

'కొన్నాళ్లకి ఈ పెపంచం ఏటవుతుందో తెలవదమ్మా. మడిసికీ 'జంతువుకీ లేదా సన్నిపోతుంది.' చలమయ్య గుండెల్లో తిరుగుతున్న విచారం గొంతులో పలికింది.

ఇద్దరూ నడుస్తున్నారు.

*   *   *

మధ్యాహ్నం పన్నెండుగంటల తరు





ఒకే ట్యూబుతో ఐదు రకాల ఫినిష్‌లు!
□ వివిధోపయుక్తమైనది—ఒక ట్యూబును వివిధ అప్‌కొలైట్ బేస్ పెయింట్లతో వాడవచ్చును. వెంటనే మీకు వచ్చిన ఫినిష్‌లు—అద్దము వంటి మెరుగు, మందమైన మెరుగు, మేట్ (తళతళలాడని) మెరుగు, హేమర్, మెటాలిక్ వంటి ఫినిష్‌లు—వస్తాయి.
□ వీటికి అప్‌కొలైట్ బేస్ పెయింట్లను ఎంచుకోండి: సింథెటిక్ ఎనామిల్, అక్రిలిక్ ఎమల్షన్, డెకోప్లాస్ట్ వాల్ ఫినిష్, సింథెటిక్ మేట్, హేమర్ మరియు మెటాలిక్ మరియు అక్రిలిక్ వాషెబిల్ డిస్టెంపర్.
○ కావలసిన రంగు తక్షణమే తెచ్చేది మేజిక్‌టచ్
మేజిక్‌టచ్
కావలసిన రంగును తక్షణమే తెచ్చేది
Apcolite
majiktouch
ఎక్కడ రంగు కావలెనో
అక్కడ
ఏషియన్ పెయింట్స్
ఏషియన్
పెయింట్స్
LPE-AIYARS.A. 1924 TEL

ముళ్ళపొదల మధ్య...

వాత గాని తీరిక దొరకని చలమయ్య— మామూలు వేళకే గుడిదగ్గిర చేరాడు. తన పని ముగించుకుని నెమ్మదిగా ఫకీరు కొట్టు దగ్గిరికి అగ్గిపెట్టెకోసం వచ్చాడు.

కొట్లో ఫకీరొక్కడే వున్నాడు ఎవరిదో లాల్చీ కత్తిరించు కుంటున్నాడు.

'ఏరా చెలవయ్యా— అగ్గిపెట్టా? ఇంద.' అంటూ అగ్గిపెట్టె తీసి ఇచ్చాడు ఫకీరు. 'ఊఁ. అలా అరుగుమీద కూచో.' అన్నాడు.

'ఏటి పకీరుబాబూ తలకి కట్టు కట్టేరేం? ఏటయిందీ?' చుట్ట ముట్టించుకుంటూ అడిగాడు చలమయ్య.

'కట్టా? ఇదీ...ఇదంతా పెద్ద కథ లేరా.' అన్నాడు. ఎందుకో నవ్వాడు ఫకీరు.

'సెప్పండి—ఎట్టా తగిలింది?'

'చెప్మంటావ్? సరే. మా యింట్లో ఒక నేరేడుచెట్టు వుంది. అది ఆకాశాన్నంటుతూంది. దానిక్కాస్త దూరంలో చాన్నాళ్ల క్రితం ఒక దొండపాదు పెట్టాన్రా. వెధవది ఆ పాదు పాకి పాకి చివరకి నేరేడు చెట్టెక్కింది. ఎక్కి చెట్టునిండా అల్లివేసింది. కాయలు కోసుకోవాలంటే నేరేడు చెట్టెకాల్సి వస్తుంది. నిన్న సాయంత్రం మా యింటికి ఓ చుట్టం వొచ్చాడు. కూర ఏదీ లేకపోతే బావుంటుందా నువ్వే చెప్పు? చెట్టెక్కాను. కాయలు కోస్తున్నాను. ఒకచోట నాలుగు పిలకల్లాంటి కాయలు కనబడ్డాయి. మన కంట్లోపడితే జారిపోవడం కల్లోమాట! ఎలాగైనా వాటిని కొయ్యాలని ఆ సన్నపాటి కొమ్మమీదికి జరిగాను. అంతే—కొమ్మవిరిగి, కాలుజారి కిందపడ్డాను. ఇంకా నయం బుర్ర కన్నం పడ్డంతో సరిపోయింది — ఏ చెయ్యో విరిగితే ఏవాఁ వంటావ్?' ఫకీరు చెప్పడం ముగించి, సాహసకృత్యం చేసిన ధీరుడిలా చూస్తూ నవ్వాడు. ఇంకా అతని కళ్ళల్లోంచి అవ్యక్తమైన భావాలేవో తొంగి తొంగి చూస్తున్నాయి.

'చొచ్చొచ్చొ... ఎంత పన్జరిగింది పకీరుబాబూ. పోన్లె — అక్కడికి అదురున్టవొంతులే. ఏ చెయ్యో యిరిగితే బతుకే పాడవును.' సానుభూతి చూపించాడు చలమయ్య.

ఇంతలో తాతయ్య మూర్తి వచ్చాడు, పావుక్కోళ్ళకంటే ఎత్తుగావున్న తోలు చెప్పులు టకటక లాడించుకుంటూ.

'ఏటదీ? నేరేడుసెట్టుమీది దొండకాయిలకతేనా? చెలవయ్యా — చూద్రా మన పకీరు ఎంత గొప్పవాడో! అంత ఎత్తునించి పడ్డా ప్రాణం పోలేదు! ఎంత గట్టోడో! పకీరూ — నీకు తెలవదుగానీ పావు తప్పి కన్ను లొట్టోడవంటే ఇదే' అంటూ తన మామూలు ఆసనం మీద కూచున్నాడు. 'ఆఁ. ఏం చెలవయ్యా— ఇంకేవిటి విశేషాలు?' తాపీగా చుట్ట వెలిగించుకుంటూ అడిగాడు.

'ఇసేసా లేవున్నాయి బాబూ— రోజూ సూత్తున్నాయేగా! సీకటి తప్పల్ని మడిసి లడ్డూల్లా తినేస్తున్నాడు. రేత్తిరి వో బాగోతం జరిగింది. బెమ్మసారి అనుమంతులోరి గుడికాడే ఆడెవడో యెదవ, యవ్వారం మొదలెట్టాడు. సీకట్నే ఆ డెవడో తెలిసిందిగాదు — వాయాల సంపేసుండోవాణ్ని...' అంటూ ప్రారంభించి రాత్రి జరిగిన విషయం క్లుప్తంగా వివరించాడు.

'అహ్ అహ్ హహ్హ!' అంటూ గట్టిగా నవ్వాడు తాతయ్యమూర్తి. 'నువ్వు రావులోరి కాలంలో వుండాల్సినవాడివిరా చెలవయ్యా. ఆ డెవడో ఎవత్తినో ఇరకాటంలో పెట్టాడని నువ్వెందుకురా మద్దిలో దూరడం? ఆళ్ళ పాట్లేవో ఆళ్ళు పడతారు నీకెందుకురా బాద? నే చెప్పేదేటంటే — అలాటి పాత మిరపకాయ నీతులన్నీ ఎవ్వాళ పోయాయిరా. నీకు తెలీదుగానీ పారిస్‌లో చూడు. ఆళ్ళకిలాంటి తప్పులేం లేవు. దొరికిందల్లా తినెయ్యడవేఁ. నువ్వు తిండం లేదూ?'

చలమయ్య మాట్లాడలేదు. చిర్నవ్వుతో ఉండిపోయాడు.

'గురూగారూ — కోప్పడకండి చిన్నమాట' కత్తిరింపు ఆపుచేసి ఫకీరు అన్నాడు.

'చెప్పు చెప్పు.'

'మీరన్నది — ఇద్దరూ యిష్టపడితే బాగానే వుంటుంది గాని — చూశారా — పాపం, రాత్రి ఆ ఆడకూతురలా గోల పెడుతూంటే, వాడెవడో ఉచ్చా అలా... అబ్బే నాకేం నచ్చలేదు సుమండి.'

'అదిగాదు పకీరూ — నే చెప్పే దేటంటే...' అంటూ మొదలుపెట్టి తాతయ్యమూర్తి మరోసారి పొడవుగా ఉపన్యసించాడు.

పకీరుకి నచ్చలేదు.

ఇద్దరూ వాదులాడుకుంటున్నారు.

వాళ్ల వాదోపవాదాలు వింటూ చల మయ్య చుట్ట పీల్చుకొంటూ చిర్నవ్వుతో కూర్చుండిపోయాడు. 'సిత్రమైన మదు సులు' అనుకుంటున్నాడు.

* * *

సాయంత్రం — నిస్సత్తువగా రాత్రిలోకి జారుతూంది. చలమయ్య, మెట్లమీద కూచుని నిశ్శబ్దంగా జరిగిపోతున్న చీకట్లలోకి చూస్తున్నాడు.

ఎప్పుడో వచ్చి, దీపం వెలిగించి వెళ్లే పూజారి ఆరోజున రాలేదు.

బాగా చీకటి పడింది. టీ తాగడానికి చలమయ్య లేవాడు.

'చెలమయ్యా — చెలమయ్యా' అంటూ ఫకీరు హడావుడిగా అక్కడికి వచ్చాడు.

'ఏం పకీరుబాబూ ఏటడావుడి? అయ్యాళ కొట్టు పెందలగడా — పొద్దో యిచ్చారేం?'

'ఏం లేదు చెలమయ్యా. ఈ వేళ పొద్దుట మా పెద్దమ్మాయి పెద్దమని షైంది. అంచాత...' అంటూ జేబు లోంచి ఒక పొట్లాం పైకి తీశాడు. ఐదు క్షణాలు ఎందుకో తటపటాయించాడు. 'ఇదిగో, నోరు తీపి చేసుకో' అంటూ పొట్లాం చలమయ్య చేతిలో వుంచాడు.

'నాకెందుకు బాబూ' అంటూ చిరు నవ్వుతో అందుకున్నాడు చలమయ్య.

'వస్తానురా ఇంకా చాలామందిని కలుసుకోవాలి. పొద్దుట్నించీ ఖాళీ లేదనుకో' అని ఫకీరు త్వరత్వరగా వెళ్లి పోయాడు.

ఒక నిముషం తరువాత — 'సిటో మొత్తపడికి', అనుకుంటూ చేతిలోవున్న పొట్లాం విప్పాడు చలమయ్య. అందులో నాలుగు కొబ్బరి వుండలున్నాయి. అలాంటి వస్తువు తిని ఎన్నో సంవత్సరాలు గడిచిన చలమయ్యకి నోరూరింది. మెట్లమీద కూచుని, కళ్లకద్దుకుని వాటిని తినే శాడు లోలోపల మెచ్చుకున్నాడు.

హోటల్లోకి వెళ్లి టీ తాగి వచ్చాడు చలమయ్య. మామూలుగా మెట్లమీద పడుకున్నాడు.

చల్లటిగాలి హాయిగా వీచుతూంది. దైవధ్యానం చేసుకుంటూ పడుకున్న చల మయ్యకి కొద్ది సేపటికి నిద్ర పట్టే సింది.

* * *

తెల్లవారింది. ఎనిమిది గంటలైంది.

తాతయ్యమూర్తి, వెల్లుల్లిపాయ, ఫకీరు పగ్గెరాలు కాక యింకా కొంత మంది గుడిమెట్లముందు గుమిగూడి వున్నారు. అందరి ముఖాల్లోనూ ఆశ్చర్యం, విచారం నిండివుంది.

'నిన్న సాయంత్రం నిక్షేపంలా వున్నాడు — ఇంతలోనే ఏమొచ్చిం దంటావ్? అంతేలే — వాడు చెప్పేదాకా ఫకీరూ' తాతయ్యమూర్తి గొంతులో విచారం పలికింది.

ఫకీరు మాట్లాడలేదు. చలమయ్య ముఖంలోకి విచిత్రంగా చూస్తున్నాడు.

అందరి కళ్లూ — ముడిచిపెట్టుకుని కదలిక లేకుండా మెట్లమీద పడుకున్న చలమయ్యమీద కదులుతున్నాయి. చీమ లుతో మాట్లాడుకుంటున్నాయి.

ఒక వ్యక్తి, చలమయ్య మొలలో ఉన్న డబ్బుతీసి తాతయ్యమూర్తి చేతికిచ్చాడు.

'ఇరవైరూపాయల ఇరవై పైసలు,' అందరి ఎదురుగా లెఖ్ఖపెట్టి అన్నాడు తాతయ్యమూర్తి.

సూర్యకాంతం, కన్నీళ్లు తుడుచు కుంటూ హోటల్లోకి వెళ్లిపోయింది.

* * *


చలమయ్యకి నా అనేవాళ్లెవరూ లేరు గనక అతని హఠాన్మరణంమీద ఏ పరి శోధనలూ జరగలేదు. మునిసిపాలిటీ బండి, అతని శవాన్ని మెట్లమీద లేకుండా చెయ్యగలిగింది.


తన దగ్గర చలమయ్య దాచుకున్న బియ్యం, అతని పేరుమీద బీదలందరికీ పంచిపెట్టింది సూర్యకాంతం.


'ప్చ్ — పాపం — చాలా మంచివాడు చెలమయ్య' అనుకుంటూ ఫకీరు నిట్టూరుస్తున్నాడు చలమయ్య మరణం వల్ల అతను చాలా కృంగిపోయాడు. గుడి మెట్లమీద చలమయ్య, కూచున్నట్లే అతనికి కనిపిస్తున్నాడు. విచిత్రమైన భీతి, అతని గుండెల్ని కదిలించి వేస్తూంది.


'ఫకీరుబాబూ — అగ్గిపెట్టో పారి య్యండి' చలమయ్య గొంతు వినిపించి, శూన్యంలోకి చూస్తున్న ఫకీరు ఇటు వైపు తిరిగాడు. అక్కడ ఎవ్వరూలేరు!

గుడిమెట్లు, రావిచెట్టు — ఆడే అరని కళ్లతో తిరిగిరాని చలమయ్యకోసం దీనంగ వెతుక్కుంటున్నాయి. ●




బాపు
సత్తెకాలపు
డాక్టరుగారూ! ఆ సూది ఇస్తార
కాస్త బొక్కా కుట్టుకొని
ఇచ్చేస్తాను!
నువ్వొట్టి దొంగ వెధవంట
అయ్యగారు నన్నొక కంట
నిన్ను కనిపెట్టమన్నారు!
నిశ్శబ్దం
ఎప్పుడైనా మనం నేల టిక్కట్టుకే
రావాలిరా - దర్జాగా రాజాలాగ
అందరికంటే ముందు కూర్చోవచ్చు
పోలీసాయన ఆపమంటున్నాడు!
పాపం ఆయనకూడా సైకిలు
ఎక్కుతాడేమో - ఆపి
వెనక ఎక్కించుకుందామా?


సత్తెయ్యాలు
Jayadev
"అబ్బ! యీకారులో ఇంత నూనె పోస్తున్నారేంటి?"
"మరి ముందు రెండు దీపాలూ - వెనక రెండు దీపాలూ వెలగద్దూ! అందుకని!!"
ఒరేయ్! పైకేరా! విమానాన్ని దగ్గర్లో చూడొచ్చు!!
"ఇదేం ఫ్యాక్టరీ గురూ?"
"చూడంగానే తెలియటల్లా? సిగరెట్లు ఫ్యాక్టరీ అయ్యుంటుంది!"
ఏందీ! చొక్కా ఒకటి అరవై రూపాయిలా? నీకేవన్నా మతి పోయిందా??
రెడీమేడ్ బట్ట
షాపు
TERENE



జరిగిన కథ

సుధాకర్‌కి మగపిల్లాడు బాబ్జీ, ఆడపిల్ల మున్నీ వున్నారు. భార్య పోయింది. ఆ స్థానంలో లలిత వచ్చింది. రెండో పెళ్లివాడు అనగానే ఆమె ఆదిలో అనేక రకాలుగా ఊహించుకుంది. కాని, పెళ్ళయ్యాక ఆ అపోహ అంతా తొలగిపోయింది. సుధాకర్ ఆమెని పువ్వుల్లో పెట్టుకుని పూజిస్తున్నాడు. జీవితం మధురంగా గడిచిపోతోంది. సుధాకర్ చెల్లెలు అరుణ చూడ్డానికని వాళ్లింటికి వచ్చింది. ఎంతయినా ఆడబిడ్డ కదా, ఆమె పేరు నిలబెట్టుకునే వెళ్లింది. పిల్లలిద్దరికీ తల్లి స్థానాన్ని పూర్తిగా నింపింది లలిత. సుధాకర్‌కి కావలసింది అదే. సుధాకర్ సంపాదన చాలకపోవడాన్ని గ్రహించి తనుకూడా ఉద్యోగంలో చేరింది లలిత. రానురాను ఇద్దరిలో మనస్పర్థలు ఎక్కువ కాసాగాయి లలిత అతన్ని విడిచిపెట్టి వెళ్లిపోక తప్పింది కాదు.

9

భోజనాలు అయ్యాక వంటిల్లు సర్ది వచ్చి లలిత ప్రక్కనే పడుకుంటూ 'ఊఁ. యింకా చెప్పు' అంది విమలాదేవి.

లలిత ఉలిక్కిపడింది. 'ఏం చెప్పను?' అంటూ.

విమలాదేవి నవ్వింది. 'పిచ్చి పిల్లా. పెళ్లి కాక పూర్వం ఎంత అమాయకంగా వున్నావో యిప్పుడూ అలాగే వున్నావు. నీ వాలకమే చెబుతోంది. సుధాకర్‌తో మనస్పర్థలు వచ్చి కోపంగా వచ్చావు. అవునా?' మృదువుగా అడిగింది.

లలిత మాట్లాడలేకపోయింది. మనసులో దాచుకున్న వేదనంతా విమలాదేవితో చెప్పుకోవాలనీ, ఆవిడ ఓదార్పుతో, ఆవిడ యిచ్చే సలహాతో తన జీవితాన్ని దిద్దుకోవాలనీ వచ్చింది. కానీ తీరా వచ్చాక స్వయంగా విమల అడుగుతున్నా ఏమీ చెప్పలేకపోతోంది.

'నా దగ్గర నీకేమీ దాపరికం వుండదని నాకు తెలుసు లలితా. చెప్పటానికి అభిమానపడతా వెందుకు? నీ విమలని కాదూ?' ఆప్యాయంగా గడ్డం పట్టుకుని ఎత్తి కళ్లల్లోకి చూసింది.

లలిత పెదవి కదపలేదు. కళ్లనుండి బొటా బొటా జారిపడ్డాయి, కన్నీటి బిందువులు. నిన్నటినుండీ బలవంతంగా నిగ్రహించుకుంటున్న లలిత ఆత్మీయురాలి సన్నిధిలో దుఃఖం ఆపుకోలేకపోయింది.

విమలాదేవి బాధగా చూసింది. కట్టలు తెంచుకుని ఏడుస్తున్న దుఃఖంతో శోకదేవతలా మారిపోయిన ప్రియ స్నేహితురాలిని నిస్సహాయంగా చూస్తూ దగ్గరికి తీసుకుంది.

'ఛా! ఏమిటిది లలితా? ఎందుకీ కన్నీళ్లు? ఏం జరిగిందో చెప్పు. ఊరుకో లలితా. అనవసరంగా అడిగి నిన్ను బాధపెట్టాను' ఒడిలో వాలిపోయిన లలిత తల నిమురుతూ బాధగా అంది.

కొద్దిసేపటికి తేరుకుంది లలిత. ఆడపడుచుల రాకపోకలు మొదలు తామిద్దరి మధ్యా అకారణంగా పెరిగిపోయిన దూరం, సుధాకర్ ప్రవర్తన అన్నీ దాచకుండా చెప్పింది.

'నీరజ నిన్న రాకుండా వుంటే జీవితంలో యింకా చాలా మోసపోయే దాన్ని. నా బ్రతుకు అంతా అన్యాయం అయిపోయింది విమలా. ఆయన నన్ను ఘోరంగా మోసం చేశారు. నాకు అనుమానంగానే వుంది. ఆ అనుమానాన్ని నిజం అనిపిస్తూ వాంతులయ్యాయి. నాకు మూడవనెల అని ప్రక్కింటి శారద మాటలు కూడా నిర్ధారణ చేశాయి. నా బాధలూ దిగులూ అన్నీ మరిచిపోయాను, తల్లిని కాబోతున్నాననే ఆనందంతో...' ఇంకా చెప్పలేకపోయింది.

వెక్కి వెక్కి ఏడుస్తున్న లలితని చూస్తూ ఆలోచనలో పడింది విమలాదేవి.

'బాబ్జీ పుట్టిన నెలలోనే ఆయన పిల్లలు పుట్టకుండా ఆపరేషను చేయించుకున్నారట. పార్వతి చనిపోతుందని ఆయన అనుకోలేదు. నిజమే. కుటుంబ నియంత్రణని నేనూ ఆమోదిస్తాను. కానీ...కానీ... నా జీవితం యిలా బ్రద్దలయ్యింది. ఎవర్ని నిందించను విమలాదేవీ? నా జీవితంలో ఈ వెలితి ఎలా తీరుతుంది? నా సవతి పిల్లలని నేను నా స్వంత బిడ్డలలా చూసుకున్నా భర్త నన్ను అవమానించారు. అయినా భరించాను. కానీ ఈ అన్యాయాన్ని నేనెలా సహించను? ఇంత ఘోరంగా మోసపోయి కూడా యింకా ఆయనతో నేనెలా కాపురం చేయను? ఈ రెండు నెలలుగా నాలో పెరిగిన ఆశలు కోరికలు సమూలంగా నాశనం చేసిందా వార్త. నీరజ చెప్పటానికి ఎంతో బాధపడింది. నీ ఆరోగ్యం దెబ్బ తిస్తున్నట్టుంది. డాక్టర్ దగ్గర కెళ్లు అంటే నా కర్థంకాలేదు. ఎవరుమాత్రం యిలా ఊహించ గలరు?

ఆవిడ కనుక చెప్పకపోతే నేనెంత అమాయకంగా ఆశలు పెంచుకునే దాన్ని? నా బాధ ఎవరికి చెప్పుకోవాలి విమలా?

'ముందే కనుక ఆపరేషను చేయించుకున్నానని ఆయన చెప్పి వుంటే అందుకు యిష్టమైతేనే వివాహం చేసుకునేదాన్ని. అప్పుడింత బాధ వుండేది కాదు. కనీసం ఈ సమయంలో అయినా ఆయన అనునయించి వుంటే నా బాధని పంచుకుని సానుభూతి చూపించివుంటే నా పరిస్థితి ఎలా వుండేదో! తప్పు చేసినా అది అంగీకరించటానికి అహం అడ్డు వస్తుంది తనకి. ఏ తప్పూ చేయని నేను ఎంత కాలం పడివుండను? ఏం చూసుకుని ఆ యింట్లో పడివుండను?' ఆవేశంగా అడిగింది లలిత.

లలిత కళ్లనుండి జారిపోతున్న ఆ కన్నీళ్ల ప్రవాహాన్ని చూస్తూ విలవిల లాడిపోయింది విమల. ఈ దేశంలో ఆడదాని కన్నీటి వెనుక కరిగిపోతున్న కథలెన్నో! ఆ కన్నీటి వెనుక ఎంతటి ఆవేదన దాగి వుందో? దెబ్బ తిన్న హృదయం ఏమీ చెయ్యలేని నిస్సహాయతతో రోదిస్తూ వుంటే ఆ కన్నీటికి విలువ యిచ్చేదెవరు?

యిద్దరి మధ్యా నిశ్శబ్దం గడ్డకట్టుకుపోయింది. ఎవరి ఆలోచనలలో వారు మునిగిపోయారు. చాలాసేపటికి తేరుకుని లేచి ఒక ఇన్‌లాండ్ కవరు పెన్ను తెచ్చి యిచ్చింది విమలాదేవి.

'టెలిగ్రాం రావటంవలన ముందు సెలవుపెట్టే వీలులేక అత్యవసరంగా బయలుదేరి రావలసి వచ్చిందని పదిరోజులు సెలవు గ్రాంటు చేయమనీ వ్రాయి. ఆ తరువాత అవసరమైతే జీతం పోతే పోయింది యింకా కొన్ని రోజులకి సెలవు పొడిగించవచ్చు.'

లలిత మౌనంగా పెన్ను అందుకుంది.

సాయంకాలం త్వరగా వంట చేసేసి స్కూలునుండి వచ్చిన పిల్లలని స్నానాలు చేయించి పాలు తాగించి ఆడుకోవటానికి బయటకి పంపి ప్రభాకర్‌కోసం కాఫీ ఫ్లాస్క్‌లో పోసి యింటికి తాళం వేసింది.

యింటి ముందు డాక్టర్ పేరు డిగ్రీ వున్న సైన్‌బోర్డు చూసేవరకూ లలితకి తెలియదు తాము బయలుదేరింది బజారుకి



కాదని?

'యిదేమిటి? యిక్కడికి తీసుకుని వచ్చారు?' అని గొణుగుతున్న లలిత పాలిపోయిన ముఖాన్ని జాలిగా చూసి మృదువుగా మందలించి వనువుగా లోపలికి దారితీసింది విమలాదేవి.

డాక్టర్ భారతి చిరునవ్వుతో పలకరించింది విమలని.

సుధాకర్ వేసెక్టమీ చేయించుకున్న విషయం చెప్పి లలిత ఆరోగ్యం గురించి చెప్పింది విమల. ఎక్కడికో వెళ్లే హడావుడిలో వున్న భారతి పరీక్ష చేయించుకోవటానికి మరోసారి రమ్మని చెబుతూనే

'రక్తం చాలా తక్కువగా వుంది. ఈ టానిక్కులు వాడండి. ప్రతి రోజూ గుడ్డూ పాలూ వాడాలి. బాగా విశ్రాంతి తీసుకోండి' అంటూ టానిక్కులు వ్రాసి యిచ్చింది.

ఆ రాత్రి పడుకోబోయే ముందు పాల గ్లాసు పట్టుకుని వచ్చింది విమలాదేవి. మొదట తెల్లబోయింది లలిత. ఆ ఆప్యాయతా అనురాగం చూసి లలిత కళ్లు చెమ్మగిల్లాయి. తనకేమవుతుందని యింత ఆదరిస్తోంది?

ఉదయం లలిత నిద్ర లేచేసరికి కోడిగుడ్డూ పాలు రెడీగా వున్నాయి. లలిత మొండిగా కూర్చుంది తీసుకోనని. విమలాదేవి మందలించి బ్రతిమాలి దాదాపు నోరు తెరిచినంత పని చేసి బలవంతంగా కోడిగుడ్డు తినిపించి పాలు తాగించింది. కనీసం కోడిగుడ్డు డబ్బు లివ్వటానికైనా లలిత దగ్గరేమీలేదూ. బొటాబొటీగా బస్ టికెట్‌కి రిక్షా చార్జీలకే సరిపోయింది.

వంట పనిలో సాయం కూడా చెయ్యనియ్యలేదు విమల. పిల్లలతో ఆడుకుంటూ వాళ్లని తయారుచేసి బడికి పంపింది లలిత. ప్రభాకర్ ఆఫీసుకి వెళ్లిపోగానే విమలాదేవి టిఫిన్ తీసుకుని తీరుబడిగా ఖబుర్లు చెబుతూ కూర్చుంది.

ఆ యిల్లు ఒక చిన్న స్వర్గలోకంలా కనపడింది లలితకి. ఆదర్శవంతమైన దాంపత్యం. అన్యోన్యతకి మారు పేరు వంటి అనురాగమూర్తులయిన దంపతులు. వారి ప్రేమకి చిహ్నాలు ఆరోగ్యంగా అందంగా వున్న పిల్లలిద్దరూ. ఒకరి కొకరు అర్థం చేసుకుంటూ పరస్పరం సహాయ సానుభూతు లందించుకుంటూ వర్ణాంతర వివాహాలకే ప్రేమ వివాహాలకే ఆదర్శవంతంగా నిలిచిన ఆ భార్యా భర్తలిద్దరినీ చూస్తూంటే లలిత మనస్సు తృప్తితో ఆనందంతో పొంగిపోయింది. మరుక్షణమే తన సంసారమూ భర్తా గుర్తురాగానే బాధతో మూలిగింది.

'వడ్డించిన విస్తరి వంటివి కొందరి జీవితాలు. మరికొందరు కష్టపడి తామే అన్నీ అమర్చుకుని వడ్డించుకుంటారు. నాలాటి దురదృష్టవంతులు స్వయంగా అన్నీ అమర్చుకున్నా అవి మధ్యలో ఏ గాలి దుమారానికో కొట్టుకుని పోతాయి.

'నా జీవితమే అంత విమలాదేవి. నేనెప్పుడు సుఖపడ్డాను? వివాహానికి పూర్వమూ నాకు శాంతీ సంతోషం లేకుండా చేసారు. పెళ్లి చేయాలని చదువుకునే రోజుల్లోనుండి ప్రయత్నం మొదలు పెట్టారు. వరకట్నాలు పోయలేక నా దురదృష్టానికి తిట్టేది అమ్మ. నా పెళ్లి కాలేదు అన్న దిగులుతో లేని దిగులుని తెచ్చిపెట్టేది నాకు. బయట పేరంటానికి వెళ్లాలంటే భయం. యింటికి బంధువులు వస్తే భయం. ఎక్కడ నాకు పెళ్లికాలేదని ఎత్తి చూపిస్తారో, సానుభూతి ప్రదర్శిస్తారో అని. బయట కాలం మారింది సంఘం మారింది అంటామె కాని మన వాళ్లల్లో వచ్చిన మార్పు ఎక్కడ విమలా? అమ్మ ప్రతి రోజూ చదివే పాఠంతో నాన్నగారికి మనశ్శాంతి వుండేది కాదు. వచ్చిన సంబంధం ప్రతిదీ కట్నంరేటు కుదరక తిరిగి పోతూవుంటే ఆయనకి విసుగూ చిరాకూ పెరిగిపోతూ వుండేవి. నేను యింటి దాన్ని అయ్యేరాత నాకు లేదేమో అన్న అమ్మ దిగులు నన్నెంతగా క్రుంగదీసిందంటే ఈ జన్మకి నాకు పెళ్లి అవుతుందా? అని లోలోపల వణికి పోయేదాన్ని. ఎవరో ఒకరు నన్ను భార్యగా స్వీకరిస్తే చాలు. ఆ యింట్లోనుండి వెళ్లిపోతే చాలు అనిపించేది ఆ రోజుల్లో.

'నాకు పెళ్లి అక్కర్లేదని ఎప్పుడో నాకు వచ్చిన వ్యక్తి మనస్ఫూర్తిగా నేను కావాలని అంగీకరించిన మనిషినే నేను వివాహం చేసుకుంటాను అని ధైర్యంగా ఎందుకు నిలబడలేక పోయాను అనిపిస్తుంది యిప్పుడు.

జీవితాంతం తోడునీడగా నిలబడవలసిన వ్యక్తిని ఎంచుకోవటంలో పెద్దవాళ్లు తొందరచేస్తే అనుభవించవలసిన మనిషి కూడా తొందరపడి ఎవరో ఒకరు ఖర్మ ఎలాగుందో అనుకోవటం అవివేకం కాదూ?

'చదువుకొని ఉద్యోగాలూ చేస్తూ మనం అనుభవిస్తున్న సుఖ సౌఖ్యాలేమిటి విమలా? ఎక్కడో మీవంటి అదృష్టవంతులకి భర్త సహకారం సహాయం లభిస్తున్నాయి కానీ ఎందరు భర్తలు ఉద్యోగినులయిన భార్యల కష్టసుఖాలని అర్థం చేసుకుంటున్నారు?'

లలిత ఆవేదనని ఆవేశాన్ని అర్థం చేసుకున్నట్టుగా నవ్వింది విమలాదేవి.

'భార్యని గౌరవించటం తనని తాను గౌరవించుకోవటమేనని చాలా మంది భర్తలకు తెలియదు లలితా. పరాయి వాళ్లముందు భార్యని చులకన చేస్తే అవతలవాళ్లు తనని కూడా చులకనగానే చూస్తారన్న విషయం ఆ భర్తలు అర్థం చేసుకోరు. కట్టుకున్న పెళ్లాం అంటే జీతం బత్తెంలేని పనిమనిషి జీవితాంతం తన అండ చూసుకొని బ్రతకవలసిన అబల అనే ఉద్దేశం మగవాడిలో పోనంత కాలం సంసారాలలో కలతలు తప్పవు. మగమహారాజు కొట్టినా తిట్టినా పడి వుండక తప్పదు, మరో బ్రతుకుతెరువు లేదు అనుకునే అమ్మమ్మలకాలం పోయిందని అందరూ గ్రహించాలి. భావదాస్యం పోతే కానీ మరోలా ఆలోచించలేరు. ఆలుమగలిద్దరూ మనస్సులు విప్పి మాట్లాడుకుని ఒకరి అభిప్రాయాలని మరొకరు గౌరవిస్తూ స్నేహపూరితంగా మసులుకుంటూ అధికారాలు హక్కుల ప్రసక్తి రాకుండావుంటే ఆ దాంపత్యం అందంగా ఆనందమయంగా ఆదర్శవంతంగా వుంటుంది. కానీ అటువంటి దంపతులు చాలా అరుదుగా కనిపిస్తారు. ప్రతి సంసారంలోనూ ఏవో కలతలు మన స్పర్థలు, అభిప్రాయ భేదాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి.

శుష్కిపల్ల నీరసమా ?



బిడ్డల వికాసములో లోటా ?



ఆకలి లేదా ?



ఆరోగ్య క్షీణతయా ?



—అయితే వింకోలా-12 ఎందుకు తీసుకోరు ?

...ఇదే మీ ఆనందమయమైన ఆరోగ్య జీవితానికి మార్గము

వింకోలా-12 అద్భుతమైనది. క్షణంలో ఎంత స్ఫూర్తినిస్తుందో!
మీరు శక్తివంతమైన అనుభూతిని పొందుతారు. మీరు.
జీవితమాధుర్యాన్ని చవిజూడ గోరుతారు. వింకోలా-12
ఆనందదాయకమైనదేగాక: మీ రక్తములోని ఎఱ్ఱకణములను వృద్ధించు
శక్తివంతమైన లోహ పదార్థమునూ సమకూర్చి, మీలో ఉత్తేజమును తిరిగి
ప్రసాదించును. విటమిన్ బి-12 ఆకలిని పెంచి, పటుత్వమును వృద్ధిచేయును
ఆరోగ్యక్షీణతను నిర్మూలించుటకు ప్రఖ్యాతి చెందిన జాతీయ ఔషధము
ద్రాక్షారిష్టతో పాటు ఆరోగ్యమును ప్రసాదించి, బలము,
పటుత్వము, పోషణమునకు కావలసిన ఖనిజ లవణములు, విటమినులు గలవు.



వింకోలా-12 సేవించి
ఆనందమయమైన ఆరోగ్యజీవితమును అనుభవించండి.

వింకోలా-12

రుచికరమైన విటమిను - ఖనిజపు టానిక్

షాండర్
ఫార్మస్యూటికల్స్
లిమిటెడ్, కలకత్తా

SHILPI-SPL. 1/68 TEL.

లలిత

'నీ దృష్టిలో నేను చాలా అదృష్టవంతురాలిని. కానీ నా అనుభవాలు వింటే నువ్వు ఆశ్చర్యపోతావేమో!' క్షణం ఆగి లలిత ముఖంలోకి పరిశీలనగా చూసి 'నేనో కథ చెబుతాను. వింటావా లలితా?' అని అడిగింది.

లలిత విస్మయంగా చూసింది.

'నాకు కూడా ఒక కథ వుందా అని ఆశ్చర్యపోతున్నావు కదూ! ముందు మా కుటుంబగాథ విను. ఈ విశాల ఆంధ్ర ప్రదేశ్‌లో ఎన్ని కుటుంబాలు కడుపు నిండా తింటానికి కూడా లేక పైకి పరువుగా బతకాలనే కోరికని చంపుకోలేక చావు బ్రతుకు కాని జీవితాలని ఎలా ఈడ్చుకుని వస్తున్నారో తెలుస్తుంది. ఆ సమస్యలముందు ఆ బాధలముందు మన సమస్యలు చిన్నవిగా కనిపిస్తాయి. కడుపు నిండని వాడికి నిండితే చాలని ఆశ పడతాడు. కడుపునిండితే పంచభక్ష్య పరమాన్నాలు కావాలనిపిస్తుంది. జీవనరీతే అంత !

'సమస్యలకి పరిష్కారం ఆలోచించాలి కానీ వాటిని సమస్యలగానే భూతద్దంలోనుండి చూస్తూ భయపడుతూ మతి పోగొట్టుకోకూడదు. నాకు జీవితం నేర్పిన పాఠం యిదే లలితా.'

* * *

'మా నాన్న ఒక చిన్న గుమాస్తా. ఆరుగురు పిల్లలం. మమ్మల్ని పెంచి పెళ్ళిళ్ళు చేయటం ఎలాగా అని మధన పడుతున్న నాన్న గుండెలమీద మరో పెద్ద బరువు వచ్చిపడింది. అయిదుగురు పిల్లలతో పసుపూ కుంకుమా కోల్పోయి దిగులూ దరిద్ర్యం వెంటపెట్టుకుని పుట్టింటికి చేరింది మా మేనత్త కాంతమ్మ.

'నాన్న సంపాదనతో పధ్నాలుగు పొట్టలు నిండాలి. అందులో దరిద్రుడికి ఆకలెక్కువ అనే సామెత వుంది. అది అక్షరాలా నిజం మా పాలిట. తినటానికే సరిపోయేది కాదు. యింకా పలకా బలపం కొని బడికి పంపటానికి మాస్టారుకి జీతం యివ్వటానికి తాహతులేక మా చదువుల గురించి పట్టించుకోవటం మానివేసారు నాన్న.

'ఎనిమిదవ క్లాసు చదువుతూ మానివేసిన మేనకోడలిని చదివిస్తే ఏదో ఒక ఉద్యోగం చేస్తూ నాలుగురాళ్ళు సంపాదిస్తూ తనకి తోడుగా వుంటుందన్న ఆశతో వున్న కొద్ది పొలమూ అమ్మి మా అందరిలోకీ పెద్దదయిన కనకాన్ని చదివించారు. స్కూలు ఫైనల్ పాసవ్వగానే హెల్త్ విజిటరు ట్రెయినింగ్‌కి పంపారు.

'ట్రెయినింగ్‌లో యిచ్చే స్టైయిఫండులో అయిదో పదో మిగిలించి యింటికి పంపేది కనకం. ఆ కొద్ది మొత్తమే కొండంత బలం యిచ్చేది నాన్నకి. అది కాస్త పూర్తికాగానే ఉద్యోగంచేస్తూ తన తోడబుట్టినవారి భారాన్ని తగ్గిస్తుందని నాన్న ఆశపడేవారు.

'ఉద్యోగంలో చేరేసరికి కనకం ప్రవర్తనలో చాలా మార్పు వచ్చింది. తన కష్టార్జితాన్ని తమ్ముళ్లూ చెల్లాయిలకోసం మేనమామ చేతుల్లో పోయటం చాలా బాధగా వుండేది. మంచి మంచి చీరలు కొనుక్కోవాలని తోటివాళ్ళలా సీతాకోకచిలకలా అలంకరించుకోవాలన్న కోరికలు ఎక్కువైపోయాయి. చావకుండా బ్రతకటంకోసమే ప్రాణాలని నిలుపుకోవటానికి కడుపుకి యింత తింటూ మిగిలినదంతా యింటికి పంపటం చాలా కష్టం అనిపించేదేమో నెలకి పదో పదిహేనో పంపేది.

'మేనకోడలు ఉద్యోగంలో చేరటమే ఆలస్యం తన కష్టాలన్నీ గట్టెక్కిపోతాయని కొండంత ఆశ పెట్టుకున్న నాన్న ఖంగారుపడుతూ కనకానికి ఉత్తరం వ్రాసారు. మగపిల్లలంతా చదువులేక ఎలా పాడైపోతున్నదీ, అమ్మ అనారోగ్యంతో బాధపడుతున్నా మందు యిప్పించలేక పడుతున్న బాధ, పిల్లల చిరిగినబట్టలు, అర్ధాకలితో అలసటిస్తున్న పెద్దపిల్లల మూగవేదన యివన్నీ చెప్పుకున్నారు కార్డు ముక్కలో. చెవిటివాడి ముందు శంఖం ఊదినరీతి అయ్యింది. ఎంత జాగ్రత్తగా ఖర్చుపెట్టినా అంతకంటే ఎక్కువ మిగల్చలేక పోతున్నాననీ అంత మాత్రం పంపటానికే ఎంతో యిబ్బంది పడవలసి వస్తోందని సమాధానం వచ్చింది.

ఆఫీసులో అందరి కాళ్ళా వట్టుకుని కనకాన్ని మా ఊరుకి బదిలీ చెయించాలని ప్రయత్నించారు నాన్న. అది సుతరామూ నచ్చలేదు కనకానికి. యింట్లోనే వుంటే జీతం అంతా తెచ్చి ఆయన చేతుల్లో పోయవలసి వస్తుంది. తన ఆటలు సాగవు. పచ్చడి మెతుకులు తింటూ బాధలూ దిగుళ్ళూ పంచుకుంటూ బ్రతకటానికి యిష్టపడలేదు. అందుకనే తనకి ట్రాన్స్ఫర్ అవసరంలేదని అప్లికేషన్ పెట్టుకుంది. ఆ సంగతి తెలియక అధికారుల చుట్టూ ఆఫీసు చుట్టూ కాళ్ళు అరిగేలా తిరుగుతున్న నాన్నకి అసలు ఉద్యోగస్తురాలే యిష్టపడనప్పుడు తాము చేయకలిగింది ఏమీ లేదని స్పష్టంగా చెప్పేశారు.

నాన్నకి కాళ్ళూ చేతులూ ఆడలేదు. తన పిల్లల సంగతికూడా ఆలోచించకుండా వున్న కొద్దిపాటి భూమికూడా అమ్మి చదివించారు కనకంమీద ఎంతో నమ్మకాన్నీ ఆశనీ పెట్టుకుని. ఆ డబ్బు కనకం చదువుకీ సంసారపు ఖర్చులకీ కరిగిపోయింది. మేనకోడలు సంపాదించి తన చెల్లెలు సంసారాన్ని ఆదుకుంటుందనీ, వీలయితే ఆపదలో తనకీ ఆసరాగా నిలుస్తుందనీ ఆశలన్నీ పెట్టుకుని చదివించారు.

కనకం ఎవరితోనో తిరుగుతుందని తెలిసింది. నాన్న అభిమానం విడిచిపెట్టి కనకం దగ్గరికి పరిగెత్తి బ్రతిమాలుకున్నారు. 'నీ కిష్టమైనవాడినే చేసుకో. ఏ కులం జాతి అయినా నేను అభ్యంతరం పెట్టే స్థితిలో లేను. రేపు నా కూతుళ్ళకీ నీ చెల్లాయిలకీ పెళ్ళిళ్ళు కావాలనే భయాన్నికూడా విడిచి పెడుతున్నాను. ముందు వాళ్ళ ప్రాణాలు పోకుండా వేళకి యింత తిండి పెట్టకలిగితే చాలు. నువ్వయినా బయట వాళ్ళెవరికో సహాయం చేయటం లేదమ్మా. నా పిల్లల కోసం ఒక్కకానీ ఖర్చు చేయమనికూడా అడగటంలేదు. నీ తల్లినీ నీ తోడబుట్టిన వాళ్ళనీ నువ్వు చూసుకో చాలు' అని అడిగారు.

'నలుగురు పిల్లలని అమ్మని నా సంపాదనతో పోషించలేను. యిన్ని ఏళ్ళుగా ఎలాగో నువ్వే తంటాలు పడ్డావుగా మామయ్యా యిప్పుడూ నువ్వే చూసుకో' అని నిష్కర్షగా చెబుతున్న కనకాన్ని రోషం కోపం అభిమానం ఏనాడో చచ్చిపోయి దారిద్ర్యంతో క్రుంగిపోతున్న నాన్న కన్నీళ్ళమధ్య చివరిసారి అడిగి చూసారు.

'పోనీ నీ జీతంలో సగం డబ్బయినా పంపించమ్మా. ఎలాగో నేను తంటాలు పడతాను' అని.


'సగం పంపటానికి నాకెంత వస్తుందని? నాకు వీలుకాదు మామయ్యా. నెలకి యిగవయ్యో పాతికో పంపకలనేమో.' యిష్టంలేనట్టు లేచిపోయిందిట కనకం.

తన రక్తాన్ని పంచుకుని పుట్టిన తోడబుట్టినవారికోసం సంపాదన వృధా అయిపోతుందని కనకంబాధపడుతుందని—కనీసం ఊహామాత్రంగానయినా తెలిసినా నాన్న అంతడబ్బు తగలేసి కనకంమీద అన్ని ఆశలు పెంచుకునేవారు కాదు. కన్న బిడ్డల భవిష్యత్తుని గురించి ఆలోచించలేక తోబుట్టువు సంసారాన్ని నడివీధిలో నిలబెట్టలేక మానసికంగా క్రుంగిపోతూ నెత్తిన గుడ్డ వేసుకుని వచ్చారు.

మా అన్నయ్య తిని తిరగటం తప్ప మరేమీ పట్టించుకోడు. పెద్ద తమ్ముడు రౌడీ వెధవ. చిన్నపిల్లలు బడిలో ఫీజులు కట్టలేక చదువూ సంధ్యాలేక పాడైపోయారు. పెళ్ళి కెదుగుతున్న ఆడపిల్లలు గుండెలమీద కుంపటిలా కూర్చున్నారు. ఎలా వదుల్చుకోగలనా అన్న దిగులు. ఈ సమస్యలతోనే ఉక్కిరిబిక్కిరి అవుతూంటే అమ్మ మంచం పట్టింది. అమ్మ అనారోగ్యానికి వేరే కారణాలులేవు. వేళకి సరియైన భోజనం కడుపునిండా వుంటే చాలు వేరే మందులూ టానిక్కులూ పళ్ళూ పళ్ళరసాలూ లేకుండానే కోలుకుంటుంది. రోజూ మూడుపూటలూ కాదు. ఒక్క పూటయినా బలమైన ఆహారం నాన్న పెట్టలేదు. ప్రాణాలు పోకుండా నిలబెట్టుకోవటానికి ఒకపూట ఎంగిలిపడి లేస్తూ యింటెడు చాకిరీ చేస్తూ సుఖం అంటే ఏమిటో ఎరుగకుండా యింతకాలంగా జీవితాన్ని ఈడ్చుకుని వచ్చింది. ఎన్నటికీ పరిష్కారం కాని సమస్యలు బ్రతుకులో తరగని దరిద్రం ఏమూలా ఏ ఆశా లేని పరిస్థితులు అమ్మని రోజా రోజూకీ క్రుంగదీసేవి. అమ్మని అలాగే వదిలివేస్తే ఆ కాస్త ప్రాణం ఎప్పుడో పోతుందన్న భయం నాన్నని మరింత క్రుంగదీసేది.

ఒక్కోసారి ఆలోచనలు మనిషిని పిచ్చివాడిని చేస్తాయి. బ్రతుకుమీద విరక్తి అసహ్యం కలిగినప్పుడు ఆత్మహత్య శరణ్యమవుతుంది. ఆ క్షణంలో చచ్చి సాధించేది ఏముంది? పరిస్థితులకి తలవంచక మనోధైర్యంతో బ్రతుకుని పండించుకోవాలన్న ఆలోచన నిరాశ నిస్పృహల మధ్య క్రుంగిపోతున్న వ్యక్తికి కలగదు.

ఆ రాత్రి అందరూ నిద్రపోతున్నారు. నాన్న నెమ్మదిగా లేచి అడుగులో అడుగు వేసుకుంటూ గుమ్మం వరకూ వచ్చారు.



చివరవారి అమ్మని చూడాలనిపించిరో దేమో వెనక్కి తిరిగారు. ఎముకలని మాత్రమే మిగుల్చుకుని కొన ఊపిరితో అస్థిపంజరంలా వున్న అమ్మని చూస్తే ఆవిడని ఎలాగయినా బ్రతికించుకోవాలన్న ఆరాటం తనని వెళ్ళనీయదేమో నన్న భయంతోకాబోలు ముందుకి అడుగువేయలేక పోయారు, సంకోచిస్తూ అరక్షణం పాటు నిలబడిపోయి నెమ్మదిగా తలుపు తెరిచారు. కిర్రుమంటూ తెరుచుకుంది. ఎవరో తరుముకుని వస్తున్నట్టు గబగబా అడుగులు వేస్తూ బయటికి వెళ్ళారు.

ఎంతకీ నిద్ర పట్టక కుటుంబపరిస్థితి ఎలా మెరుగు పడుతుందా అని ఆలోచిస్తున్న నేను నాన్న తడబాటుని గమనించి జరగబోయే దేటటో అర్థం చేసుకోగలిగాను. వెనుకే వెళ్ళి నెమ్మదిగా 'నాన్నా' అని పిలిచాను.

ఉలిక్కిపడి వెనక్కి తిరిగి నన్నుచూసి మరింత వేగంగా బయటికి వెళ్ళిపోయారు. భయంతో బాధతో వణికిపోయాను. గద్గదికంగా మారిన నా గొంతు దీనంగా పలికిందేమో, నాన్న మరొక అడుగు ముందుకు వేయలేక పోయారు. సంసార బంధాలని తెంచుకోలేక వాటిలో యిమడలేక కాబోలు అయోమయంగా చూస్తూ నిలబడిపోయారు.

'నువ్వెంత బాధ పడుతున్నావో నాకు తెలుసు నాన్నా. కానీ మాకీ ఆధారం కూడా లేకపోతే మేమేమై పోతాం? అమ్మని

బ్రతికించుకోలేవని భయపడుతున్నావే కానీ నువ్వు లేకపోతే ఆవిడెంత కుమిలిపోతుందో నీకు తెలియదా నాన్నా ? నెల రోజులకి పోవలసిన ప్రాణం రేపే పోయేది. అమ్మ కూడా లేకపోతే మేమంతా చెట్టుకి పుట్టకి ఒక రకంగా తిరగవలసి వస్తుంది మాకింత అన్యాయం చేస్తావా నాన్నా?' నాన్న చేతులు పట్టుకుని ఏడుస్తూ అడిగాను.

ఏమీ సమాధానం చెప్పలేక నిస్సహాయంగా చూస్తూ నిలబడిపోయారు నాన్న.


'కనకం అలా చేసిందనేగా నువ్వింత క్రుంగిపోతున్నావు? యిన్ని సంవత్సరాలుగ కనకం డబ్బు పంపిస్తేనే ఈ సంసారాన్ని పోషించావా ? ఒక్క ఆరు నెలలు ఎలాగో అలా వోపిక పడితే నాకూ ఉద్యోగం వస్తుంది. మా ప్రకాశం మేస్టారు నేను తప్పకుండా పాసవుతానని ధైర్యం చెబుతున్నారు. తెలిసినవాళ్ళెవరో వున్నారని, ఉద్యోగం యిప్పిస్తాననికూడా అన్నారు. తమ్ముడికి వాళ్ళ మెకానిక్ షాపులో పని యిప్పిస్తానంది మా స్నేహితురాలు. అప్పుడు నీ కింత కష్టం అనిపించదు నాన్నా. అమ్మకి మందు యిప్పిస్తాం. కాలం ఎప్పుడూ యిలాగే వుంటుందా? మనకీ మంచి రోజులు వస్తాయి. నువ్వు ధైర్యంగా వుంటే మా అందరికీ కొండంత అండ. మేనకోడలు అన్యాయంగా ప్రవర్తించిందని నువ్వు అన్యాయం చేస్తే యెలా నాన్నా?'

పదహారేళ్ళు నిండని నేను నడివయసు దాటుతున్న తనకి ధైర్యం చెబుతూ సమస్యలకి పరిష్కారాన్ని సూచిస్తూ బ్రతుకుమీద భావి జీవితంమీద ఆశలు కల్పిస్తున్నానని కాబోలు నా ముఖంలోకి చూస్తూ ఏదో గొణుక్కున్నారు.

ఆ స్థితిలో కూడా నన్ను చూసి నాన్న గర్వపడుతున్నారు సంతోషిస్తున్నారు అని గ్రహించాక నాకు భయం పోయింది. చెయ్యిపట్టుకుని నాన్నని మంచంమీద కూర్చోపెట్టి ఎప్పటినుండో నాలో సుడులు తిరుగుతున్న ఆలోచనలకి ఒక రూపం కల్పించి నాన్నతో చెప్పాను.

'నువ్వెన్నడూ యిలాంటి పని చెయ్యవద్దు నాన్నా. నామీద ఒట్టు. దేనికయినా టైమ్ రావాలి. అన్నీ అవే సర్దుకుంటాయి. అత్తయ్య కుడతానంటే ముందు డిపాజిటు కట్టి మిషను తెప్పించి పెడతానన్నారు ప్రక్కింటి పిన్నిగారు. వాయిదాల పద్ధతిమీద మిగతా డబ్బు కట్టుకోవచ్చు. యిందులో తప్పేముంది నాన్నా? కడుపులో కాళ్ళు పెట్టుకుని కూర్చునేకంటే కష్టపడి సంపాదించుకోవటంలో అభిమానపడవలసిన దేముంది ? అత్తయ్యతోపాటు అక్కా నేర్చుకుంటే సరి. నా పరీక్షలు అయ్యాక నేనూ కుట్టటం నేర్చుకుంటే యింకో మిషన్ కూడా కొనుక్కోవచ్చు. ఖాదీ భండార్ వాళ్ళు కాగితాలు యింటికి పంపిస్తారట. రాసిపెడితే డబ్బు ఇస్తారు. అక్క అక్షరాలు అందంగా వుంటాయని చెబితే మా మాస్టారు ఈ సంగతి చెప్పి ప్రయత్నిస్తానన్నారు. నువ్వేమీ దిగులు పడకు నాన్నా. పరిస్థితులు అవే చక్కబడతాయి. మనస్సు పాడుచేసుకోకుండా నువ్వు ధైర్యంగా వుంటే చాలు. ఈరోజుకి ఇంకేమీ ఆలోచించకుండా ప్రశాంతంగా నిద్రపో.' కాళ్ళు పిసుకుతూ నాన్నకి నిద్రపట్టేవరకూ దగ్గరే కూర్చున్నాను.

నేను చెప్పినంత తేలికగా సమస్యలు పరిష్కారం కాలేదు. నేనూ అక్కయ్యా అమ్మచెవిలో యిల్లు కట్టుకుని పోరగా



చివరికి అన్నయ్య ఏదో చిన్న షాప్‌లో గుమాస్తాగా కుదిరాడు. పరిస్థితులని అర్థం చేసుకుని యిప్పటికయినా ఒక దారిలో పడ్డాడని అందరం ఎంతో సంతోషించాం. ఒక నెలచేసి జీతం అందగానే అదికాక షాప్‌లో అందినంత పట్టుకుని పరారీ అయ్యాడు.

మెకానికల్ షాప్‌లో పని నేర్చుకోమని తమ్ముడిని పంపిస్తే కొద్దిరోజులు వెళ్ళి ఆ మోటు పనిచేయనంటూ వాడు ఎదురు తిరిగి మానివేశాడు.

అత్తయ్య కుట్టలేనని ఆపసోపాలు పడుతూ ఏ ప్రక్కింటికో వెళ్ళి ఖబుర్లు చెబుతూ కూర్చునేది. రాత్రీ పగలూ అక్కయ్య మిషన్‌తోపాటు తానూ ఒక మిషన్‌లా యింటిపని చూసుకుంటూ చుట్టు ప్రక్కలందరి బట్టలూ తీసుకుని కుడుతూ వుండేది.

యిచ్చే జీతానికి రెట్టింపుపని రక్తం పిండి వసూలు చేసుకునే ప్రయివేటు కంపెనీలో పగలంతా పనితో అలసిపోయి వచ్చేదాన్ని. గుడ్డిదీపం వెలుగులో పిల్లలందరినీ కూర్చో పెట్టుకుని పాఠాలు చెబుతూ అక్కయ్యకి కుట్టుపనిలో సాయం చేస్తూ అమ్మ అవసరాలని కనుక్కుంటూ వంటింట్లో గొణుక్కునే అత్తయ్యకి పని చేసిపెడుతూవున్న నన్నుచూసి నాన్న చాటుగా కళ్ళు వత్తుకునేవారు.

ఆర్థికంగా యిదివరకంతటి యిబ్బంది పడటం లేదు. కాస్త అప్పుడే కోలుకోబోతున్న సమయంలో కనకం చెల్లెలు ఎదురింట్లో చదువుతున్న కాలేజీ స్టూడెంట్‌తో లేచిపోయింది. అప్పటికే కనకం తమ్ముడు చిన్నచిన్న దొంగతనాలు చేస్తూ అందరినీ ఎదిరించి బెదిరించి తనకి కావలసినవి ఎత్తుకుని పోయేవాడు.

డబ్బు లేకపోయినా పరువుగా బ్రతికాను యిన్ని రోజులూ. వీధిలో వాళ్ళకి ముఖం ఎలా చూపించనని బాధ పడుతున్న నాన్నకి ధైర్యం చెప్పటంకంటే మేమిద్దరం బుద్ధిమంతులమని అందరిచేతా అనిపించుకుంటూ వుంటే తన కూతుళ్ళు యిలాంటి వారయి పోయారేమని శోకాలు పెడుతున్న అత్తయ్యని వోదార్చటం కష్టమయిపోయింది.

'ఎదిగిన పిల్ల. దాని ఈడువాళ్ళంతా కాపురాలు చేసుకుంటున్నారు. నా కూతుళ్ళకి పెళ్ళిళ్ళు చేసే గీత నాకుంటే నా పుట్టింటివాళ్ళు కలిగినవారే అయ్యేవారు. నా మొగుడు బ్రతికే వుండేవాడు' అని తన దురదృష్టాన్ని తలుచుకుంటూ నాన్న అసమర్థతని ఎత్తి చూపిస్తూ బాధ పడేది ఆవిడ.

(ఇంకా వుంది)

ధర్మపథం



స్త్రీ శక్తిస్వరూపిణి

బులుసు వేంకటరమణయ్య

స్త్రీలు ఆదిశక్తి అంశ కలవారని, ఆమెకువుండే శక్తిలో అణుమాత్రమైనా వారిలో సంక్రమించివుండగలదని పెద్దలు చెప్తారు. తగిన శక్తి వుండబట్టే మహిళలు గృహం తీర్చి దిద్దుకోవడంలోనూ, అతిథ్యభ్యాగతులకు మర్యాద చెయ్యడంలోనూ పురుషులకంటె ఎన్నోరెట్లు సామర్థ్యం చూపగలరు. పసిపిల్లలను ఒడిలోవుంచి వాళ్ళకు అక్షరజ్ఞానం కలిగించడంలో స్త్రీలు చూపే నేర్పూ, ఓరిమి పురుషులు చూపలేరు. వారు ఆదిశక్తి అంశకలవారనడంవల్ల భయంకర స్వరూప, స్వభావాలుకలవారని అనుకోకూడదు. ఆమెకువుండే సామర్థ్యం వీరికి ఉన్నదనే గ్రహించాలి.

స్త్రీలలో ఆదిశక్తి అంశ వున్నదన్నందుకు ఒక గాథను కూడా చెప్పడం కద్దు.

* * *

ఆదిశక్తియే సృష్టి అంతటికీ కారణభూతురాలు. ఆమెయే మొట్టమొదట అవతరించింది. త్రిమూర్తులయిన బ్రహ్మ విష్ణుమహేశ్వరులను సృజించినది ఆమెయే!

పురుషుల సృష్టియేమో జరిగింది. తర్వాత జీవసృష్టికి స్త్రీపురుష సంయోగం అవసరం. అప్పటికి స్త్రీ సృష్టియేమీ జరగలేదు.

శక్తిదేవత ఈ విషయం గమనించి తన్ను వివాహం చేసుకోవాలని బ్రహ్మను కోరింది. 'నన్ను సృజించినదానవు నీవు; నీవు నాకు తల్లివి. నిన్నెలా వివాహమాడడం?' అని తిరస్కరించాడాయన.

తర్వాత విష్ణువువద్దకు వెళ్ళి అదేవిధంగా కోరింది. అతడు కూడా బ్రహ్మమాదిరిగానే చెప్పి తిరస్కరించాడు. ఇక మిగిలినవాడు మహేశ్వరుడు. శక్తి అతనివద్దకు వెళ్ళి వెనుకటి మాదిరిగానే కోరింది.

మహేశ్వరుడు కొంచెం ఆలోచించాడు. తాను కూడా బ్రహ్మవిష్ణువులవలెనే చెప్పి తిరస్కరిస్తే సృజనకార్యం స్తంభించిపోతుంది. తల్లివంటి శక్తిని వివాహమాడడం ఎంతమాత్రం తగదు. ఆయన బాగా యోచించి 'నిన్ను పెండ్లాడేవాడు నీకంటె కొంత అధికుడై వుండాలిగదా! నీవే నాకంటే అధికురాలవై ఉన్నావు. నాకు రెండేసి కళ్ళువుంటే నీకు మూడు కన్నులున్నాయి గదా!' అన్నాడు. నిజమే! అప్పట్లో శక్తికే మూడు కన్నులుండేవి లెండి!


వెంటనే శక్తి తన ఫాలనేత్రాన్ని పరమేశ్వరుడికి ఇచ్చివేసింది. అది యెప్పుడూ మూసుకునే వుంటుంది. తెరిస్తే ఎదుట కనబడేదంతా భస్మమైపోతుంది. శక్తివల్ల గ్రహించిన ఆ మూడవ కంటిని అతడు తెరచాడు ఇకనేముంది? ఎదుటనున్న శక్తి భస్మమైపోయింది.

ఇలా జరుగుతుందని మహేశ్వరుడికీ తెలుసు.

అతడు ఆ భస్మాన్ని నాలుగు భాగాలు చేశాడు. ఒక భాగంనుంచి సరస్వతి, మరో భాగంనుంచి లక్ష్మీదేవి, ఇంకొక భాగంనుంచి పార్వతి ఉద్భవించారు. ఆ ముగ్గురినీ త్రిమూర్తులు ముగ్గురూ వరుసగా గృహిణులుగా స్వీకరించారు. శివుడు నాల్గవ భాగమైన భస్మాన్ని లోకమంతటా చల్లివేశాడు ఆ భస్మం మూలంగానే మహిళాలోకం ఉద్భవించినది.

ఈ కారణంవల్లనే వనితలు శక్తిస్వరూపిణులని అంటారు.

ఆదిశక్తికి వుండే శక్తిసామర్థ్యాలూ, ఇతరములైన విశిష్ట గుణాలూ కూడా వారికి సంక్రమించాయి. ●





విక్స్ వేపొరబ్ జలుబు భారాన్ని వెంటనే తొలగిస్తుంది. ముక్కుదిబ్బడ పోగొడుతుంది. తేలిగ్గా ఊపిరి తీసుకోనిస్తుంది. పాపహాయిగా, చక్కగా నిద్రపోతుంది.

విక్స్ వేపొరబ్ లో వున్న ఓ గొప్పగుణం: జలుబు బాధలు కలిగే ముక్కు, గొంతు, గుండె, వీపుల మీద రాయడంతో ముక్కుదిబ్బడ ఎంత తొందరగా పోయి, జలుబు బాధ తగ్గి పాప ఎంత హాయిగా వుంటుందో మీ అంతట మీరే చూడగలరు. విక్స్ వేపొరబ్ ప్రత్యేకత ఏమంటే జలుబు బాధలు తీర్చడానికి అది రెండు విధాల పనిచేస్తుంది।


బయట-చర్మం మీద


లోపల-ఊపిరి ద్వారా


1. బయట-చర్మం మీద: విక్స్ వేపొరబ్ వెచ్చదనం జలుబు వల్ల కలిగే వంటి నొప్పుల్ని తగ్గిస్తుంది. హాయినిస్తుంది.

2. లోపల-ఊపిరి ద్వారా: విక్స్ వేపొరబ్ మందుఆవిరిగా మారుతుంది. ఊపిరి పీల్చినప్పుడల్లా ఈ మందుఆవిరి వంట్లో ప్రవేశించి, ముక్కుదిబ్బడను పోగొడుతుంది. గొంతు నొప్పిని, గుండెల్లో బరువుని తగ్గిస్తుంది. ఈ విధంగా మీ జలుబు భారాన్ని మాయంచేస్తుంది.

ప్రత్యేక గమనిక




బాగా గుణం కనబడ్డానికి ముక్కు మీద, గొంతు దగ్గర విక్స్ వేపొరబ్ రాయండి. గుండెమీద, వీపు మీద విక్స్ వేపొరబ్ బాగా రుద్దండి. జలుబు భారం పూర్తిగా తీరేవరకు విక్స్ వేపొరబ్ వాడండి.



5161C

విక్స్ వేపొరబ్-జలుబుబాధలకి ఆధునిక ఔషధం



నడలేని దేవుడు

సి.యస్.రావ్

గోపాలరావు పాతికేళ్ళ తరువాత తిరిగి తన స్వగ్రామానికి వస్తున్నాడు. రైలుదిగి, బేగ్ భుజాన వేసుకొని నడక ప్రారంభించాడు. ఒక మైలు నడవాలి. పంటకాలువ గట్టునే గోపాలరావు నడుస్తున్నాడు. ఊరి పరిసరాలు చాలా మారిపోయాయి. దారిలో చాలామంది ఎదురౌతున్నారు. ఎవరూ తనని గుర్తుపట్టటం లేదు. నిజానికి ఎదురైనవాళ్ళు ఎవరో, తనకీ గుర్తు లేదు.

నీరెండలవేళ. గాలి చల్లగా వీస్తోంది. పక్షులు గూళ్ళకి చేరుకుంటున్నాయి. గోపాలరావు ఊరుకి దగ్గరౌతున్నాడు. ఊరు చివర ఉన్న వేణుగోపాలస్వామి ఆలయం అల్లంత దూరాన కనపడుతోంది. ఊళ్ళోకి ఎవరు వెళ్ళాలన్నా ఆలయం ముందునుంచే వెళ్ళాలి. గోపాలరావు ఆలయాన్ని సమీపించాడు. తల ఎత్తి ఆలయ శిఖరాన్ని పరిశీలనగా చూస్తూ, చూపులను క్రిందికి సారించాడు. ఆలయం రంగు మాసింది—నల్లగా వుంది—అక్కడక్కడ చిన్న చిన్న గడ్డి మొక్కలు, నాచుమొక్కలు పెరిగాయి.

తన తండ్రి విశ్వనాథంగారు కన్నుమూయగానే, గోపాలరావు తనయిరవయ్యోయేటే ఆ ఊరు వదలి వెళ్ళిపోయాడు. పువ్వులమ్మిన చోటే కట్టెలమ్మడం యిష్టంలేక, బ్రతుకు తెరువుకోసం అప్పట్లో అలాచేయక తప్పలేదు గోపాలరావుకి. అదృష్టం కలిసొచ్చి, బాగుపడి తిరిగి తను పుట్టిన ఊరుకి తిరిగి వస్తున్నాడు. కాలం మారింది. కాలంతోబాటు మనిషి—మనిషి వ్యూహాలు, భావాలు కూడ మారాయి. ఆలయం కూడా చాలా మారిపోయింది. ఇదివరకటి వైభవం, కళ, యిప్పుడు కనపడటం లేదు.

గోపాలరావు ఆలయ ద్వారాన్ని సమీపించగానే, అనుకోకుండా నిలబడిపోయాడు. ఒక్కసారి లోపలికి తొంగి చూసాడు. ఒక్కడుగు ముందుకువేసి ఆలయ ప్రాంగణ ద్వారాన్ని దాటాడు.

'రండి బాబు లోపలికి.' అన్నాడు మండపంలో స్తంభానికి ఆనుకొని కూర్చున్న ఓ వృద్ధుడు.

గోపాలరావు అతన్ని సమీపించాడు — పరిశీలనగా చూశాడు. ఆ వృద్ధుని గడ్డం బాగా బిరుసెక్కి తెల్లగా జనపనారలా వుంది. జుట్టూ, గడ్డం కలిసిపోయాయి.

ముఖం సరిగ్గా ఆ చీకట్లో కనపడ్డం లేదు. అతని కళ్ళు మాత్రం, నూతిలోని నీళ్ళలా ఎక్కడో మెరుస్తున్నాయి. పండుటాకులా ఉన్నాడు మనిషి.

'ఎవరు బాబు మీరు?' అన్నాడా వృద్ధుడు నిశ్శబ్దాన్ని చీలుస్తూ. ఆ ప్రశ్నలో ఎంతో సౌమ్యత, ప్రశాంతత తొణికిసలాడాయి. సమాధానం చెప్పి వెళ్ళవలసినంత సుముఖంగా వుంది అతని స్వరం.

'నేను విశ్వనాథంగారబ్బాయిని — గోపాలరావుని తాతా' అన్నాడు గోపాలరావు.

'గోపాలం బాబా! — చాలా కాలానికి కనిపించావు బాబు. ఇంక నిన్ను చూస్తానో, — చూడకుండానే కన్ను మూస్తానో—అనుకున్నాను.—యిలా దగ్గరకి రా బాబూ' అంటూ గోపాలరావుని దగ్గరకి తీసుకుని, వళ్ళంతా ఎంతో ఆప్యాయంగా నిమిరాడు.

గోపాలరావు మనసు పాతికేళ్ళ వెనక్కి పరుగెత్తింది. తన తండ్రి ఈ ఆలయాన్ని కట్టించారని ప్రజలు చెప్పుకోవటం—దీని నిర్మాణమంతా 'రామబ్రహ్మం' అనే ఒక గొప్ప శిల్పి చేతిమీదుగా జరిగిందని అందరూ అనుకోవడం గోపాలరావుకి జ్ఞాపకమొచ్చాయి. తనకి ఊహ వచ్చేనకూడా, తరచు రామబ్రహ్మం, నాన్నగారితో తిరగడం,— ఆలయం గురించి, వుత్సవాల గురించి మాట్లాడుకోవడం—అంతా ఒకదాని తరువాత ఒకటి జ్ఞాపకమొచ్చాయి గోపాలానికి.

'అయితే యితను రామబ్రహ్మమే అయివుండాలి. సందేహం లేదు. యితను రామబ్రహ్మమే!' అని నిశ్చయించుకున్నాడు. పరిశీలనగా చూశాడు. [illegible]

'నువ్వు రామబ్రహ్మానివే కదూ తాతా?' అన్నాడు గోపాలరావు.

'అవును బాబు. నేను నిన్ను గుర్తుపట్టలేకపోయినా, నువ్వు నన్ను గుర్తుపట్టావు — రా బాబు! స్వామిని చూద్దువుగాని' అని గోపాలరావుని గర్భగుడిలోకి తీసుకువెళ్ళాడు రామబ్రహ్మం. పూజారికి గోపాలరావుని చూపించి 'మన విశ్వనాథం బాబుగారి అబ్బాయి—గోపాలం బాబు' అన్నాడు.

పూజారి అగ్గగ్గలాడుతూ, తీర్థప్రసాదాలిచ్చి, 'మీరు తిరిగి యిన్నాళ్ళకి ఊళ్ళోకి రావడం—స్వామి దర్శనానికి రావడం—నాకు చాలా ఆనందంగా వుంది బాబు. ఆ మహానుభావులు ఈ ఆలయాన్ని కట్టించారు. యిప్పుడు దీని విషయం పట్టించుకొనేవాళ్ళే లేరు బాబు' అంటూ పూజారి ఏదో చెప్పుకుపోతున్నాడు.

'బాబు రేపు వెళ్ళిపోతాడుట. యింకా యింటికైనా వెళ్ళలేదు. చాలాకాలం తరువాత వచ్చాడా—యిల్లు శుభ్రం చేయించుకోవలసి వుంటుంది' అంటూ గోపాలరావుని ముందుకు నడిపించాడు తాత.

'ప్రదక్షిణం చేసుకుని వెళ్ళు బాబు' అని చెప్పి గోపాలరావు భుజాన్ని ఆసరా చేసుకుని తాను కూడ నడచాడు రామబ్రహ్మం.

ఆలయానికి ఆగ్నేయ మూలకి వచ్చాక 'చూశావా బాబు! ఈ మూల కూలిపోయింది. ఎప్పుడో నాకు పాతికేళ్ళ వయస్సప్పుడు—అంటే—అరవై అయిదేళ్ళ క్రితం కట్టిన గుడి. దీనికీ నాలాగే వయస్సు మళ్ళుతోంది' అంటూ గోపాలరావుకి ఆలయాన్ని చూపించాడు రామబ్రహ్మం.

'త్వరలోనే బాగుచేయిద్దాం తాతా?' అన్నాడు గోపాలరావు. కూలిపోయిన భాగాన్ని పరిశీలనగా చూస్తూ.

'సంతోషం బాబు. పద—నేనూ నీతో వస్తాను. ఒక్కడినీ చాలా యేళ్ళ తరువాత యింటికి వెడుతున్నావు. యెంత బూజులు పడ్డాయో పాపం!' అని ఓ మూలనున్న కర్ర తీసుకున్నాడు రామబ్రహ్మం.

'వద్దులే తాతా! నువ్వు నడవలేవు. కూర్చో! సాయంకాలం నేను మళ్ళీ వస్తాను. వచ్చి యింటికి తీసుకుపోతాను' అని, గోపాలరావు యింటిముఖం పట్టాడు.

పుట్టిన ఊరుమీద మమకారం గోపాలరావుని ఆ ఊరు తీసుకువచ్చింది. గోపాలరావు చాలాకాలం తరువాత, తాను పుట్టి, పెరిగిన యింటిని కళ్ళ ముందు చూడగానే—ఎంతోకాలం ఎడబాటు అనుభవించి, తిరిగి తల్లిని కలుసుకున్న పసివాడిలా అయిపోయాడు. కళ్ళు చెమ్మగిల్లాయి. మనసులో ఏదో తెలియని అనుభూతి రేగింది. మాటలకందని అనుభూతి అది.

అవి పెద్ద పెంకుటిళ్ళు. తాళం తీస్తూ వుంటే చుట్టుప్రక్కల వాళ్ళు చేరారు. విశ్వనాథంగారి అబ్బాయి వచ్చాడని ఊరంతా యిట్టే పాకిపోయింది. జనం వస్తున్నారు. విశ్వనాథంగారిమీద భక్తి మానంకొద్దీ వచ్చేవాళ్ళు కొందరు, ఆయన మీదున్న గౌరవం కొద్దీ వచ్చేవాళ్ళు కొందరు, యిల్లు అమ్ముకుపోవడానికి వచ్చేడేమో తెలుసుకుందామని వచ్చేవాళ్ళు కొందరు—రకరకాల మనుషులతో, రకరకాల జనం వచ్చారు. మునసబు, కరణం కూడ వచ్చారు. గోపాలరావుని పలకరించారు.

పాతికేళ్ళ తరువాత తాళం తీయడంతో యిల్లంతా దుమ్ముపట్టి వుంది. యిద్దరు పనిమనుష్ని పిలిపించి యిల్లంతా శుభ్రం చేయించారు మునసబు కరణాలిద్దరూ దగ్గరుండి. కరణం గారు, గోపాలరావుని భోజనానికి రమ్మని, దగ్గరుండి తీసుకెళ్ళారు.

గోపాలరావు తల వంచుకొని భోజనం చేస్తున్నాడు. కొంతసేపు కరణంగారు, గోపాలరావు అంతగా మాట్లాడుకోలేదు. ఆకలి బాగా తగ్గిన తరువాత, 'యిప్పుడు పట్నంలో నువ్వు చేసే పనేమిటయ్యా?' అన్నాడు కరణంగారు మామూలు ధోరణిలో.

'ముఖ్యంగా చెప్పుకోవలసింది యినుప వ్యాపారమే అనుకోండి. ఈ మధ్యనే ఒక సినిమాహాలు అయిదేళ్ళకు అద్దెకు తీసుకున్నాను.' అన్నాడు గోపాలరావు.

'అయితే నువ్వు యిక్కడ వుండడం కుదరదన్నమాట?'

'ఇక్కడ వుందామనే వచ్చాను. పిల్లల్ని త్వరలోనే తీసుకురావాలి.'

'మరక్కడి వ్యాపారం?'

'పెద్దబ్బాయి చూసుకుంటాడు!'

'అంటే కొడుకున్నాడన్నమాట. యింకేం?'

'ఏమో, ఆ వేణుగోపాలస్వామి దయవల్ల,' అన్నాడు గోపాలరావు.

ఏదో కరణంగారి వ్యూహానికి అడ్డం తిరిగింది. గోపాలరావు ఊరు వదిలిపోతాడేమో, ఆ యిల్లు తను కొనుక్కోవచ్చునని అనుకొన్నాడు. అందుకనే పిల్చి

నీడ లేని దేవుడు

'గుప్పెట దాటి పోనీయడం మంచిది కాదని,' అతన్ని భోజనానికికూడ పిలిచాడు కరణంగారు. ఇంక యిప్పుడతనితో అంత అవసరం యేం కనిపించ లేదు కరణంగారికి. అందుకే 'మరి పిల్లలు వచ్చే దాకా నీ భోజనం సంగతీ...' అని యింకా యేదో చెప్పబోయాడు కరణంగారు.

'ఫరవాలేదండి నేను వండుకుంటాను' అన్నాడు గోపాలరావు.

'ఎందుకయ్యా, నేను వంట మనిషిని పంపుతానులే?' అన్నాడు కరణంగారు మనసులో ఈ అనవసరపు బెడద తప్పిందనుకుంటూ.

గోపాలరావు యింటికి వచ్చి, వళ్లంతా బడలికగా వుండడంచేత పెందరాళే పడుకు వాల్చాడు. 'తాను రాగానే చుట్టుపక్కల జనం అంతా రావడం,—మునసబుగారు, కరణంగారు కూడ రావడం—వాళ్లంతా దగ్గరుండి యిల్లు శుభ్రం చేయించడం — కరణంగారు స్వయంగా దగ్గరుండి యింటికి భోజనానికి తీసుకెళ్లడం—యిదంతా గోపాలరావుకి చాలా సంతోషంగా వుంది. నిజానికి తనని వాళ్లెవరూ అంతగా ఎరుగరు. తాను విశ్వనాథంగారి కొడుకుగానే వాళ్లకి పరిచయం. అందుకే తనంటే వాళ్లకంత అభిమానం, ఆదరణం. వాళ్లంతా ఎంత మంచివాళ్లో' అనుకున్నాడు గోపాలరావు మనుషుల మనసులు అర్థంగాక. 'నీ తరువాత నీ కొడుకొస్తే, యిలా ఆదరిస్తారా వీళ్లంతా' అంది అతని మనసు.

'నేనేం ఘనకార్యాలు చేశానని? నాన్నగారు వాళ్ల హృదయాల్లో అంతగా పాతుకోపోయారు గాబట్టి నన్ను వీళ్లంతా యింతగా ఆదరించారు' అని సమాధానం చెప్పుకొని తండ్రిని తలుచుకొని నిద్రపోయాడు గోపాలరావు.

మరునాటి సాయంత్రం గోపాలరావు ఆలయానికి వచ్చాడు. అతని రాక కోసం అప్పటికే, రామబ్రహ్మం వేయికళ్లతో ఎదురు చూస్తున్నాడు. గోపాలరావు రాగానే, ఒక్కక్షణం పరిశీలనగా చూశాడు రామబ్రహ్మం.

'ఏమిటి తాతా? అలా చూస్తున్నావ్'? అన్నాడు గోపాలరావు.

'ఏం లేదు బాబు నిన్ను చూస్తూవుంటే—విశ్వనాథం బాబుని చూస్తూ వున్నట్టే వుంది?'

'అదంతా నాన్నగారిమీద నీకున్న అభిమానం తాత.'

'నిజమే బాబు. మా తనువులు పోయినా తరగని అభిమానం మాది. నన్ను వదిలి, ఆయన ముందుగా వెళ్లిపోయాడు. అసమర్థుడైన నాకు— ఈ స్వామిని అప్పగించాడు' అని వేణుగోపాలస్వామిని చూపించాడు రామబ్రహ్మం.

యిద్దరూ మండపంలో కూర్చున్నారు. గోపాలరావు చుట్టూ పరిశీలనగా చూశాడు. ఓ మూలగా తెల్లగన్నేరు చెట్టు విరగబూసింది. కొన్ని పూలు కింద రాలి పడి నక్షత్రాల్లా మెరుస్తున్నాయి. ఈశాన్య మూల గిలకబావి వుంది. స్వామి దర్శనానికి వచ్చినవాళ్లు అక్కడ కాళ్లు కడుక్కొని, ఆలయంలోకి వెడతారు. మరో పక్క పెద్ద వృక్షంలా పెరిగిపోయిన మందారమొక్క—వో మూలగా సన్నజాజి పందిరి, నూతి చుట్టూ అరటిచెట్లు,—అక్కడక్కడ నీల గోరింట మొక్కలు, కనకాంబర మొక్కలు — పక్కగా ఓ దానిమ్మచెట్టు—బాగా ఎత్తుగా పెరిగిన ఆరు కొబ్బరి చెట్లు, ఓ పెద్ద మల్లె పందిర—అంతా ఓ చిన్న వుద్యానవనంలా అనిపించింది గోపాలరావుకి. ఎంతో చూడ ముచ్చటగా వుంది. గాలిలో సువాసనలు తేలుతున్నాయి. అప్పుడప్పుడు స్వామి దర్శనానికి వచ్చిన భక్తులు ఆలయంలో గంటని మోగిస్తున్నారు. ఆ ప్రశాంత, నిశ్శబ్ద వాతావరణం గోపాలరావుకి ఎంతగానో నచ్చింది. ఎవరికైనా ఆ వాతావరణం ఆహ్లాదంగానే వుంటుంది గోపాలరావు తన్ను తాను మరచిపోయి ఆ అందాన్నంతా చూస్తూ వుండిపోయాడు.

'ఏమిటి బాబు అలా చూస్తున్నావు?' అన్నాడు రామబ్రహ్మం.

'ఈ తోట— ఈ వాతావరణం చూడు తాత! ఎంత అందంగా వుందో యిక్కడ కూర్చుంటే మనిషి అన్ని బాధలూ మరచిపోతాడు' అన్నాడు గోపాలం.


'నిన్న నువ్వు వచ్చేదాకా—యిలా అందం ఆ ప్పే కాలం వుంటుందన్న నమ్మకం నాకు లేదు బాబు?

'ఏదేమిటి తాత?'

'ఏముంది బాబు! మనిషిలో అహం, ద్వేషం బాగా పెరిగిపోయాయి యీనాటి రోజుల్లో. మంచి చెడ్డా, ఆలోచించె శక్తి మనిషిలో నశించిపోయింది బాబు.'

'అసలు ఏమైంది తాత?' అన్నాడు గోపాలరావు, రామబ్రహ్మం మనసును ఎవరో బాగా నొప్పించారని గ్రహించి.

'మొన్న మునసబుగారి ఆవు వచ్చి, పూల మొక్కలు పాడుచేసింది. ఆవుని గట్టిగా కట్టించండని కబురు చేశాను. ఆ మాటమీద ఆయన నాకో కబురుపెట్టి, 'అనవసరపు విషయాల్లో జోక్యం కలిగించుకుంటె ఆ ఉన్న నీడ కూడా వుండదు. జాగ్రత్త. ఆలయం నీ సొత్తేం కాదు' అని నన్ను మందలించారు. ఆ



'నన్ను కాలేజీ క్రికెట్ జట్టుకు కేప్టెన్‌గా ఎంచుకొన్నారు!'



కాని, కొన్ని నెలలకు ముందు నాకు ఎల్లప్పుడూ నీరసంగా వుండేది. అందువలన నన్ను క్రికెట్ జట్టులో చేర్చుకోలేదు. ఒక డాక్టర్ని చూచాను.

డాక్టరు ఇలా అన్నారు: "నీకు చదువుకు, ఆటకు కావలసిన అదనపు శక్తి కోసం రోజూ హార్లిక్స్ త్రాగు."



హార్లిక్స్ అద్భుతంగా పనిచేసింది. నా ఓపిక, ఉత్సాహములను చూచి నన్ను క్రికెట్ జట్టుకు కేప్టెన్‌గా ఎంచుకొన్నారు!



హార్లిక్స్ సహాయముతో ప్రగతి చెందాను!

చురుకుగా వుండె యువతి యువకులకు వాళ్లు వినియోగ పరిచే శక్తిని యిచ్చుటలో హార్లిక్స్ సహాయపడుతుంది. హార్లిక్స్ నీరసత్వాన్ని పోగొట్టి మిమ్మలిని మంచి ఆరోగ్యముతో వుంచుతుంది. చిన్న వారికీ పెద్ద వారికీ హార్లిక్స్ శ్రేష్ఠమైన ఆహారము. రోజూ హార్లిక్స్ త్రాగండి!

హార్లిక్స్

అదనపు శక్తిని కలిగించును!

పూర్తి మీగడ గల పాలతో గోధుమ పిండి మరియు మాల్టెడ్ బార్లీల పోషకవంతమైన సారములు చేర్చి తయారు చేయబడినది.

HL 7447

రచయితలకు మనవి

కథలు, వ్యాసాలు

ప్రచురణకి స్వీకరించబడని తమ వ్రాత ప్రతులని తిప్పిపంపగోరే రచయితలు వ్రాత ప్రతులతోబాటే తగుమాత్రం తపాలాబిళ్లలు అతికించిన స్వంత చిరునామాకల కవరు కూడా పంపాలి. స్టాంపులు మాత్రం పంప రాదు. స్టాంపులు మాత్రం పంపించినట్లు యితే వ్రాతప్రతులు తిప్పిపంపబడవు. వ్రాత ప్రతులతో గాక విడిగా స్వంత చిరునామా, తగుమాత్రం పోస్టేజికల కవర్లు పంపినా వ్రాతప్రతులు తిప్పిపంపబడవు.

ప్రచురణకి స్వీకరించబడని వ్రాతప్రతుల విషయంలో ఎటువంటి ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపబడవు.

నవలలు

ప్రచురణకి స్వీకరించబడని నవలల వ్రాత ప్రతులు మేమే తిప్పి పంపిస్తాము. వ్రాత ప్రతులతో స్వంత చిరునామాకల, తగు మాత్రం పోస్టేజి అతికించిన కవర్లు పంప నవసరం లేదు. 100 అరఠావు పేజీల పయిన ఉన్న వ్రాతప్రతులే నవలలకింద పరిగణింప బడుతాయి.

కార్టూన్‌లు

ప్రచురణకి స్వీకరించబడని కార్టూన్‌లు తిప్పి పంపగోరేవారు కార్టూన్లతో స్వంత చిరునామాకల, తగుమాత్రం పోస్టేజి అతి కించిన కవర్లు జతపరచి పంపాలి. స్టాంపులు మాత్రం పంపరాదు

షరా: వ్రాతప్రతులనీ, కార్టూన్లనీ వీలయి నంత భద్రంగా తిప్పిపంపే ప్రయత్నాలు చేస్తాము కాని, వాటి విషయంలో ఎటు వంటి బాధ్యతనీ స్వీకరించలేము. ఈ షర తుని గమనించి రచయితలు తమ రచనలు, కార్టూన్‌లు పంపగలరు.

సంపాదకుడు

ఆంధ్రసచిత్రవారపత్రిక

నీడ లేని దేవుడు

మొక్కల్ని పసిపిల్లలకన్న గరాబంగా పెంచుకున్నాను గాబట్టి బాధ కొద్దీ అలా అన్నాను. లేకపోతే నేనసేవాడినే కాదు బాబు' అన్నాడు రామబ్రహ్మం ఎంతో బాధగా.

'నువ్వన్నమాటలో తప్పేముంది తాతా? ఆయనంత కటువుగా మాట్లాడటానికి?'

'తప్పు నాకూ తెలియలేదు బాబు. కాని, అదే రోజున అయిదారుగురు గడు గ్గాయలొచ్చి, మండపంలో పేకాట ప్రారం భించారు. రంగన్న వచ్చి, 'గుళ్లో ఓమూల సారాబట్టీ పెడతాను రాత్రికి' అన్నాడు. యీ విధంగా మునసుబుగారు నా మీదకోపాన్ని స్వామిమీద తీర్చుకుంటు న్నాడు లనుకున్నాను. నేను కన్ను మూసినా—నేను వీళ్ల అత్యాచారాలని సహించలేక యీ ఆలయాన్ని వదిలిపోయినా యీ నోరులేని దేవుడు ఏమైపోతాడో నని నా మనసు పరిపరివిధాల పోయింది. నువ్వు నిన్న వచ్చాక ఈవేళ వాళ్లెవరూ ఈ ఛాయలకి రాలేదు బాబు. నా మనసు ఈ వేళ చాలా తేలికగా వుంది బాబు' అన్నాడు రామబ్రహ్మం బరువుగా నిట్టూర్చి.

'నాన్నగారి వెనకాల చేతులు కట్టుకు తిరిగి, ఆ కనుసన్నలలో బ్రతికిన మున సుబు అంతవాడయ్యాడా తాతా??'

'కాలాలు మారిపోయాయి బాబు' అన్నాడు రామబ్రహ్మం నవ్వుతూ.

'అందుకే ఈ ఆలయం పరిస్థితి యిలావుంది తాతా!' అన్నాడు గోపాల రావు.

'అసలు ఈ ఆలయశోభ, వైభవం నీకుకూడ పూర్తిగా తెలీదుబాబు. నీకు వూహ తెలిసేసరికి — నాన్నగారి చేతిలో డబ్బూ తగ్గింది — ఆలయ వైభవమూ తగ్గింది. ఈ ఆలయచరిత్ర అంటే — నాన్నగారి చరిత్రే బాబూ' అని గోపాల రావు ముఖంలోకి చూశాడు రామబ్రహ్మం.

'అలాగా ?' అన్నాడు గోపాలరావు.

'ఔను బాబు. నాన్నగారు అప్పట్లో ఈ వూరికి ఓ పిల్ల జమీందారులా వుండే వారు. నా యిరవై అయిదవయేట నాన్న గారితో పరిచయమయ్యింది. నన్ని వూరు తీసుకొచ్చారు. నా ప్రేరణ మీదనే — ఆయన ఈ ఆలయ నిర్మాణానికి పూను కున్నారు. నేనొక సాధారణ శిల్పినే అయినా—నా యిష్టంవచ్చిన తీరుగా, నా చేతిమీదుగా ఈ ఆలయ నిర్మాణం జరి గింది. నా మాట ఆయనెన్నడూ కాదన లేదు. ధాన్యం బస్తా రెండు రూపాయ లమ్మే రోజుల్లో ఈ ఆలయంకోసం యిరవైవేల రూపాయలు అయ్యింది. నాన్న గారు ఒక్కరూ — వెనకాడకుండా ఖర్చు పెట్టారు. నిర్మాణం పూర్తి కావటానికి మూడేళ్లు పట్టింది. ఆ కొబ్బరిచెట్లు నాన్నగారు స్వయంగా నాటినవే బాబు.

ప్రత్యేకంగా స్వామివారి విగ్రహం చెక్కడానికి ఒక సంవత్సరం పట్టింది. నల్ల పాలరాయి తెప్పించి, ఆ నీలమేఘ శ్యాముణ్ణి, నా చేతులతో మలచాను బాబు. యిటురా! చూడుబాబు. ఆ వేణువుమీద మూడువేళ్లను ఆన్చి,—చిటికినవేలు నిటా రుగా వుండేటట్లు చెక్కడానికి—రెండు రోజులు పట్టింది. అది ఎక్కడ విరిగి పోతుందోనని ఊపిరి బిగపట్టి పని చేశాను. ఆ పింఛం చెక్కడానికి ఎంతో సున్నితంగా, జాగ్రత్తగా పనిచెయ్యవలసి వచ్చింది—నా మనసులో ముద్రించుకున్న ఆ స్వామి రూపాన్ని ఈ రాయిమీద మలిచాను. ఆ స్వామిలోని ప్రతి అణు వును—నేను తాకి, తడిమి, చుంబించి— చివరకి ఆ రూపాన్ని అలా ప్రతిష్ఠించు కున్నాను బాబు. ఆ పెదవులపై చిరు నగవు రావడానికి గంటల తరబడి ఆలో చించి, వివిధ భంగిమలలో స్వామిని చూసి చూసి, చివరికి ఈ రూపాన్ని దిద్దగలిగాను. నా శిల్పచాతుర్యానికి చిహ్నంగా ఈ మోహనాకారుణ్ని చిత్రించు కున్నాను. ఈ ఆరవై అయిదేళ్లబట్టీ స్వామిని చూస్తూనేవున్నా—నేటికీ నాకు కొత్తగానే కనబడతాడు. ఎన్నిసార్లు చూసినా, ఎంతసేపు చూసినా నాకు తనివి తీరదు బాబు. కన్నుమూసినా, కన్ను తెరచినా, ఆ దివ్యమంగళమూర్తి నా కళ్లముందుంటాడు. ఆలయ నిర్మాణం పూర్తయిన కొదేళ్లదాకా—స్వామి అనుభ వించిన వైభవం యింతా అంతా కాదు. నాన్నగారు, స్వామివిషయంలో డబ్బును మంచినీళ్లలా ఖర్చు పెట్టారు. నిత్య

వంతర్పణలు—సమారాధనలు—భోగాలు— ప్రసాదాలు—అంతుండేది కాదుబాబు.

యేటా కృష్ణాష్టమికి—గొల్లవేషాలు భామవేషాలు, హరికథలు — భజనలు—మేజువాణీలు—స్వామికి పన్నీటి స్నానాలు, పునుగు, జవ్వాజి ధూమాలు-ఆ భోగానికి అంతులేదు. స్వామి తన ద్వారకలోకూడ అంతభోగం అనుభవించి వుండడు బాబు.

రానురాను నాన్నగారిచేతిలో డబ్బా తగ్గిపోయింది—స్వామి వైభవమూ సన్నగిలి పోయింది,' అన్నాడు రామబ్రహ్మం ఎంతో ఆవేశంతో.

'నువ్వు లేకపోతే ఈ వేణుగోపాలుడెక్కడ? వేణుగోపాలుడు వీలోనే కనబడుతున్నాడు నాకు' అనుకొన్నాడు గోపాలరావు తాతని కన్నార్పకుండా చూస్తూ.

'యిటు రా బాబు' అంటూ గోపాలరావుని ఆలయ ఆగ్నేయ భాగానికి తీసుకెళ్లి 'యిది త్వరగా బాగు చేయించకపోతే స్వామికి నీడలేకుండా పోతుంది బాబు' అని మళ్లీ గుర్తు చేశాడు రామబ్రహ్మం.

'త్వరలోనే తప్పకుండా బాగుచేయిద్దాం తాతా' అన్నాడు గోపాలరావు దృఢ నిశ్చయంతో.

ఇంతలో 'అబ్బా' అంటూ రామబ్రహ్మం తన కుడి భుజాన్ని గట్టిగా నొక్కి పట్టుకున్నాడు.

'ఏమైంది తాతా' అన్నాడు గోపాలరావు కంగారుగా. 'ఏమీలేదు బాబు. మేహవాతాన్ని అప్పుడప్పుడు కుడిభుజంలో పోటు వచ్చి వారం రోజులపాటు ఈ చెయ్యి అసలు పని చెయ్యదు బాబు'అన్నాడు రామబ్రహ్మం బాధగా.

'ఆలా మండపంలోకెళ్లి కూర్చుందాం రా తాతా!' అంటూ రామబ్రహ్మన్ని పట్టుకొని మండపంలోకి తీసుకెళ్లి కూర్చోపెట్టి, నువ్వు ఒక్కడివీ యిక్కడే ముంటావు? యిల్లంతా కాళీయేగా. యింటికిపోదాం. రా తాతా!' అన్నాడు గోపాలరావు.

'నేను వంటరివాడి నేమిటి బాబు? వేణుగోపాలుడు లేడా — నాకు తోడుగా. ఆ స్వామిని విడిచి ఒక్క క్షణం వుండలేను బాబు.'

'ఇక్కడ భోజనం—అదీ'

'యిన్నాళ్లు ఆ స్వామి ప్రసాదం తినే

బ్రతికాను-ఆయననీడనే విశ్రమించాను— ఇదే నా యిల్లు బాబు — యిదే నా సర్వస్వం. యిది వదిలి ఎక్కడికీ రాలేను బాబు. పొద్దుపోయింది. నువ్వు వెళ్ళిరా' అన్నాడు రామబ్రహ్మం.

రామబ్రహ్మాన్ని పడుకోబెట్టి, కంబళీ కప్పి యింటికి వచ్చాడు గోపాలరావు.

రోజు రోజుకీ రామబ్రహ్మం వ్యాధి ముదురుతూ వచ్చింది. లేవలేక పోతున్నాడు. తిండికూడ తినడం మానేశాడు. డాక్టరు మందులు యిస్తూనే వున్నాడు. కాని రోగం మళ్ళుముఖం పట్టలేదు. గోపాలరావు తరచూ రామబ్రహ్మం దగ్గరే వుంటున్నాడు. మునసుబు, కరణం, ప్రెసిడెంటు—పెద్దలు ఆలయం దగ్గరకి రోజూ వస్తున్నారు. అది రామబ్రహ్మం మీద భక్తి కాదు. గోపాలరావు దగ్గరున్న తీపిని చూసి చేరిన చీమ లవన్నీ.

వో నాటి సాయంత్రం— ఆకాశమంతా కారుమబ్బులతో నిండి పోయింది. పెద్దగా ఉరుములు—మెరుపులు — గాలికి చెట్లు వూగిపోతూ విషాదగీతాలు పాడుతున్నాయి. రామబ్రహ్మం పరిస్థితి ఏమి బాగోలేదు. డాక్టరు లాభం లేదన్నాడు. యింక గంటల్లో వుందన్నాడు.

'ఒక శిల్పి—ఒక గొప్ప కళా తపస్వి. ఓ తపస్వి—తన సర్వస్వాన్ని వదిలివెళ్ళి పోతున్నాడు' అనుకున్నాడు గోపాలరావు.

నీడ లేని దేవుడు

ఆలయంలోని దీపం రెప రెప లాడుతోంది గాలికి. కూలిపోయిన భాగంనుంచి వానదేవుడు వేణుగోపాలుడికి అభిషేకం చేస్తున్నాడు. రామబ్రహ్మం వణుకుతున్నాడు. అతని తల కూడ వణుకుతోంది. తల దగ్గర గోపాలరావు కూర్చున్నాడు.

పెద్దలంతా చేరారు రకరకాల పెద్దలు— కానీయేనా లాభంలేనిదే ఏ విషయంలోనూ కాలుపెట్టని కరణంగారు—'తన్నెదిరించి ఈ వూళ్ళో బ్రతికడం ఎవడితరం?' అన్న అహంతో ఊగిపోయే మునసుబు — యింక మండపంలో స్వేచ్ఛగా పేకాడుకోవచ్చను కుంటూన్న జూలాయి మేళం— ఏదో మూల సారాబట్టీ హాయిగా పెట్టుకోవచ్చనుకునే రంగన్న —'శిల్పి రామబ్రహ్మం అంత్యక్రియలకి నే నధ్యక్షత వహించానని— పేపర్లో వేయించుకోవచ్చ'న్న ఆశతో ప్రెసిడెంటు —యింకా జనం—రక రకాల జనం— వింత చూసే జనం-అంతా వచ్చారు-అక్కడ అందరూ పెద్దలే.

గాలి విపరీతమయింది. గుళ్ళో దీపం నిలవలేక పోతోంది. వేణుగోపాలస్వామి చీకటి వెలుగుల మధ్య దోబూచులాడుతున్నాడు.



మునసుబుని కరణం పక్కకి పిలిచాడు.

'యిక లాభంలేదు మునసుబు' అన్నాడు కరణంగారు.

'మరేం చేద్దాం?' అన్నాడు మునసుబు.

'గుడి మైలపడి పోకుండా కాపాడుకోవడం మంచిది' అన్నాడు కరణం.

'సరే అయితే. యిక ఆలశ్యమెందుకు' అని గోపాలరావు దగ్గరకెళ్ళి 'యింక లాభం లేదండి గోపాలరావుగారు గుడి మైలపడి పోకుండా మండపంలోంచి బయట పెట్టడం మంచిది.'

'వానలో పెడదామా ?' అన్నాడు గోపాలరావు అయిష్టంగా.

'దానిదేముంది ? పోయేవాడికి ఎండా, వాన ఏముందయ్యా' అన్నాడు కరణం.

రామబ్రహ్మం చెవిని ఈమాట సూచాయగా పడ్డాయి. కాళ్ళు ఒకళ్ళు, చేతులొకళ్ళు పట్టుకుని పైకెత్తారు.

రామబ్రహ్మం మనసు మూలిగింది, 'స్వామి! నా చేతులతో నిన్ను సృజించి వులితో చుంబించి, నీలోని ప్రతి అణువును తాకి నిన్ను చిత్రించు కున్నాను. గుడికట్టి నీకు నీడనిచ్చాను. చివరికి నాకు నీడలేకుండా చేస్తున్నావా— పోనీలే స్వామి. నావల్ల నీవు మైలపడకు' అనుకున్నాడు మనసులో.

రామబ్రహ్మాన్ని వానలో పెట్టారు — ఎవరు ?

ఆలయాన్ని కట్టించినవాళ్ళు కారు. వాళ్ళ వారసులు కారు.

కట్టినవాళ్ళు కారు — పెద్దలు — గ్రామపెద్దలు—దేవుడిపెద్దలు.

ఆకాశం కెవ్వున అరచింది — పెద్ద మెరుపు మెరిసింది.

కొబ్బరిచెట్టు ఫెళఫెళ విరిగి ఆలయం మీద పడింది.

'నీకులేని నీడ నాకూ వద్దన్నాడు' వేణుగోపాలుడు.

గుడి కూలిపోయింది.

దేవుడు తడుస్తున్నాడు.

దీపం ఆరిపోయింది. ●



'అక్కా చెల్లెలు'లో జానకి, నాగేశ్వరరావు.

అక్కా చెల్లెలు

...భర్తకి సర్వస్వాన్నీ త్యాగంచేసేసే లక్షణాలు చాలా వున్నాయి. భర్తని పరీక్షకి ...వ్యే సంఘటనలు మన చిత్రాల్లో ...— అందులోనూ, చెల్లెలు ...ఎక్కువ మమకారం చూపించి ...జాయితీని పరీక్షించే సంఘటనలు ...రుడు కదే 'అక్కా—చెల్లెలు' ...థం! ఇందులో, 'మాంగల్యానికి ...నికి మధ్య పోరాటం' పెట్టిన ...కథావస్తువును జగపతి ...లో చిత్రీకరించింది.

...జీవితం పాడయినా చెల్లెలిని బాగా ...గొప్పదాన్ని చేయాలనే ఆశయం ...య్యవి చెల్లెలి చదువుకోసం, ...సానుభూతికోసం ఆమె కంకర ...తుంది, తట్టలు మోస్తుంది. ...పనులన్నీ చేస్తుంది. ఈ త్యాగ ...ఒక జడ్జీగారు చూసి పెళ్లి ...నుకొంటారు. జడ్జీగారు తనకి ...తో తన పరువు పెరుగుతుం... 'చెల్లెలు' కోరికమీద ఆ పెళ్లి నిశ్చయమవుతుంది జడ్జీబావని చూసి అతను హంతకుడని, ఆ పెళ్లి ఆపు చేయాలని చూస్తుంది మళ్లీ ఆ పరదలే. కాని, ప్రేక్షకుల సానుభూతిని మరింతగా చూరగొంటూ అతన్నే పెళ్లిచేసుకుంటుంది అక్కయ్య తన భర్తని హంతకుడుగా నిరూపిస్తానన్న చెల్లెలికి ఆ అక్కయ్య అడ్డు పెట్టదు మాంగల్యానికి పరీక్ష పెట్టి ఆ పరీక్షలో తను కృతార్థురాలూ కాగల్గుతుంది, చెల్లెలు గొప్పతనాన్ని చూడగల్గుతుంది. మంచి సస్పెన్సుతో నిండిన ఈ కథకి తమిళంలో 'అక్కా—తంగై' ఆధారం.

ఇందులో మళ్లీ మళ్లీ చూడాలనిపించే పాత్ర అక్కయ్య జానకిది. మొదట్లో ఆమె మోతాదు ఎక్కువయిన అమాయకత్వం 'హయ్యో రామచంద్రా' అనిపించినా, రానురాను పాత్రని రసవంతంగా పోషించి మొత్తంమీద చిత్రానికి రాణింపు తేగల్గింది. ముఖ్యంగా బెడ్‌రూమ్ సీను, అందులో పాట, పాటలో ఆమె నటన ముచ్చటిస్తుంది. నాగేశ్వరరావు పాత్రలో విశేషమున్నా లేకపోయినా అతని నటనలో కొత్తదనాలు ఎప్పుడూ చిగురుస్తూనేవుంటాయి. చిత్రానికి అతని నటన జీవం పోసిందనే చెప్పాలి. ఒక ధీటయిన పాత్రలో విజయనిర్మల తన శక్తిసామర్థ్యాలు చాటుకున్నది. కృష్ణ నటన బాగున్నది. పద్మనాభం, అల్లు రామలింగయ్య, రమాప్రభ కొత్తరకం హాస్యాన్ని అందించారు. మిగతా ముఖ్యపాత్రలని గుమ్మడి, శాంతకుమారి, నాగయ్య, విజయలలిత, ఆనందమోహన్, ఏడిద నాగేశ్వరరావు మొదలైనవారు పోషించారు.

ఎ. సంజీవి దర్శకత్వంలో చిత్రం సర్వాంగ సుందరంగా మలచబడింది. కె. వి. మహదేవన్ సంగీతం వినసొంపుగా వున్న ఈ చిత్రానికి కెమెరా యస్ వెంకటరత్నం నిర్వహించారు మాటలు ఆచార్య ఆత్రేయ రాశారు.

సకుటుంబంగా చూసి ఆనందించతగ్గ జగపతి ఫిలింస్‌వారి 'అక్కా—చెల్లెలు' నిర్మాత వి కృష్ణప్రసాద్. సమర్పణ వి. బి. రాజేంద్రప్రసాద్

—సితరాజు



కృష్ణాజిల్లా గ్రిగ్ టోర్నమెంట్స్‌లో హైజంప్, బ్రాడ్‌జంప్‌లలో సీనియర్ చాంపియన్‌షిప్ మెడల్, కప్పు గెల్చుకున్న కుమారి ఎస్. విద్యుల్లత. రాష్ట్ర స్థాయిలోను, అంతర్ రాష్ట్ర స్థాయిలోను పోటీల్లో పాల్గొంటున్న ఈ బాలిక, శ్రీ ఎస్. జ్ఞానసుందరం [బందరు] కుమార్తె.

1969 లో చలనచిత్ర పరిశ్రమ - కొన్ని సంఘటనలు

1969 లో విడుదలయిన చిత్రాలు 52. అంటే సగటున వారానికి ఒక చిత్రం వచ్చిందన్నమాట. వీటిలో విజయవంతమయిన చిత్రాలెన్ని ?

'కథానాయకుడు', 'అదృష్టవంతులు' 'ఆత్మీయులు', 'మూగనోము', బహుళ ప్రజాదరణ పొందిన చిత్రాలు. 'బుద్ధిమంతుడు', 'విచిత్ర కుటుంబం', 'గండికోట రహస్యం', 'వరకట్నం', 'మాతృదేవత', చిత్రాలు మంచి వసూళ్లను తెచ్చిపెట్టాయి. 'మనుషులు మారాలి', 'జగత్‌కిలాడీలు' చిత్రాలు వూహించని, లాభాలను తెచ్చిపెట్టాయి. మిగతా చిత్రాల్లో కొన్ని మాత్రం నిర్మాతల పెట్టుబడికి యిబ్బంది రాకుండా కాపాడాయి. చాలాచిత్రాలు విపరీతంగా బాక్సాఫీస్‌వద్ద దెబ్బతిన్నాయి.

'సిల్వర్ జూబ్లీ'

ఒక చిత్రంకూడా సిల్వర్ జూబ్లీకి నోచుకోలేదు.

'వందరోజులు'

'అదృష్ట వంతులు', 'కథానాయకుడు', 'ఆత్మీయులు', 'మూగనోము', 'నిండుసంసారం', 'విచిత్ర కుటుంబం', 'బుద్ధిమంతుడు', 'నిండు హృదయాలు' చిత్రాలు వందరోజులు ప్రదర్శింపబడ్డాయి

ఎక్కువ చిత్రాల హీరో, హీరోయిన్

1969లో కృష్ణ 15 చిత్రాల్లోనూ, విజయనిర్మల 12 చిత్రాల్లోనూ నటించారు. పిఠాపురం 7 చిత్రాలకు సంభాషణలను సమకూర్చారు. సి. నారాయణరెడ్డి 20 చిత్రాలకు పాటలను వ్రాసారు. ఎక్కువ చిత్రాలకు సంగీత దర్శకత్వాన్ని వహించిన ఘనత టి. వి. రాజుకు చెందుతుంది.

పెళ్లిళ్లు

ఎక్కువ చిత్రాల్లో నాయికా నాయకులుగా నటించిన విజయనిర్మల, కృష్ణలు నిజ జీవితంలో దంపతులయ్యారు. చలం—శారదల పెళ్లి జరిగింది.

నటి కృష్ణకుమారి ప్రముఖ వ్యాపారవేత్త అజయ్ మోహన్‌ను పెండ్లాడింది.

సాం+పౌ+జానపదాలు ఎన్ని?

52 చిత్రాల్లో 38 సాంఘికాలు; 12 జానపదాలు. 2 పౌరాణికాలు. 20 నూతన చిత్ర నిర్మాణ సంస్థలు వెలిసాయి.

చిత్రాల నిడివి

తెలుగు చిత్రాల్లో ఎక్కువ నిడివి వున్న చిత్రం 'శ్రీరామకథ', తక్కువ నిడివి గల చిత్రం 'చిరంజీవి'.

నటి జమునకు మగశిశువు పుట్టాడు. నేపథ్యగాయని సుశీలకు మగబిడ్డ పుట్టాడు. గాయని వసంతకు అమ్మాయి పుట్టింది.

గౌరవ పదవి

శ్రీ ఎన్. టి. రామారావుని జాతీయ పొదుపు శాఖ ఉపాధ్యక్షునిగా ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం నియమించింది.

'ఊర్వశి అవార్డు'

నటి శారదకు భారతీయ ఉత్తమ నటి బహుమతి 'ఊర్వశి అవార్డు' లభించింది.

'డబ్బింగు చిత్రాలు'

గత సంవత్సరం 11 డబ్బింగు చిత్రాలు విడుదలయ్యాయి.

మరణం

జెమిని స్టూడియో అధినేత ఎస్. ఎస్. వాసన్ స్వర్గస్తులయ్యారు.

నటుడు, కథకుడు అయిన జొహర్ సీతారామన్ గుండెపోటువల్ల మరణించారు.

'ఎ' సర్టిఫికేటు

రామకృష్ణా పిక్చర్స్ నిర్మించిన 'తారాశశాంకం' చిత్రానికి 'ఎ' సర్టిఫికేటు యివ్వబడింది.

'మూడు హిట్స్'

దర్శకుడు వి. మధుసూదనరావు నిర్దేశకత్వం నెరపిన 'అదృష్టవంతులు', 'ఆత్మీయులు', 'మనుషులు మారాలి' బ్రహ్మాండమయిన హిట్స్ అయ్యాయి.

నాటకం చిత్రం అయింది

తమిళనాటకం 'కిల్లర్ వరసింహన్' తెలుగులో 'మామకు తగ్గ కోడలు' చిత్రం రూపంలో వచ్చింది

రజతోత్సవ సంవత్సరం

ఈ సంవత్సరం శ్రీ అక్కినేని నాగేశ్వరరావు రజతోత్సవ సంవత్సరం.

1931 నుండి 1969 వరకు విడుదలయిన తెలుగుచిత్రాల సంఖ్య 968.

—శ్రీనివాస్



'అదిన్ బౌర్ ఇన్ సావన్'లో ముంతాజ్, ధర్మేంద్ర

జీవితమంటే అంతులేని
ఒక పోరాటం బ్రతుకు తెరువుకై
పెనుగులాడుటే ఆరాటం
కృషి చేశావంటే, ఎదురీదావంటే
సాధించేవు గెలిచేవు నీదే జయం.








చలం సమర్పించు శ్రీ రమణ చిత్ర వారి

సంబరాల రాంబాబు

దర్శకత్వం: జి.వి.ఆర్. శేషగిరిరావు - నిర్మాత: టి. మోహన్‌రావు

శ్రీ ఫిలిమ్స్

Kalanikelan



'అఖండుడు'లో భారతి, కృష్ణ

సినిమా


శ్రీమతి ద్వివేదుల విశాలాక్షి వ్రాసిన 'వారధి' నవలను వి. ఎస్. గాంధి చిత్రంగా తయారు చెయ్యగలరని గతంలో వ్రాసి వున్నాను. ఈ చిత్రానికి సంబంధించిన పాటల రికార్డింగు డిశంబరు 19 న జరిగింది, శ్రీ ఘంటసాల సారధ్యంలో పి. లీల పాడిన 'సుప్రభాతం' శ్లోకం రికార్డు చెయ్యబడింది. శ్రీ సి. ఎస్. రావు దర్శకత్వంలో ఈ చిత్రం యొక్క షూటింగు డిసెంబరు 31 న ప్రారంభమయింది. ముఖ్యపాత్రలను కృష్ణ, షావుకారు జానకి, విజయనిర్మల, ప్రభాకర రెడ్డి, రాజబాబు, రమాప్రభ పోషిస్తున్నారు. ఈ చిత్రానికి కెమెరాను స్వామి, సంగీతాన్ని ఘంటసాల, మాటలను పినిసెట్టి నిర్వహిస్తున్నారు. ప్రారంభ పూజకు శ్రీయుతులు డాంగే, సుంకువల్లి, షావుకారు జానకి వచ్చారు.

ఆద్మీ ఔర్ ఇన్‌సాన్

వక్త్, హమ్‌రాజ్, ఇత్తెఫాక్ లాంటి విజయవంతమయిన చిత్రాలు నిర్మించి అఖండ యశస్సు నార్జించిన చోప్రా ఈ మారు భారీ వ్యయంతో మున్నెన్నడూ ఏ భారతీయ చిత్ర నిర్మాత చిత్రించని బిగువైన నూతన కథాసంవిధానంతో బాక్సాఫీస్ దర్శకుడు యాష్ చోప్రా దర్శకత్వం క్రింద 'ఆద్మీ ఔర్ ఇన్‌సాన్' ఈస్ట్మన్ కలర్ చిత్రాన్ని త్వరలో భారతదేశమంతటా విడుదల చెయ్యనున్నారు. అందాలతార సైరాబాను, ధర్మేంద్ర, ఫిరోజ్ ఖాన్, ముంతాజ్‌లు విభిన్న పాత్రలలో నటించే ఈ బ్రహ్మాండమయిన చిత్రానికి స్వరకల్పన చేసింది రవి. ఆంధ్రకు హక్కుదారులు— శ్రీ దుర్గా ఫిలింస్, విజయవాడవారు.

మన తెలుగు సినిమా పరిశ్రమ గత సంవత్సరం కన్నా ఈ యేడాది మరింత ఆశాజనకంగా వుండగల సూచనలు కన్పిస్తున్నాయి. ప్రముఖ నిర్మాణ సంస్థలన్నీ భారీ చిత్రనిర్మాణానికి వుపక్రమిస్తున్నాయి.

ప్రేక్షకుల రుచులకు అనుగుణ్యంగా చిత్రాలను నిర్మించే సంస్థలు బహు కొద్ది. వాటిలో జగపతి సంస్థ ఒకటి. 'అన్నపూర్ణ' దగ్గర్నుండి 'అక్కాచెల్లెలు' వరకు తీసుకోండి. ప్రతి చిత్రం ప్రజల అభిమాన ధనాన్ని సంపాదించింది. ప్రస్తుతం శ్రీ వి. బి. రాజేంద్రప్రసాద్ 'దసరా బుల్లోడు' చిత్రాన్ని నిర్మించడానికి నిర్ణయించారు. షూటింగు ఫిబ్రవరి ఆఖరివారంలో ప్రారంభమౌతుంది. ముఖ్యపాత్రలను శ్రీయుతులు అక్కినేని, ఎస్వీ రంగారావు, గుమ్మడి, నాగభూషణం, పద్మనాభం, జయలలిత, చంద్రకళ, అంజలీదేవి, సూర్యకాంతం గార్లు పోషిస్తారు. మాటలను ఆత్రేయ, సంగీతాన్ని మహాదేవన్ కెమెరాను వెంకటరత్నం, ఆర్టును జి. వి. సుబ్బారావు నిర్వహిస్తారు.



'మా నాన్న నిర్దోషి'లో రాజబాబు, రమాప్రభ, విజయనిర్మల.

'ఆడపడుచు' చిత్రాన్ని నిర్మించిన సుభాషిణీ పిక్చర్స్ తమ తదుపరి చిత్రాన్ని త్వరలో ప్రారంభిస్తారు. బాల మురుగన్ కథను తెరకెక్కించడానికి నిర్ణయించారు. ఎన్. టి. రామారావు ముఖ్యపాత్రను పోషించే యీ చిత్రానికి శ్రీ హేమాంబరధరరావు నిర్దేశకుడు.

* * *

శ్రీ హేమాంబరధరరావు ప్రస్తుతం హిందీ చిత్ర నిర్మాణ కార్యక్రమంలో నిమగ్నమై వున్నారు. తన అన్నగారయిన శ్రీ ప్రత్యగాత్మతో కలిసి ఒక ప్రయోజనాత్మకమయిన హిందీ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. షూటింగు డిసెంబరు 25 నుండి శ్రీ కె. పి. ఆత్మాదర్శకత్వంలో బొంబాయిలో జరుగుతూ వుంది.

* * *

ప్రత్యగాత్మగారికి హిందీ మార్కెట్టులో బాగా డిమాండు వుంది. కానీ కె. పి. ఆత్మా కొన్ని చిత్రాలను మాత్రమే అంగీకరిస్తున్నారు. ఆయనకు తెలుగు చిత్రాలను డైరెక్టు చెయ్యాలనే అభిలాష వుంది. అందుకే ఉత్తమ చిత్ర నిర్మిస్తున్న చిత్రాన్ని డైరెక్టు చెయ్యడానికి అంగీకరించారు.

శ్రీ కుటుంబరావు నిర్మించే యీ చిత్రానికి ఆత్రేయ మాటలను, పెండ్యాల సంగీతాన్ని నిర్వహించగలరని తెలుస్తుంది. నాగేశ్వరరావు, జమున, గుమ్మడి, పద్మనాభం, గీతాంజలి, సూర్యకాంతం—ముఖ్యపాత్రలను పోషించగల యీ సాంఘికానికి ప్రత్యగాత్మ దర్శకుడు.

* * *

డి. వి. ఎస్. ప్రొడక్షన్స్ ప్రస్తుతం శ్రీ రామారావు నాయకునిగా ఒక సాంఘికాన్ని ప్రారంభిస్తున్నారు. జూనియర్ సముద్రాల రచన సాగిస్తున్నారు.

* * *

'ఇల్లరికం' దగ్గర్నుండి 'ఆదర్శ కుటుంబం' వరకు చక్కటి సాంఘిక కథాంశంగల చిత్రాలను నిర్మించి ప్రజలకు సన్నిహితమయిన సంస్థయే ప్రసాద్ ఆర్ట్స్ పిక్చర్స్. వీరు ప్రస్తుతం గొల్లపూడి మారుతీరావుగారి కథను తెరకెక్కిస్తున్నారు. శ్రీ ఏ. వి. సుబ్బారావు నిర్మించనున్న యీ చిత్రానికి తాతినేని రామారావు దర్శకుడు. నాయకీ నాయకులుగా జయలలిత, నాగేశ్వరరావు నటిస్తారు.

* * *



భవానీ ఫిలింస్‌లో లక్ష్మి.

'చుట్టరికాలు' పేకేటి శివరాం దర్శకత్వం నెరపిన మొదటి చిత్రం. మొదటి దాంటోనే గట్టివాడు అనిపించుకున్నారు. గత 25 సంవత్సరాలుగా తెలుగుసినిమా పరిశ్రమలోని ప్రతి వ్యక్తికి, శాఖకు శివరాం ప్రయోజనకారిగా వుంటూ



'లక్ష్మీకటాక్షం'లో హేమలత, రామారావు.

అందరికీ స్నేహపాత్రుడయ్యారు. ప్రస్తుతం శ్రీరామరాజు నిర్మించే ప్రబోధాత్మకమయిన సాంఘిక చిత్రాన్ని డైరెక్టు చేస్తున్నారు. శ్రీ ఎన్. టి రామారావు కథానాయకుడిగా నటించే యీ చిత్రానికి 'ప్రజానాయకుడు' అని పేరు.

* * *

మహాత్మాగాంధీ సూత్రాల ననుసరించి నిర్మించిన ప్రయోజనాత్మక చిత్రమే మాధవీ పిక్చర్స్ వారి 'బందిపోటు దొంగలు'. ఈ చిత్రం యిటీవల 'గాంధీ అవార్డు'కు పంపబడింది. ప్రస్తుతం మాధవీ పిక్చర్స్ గుహనాధన్ కథను తెరకెక్కిస్తున్నారు. నాగేశ్వరరావుగారు నాయకునిగా నటించే యీ చిత్రాన్ని తాతినేని రామారావు డైరెక్టు చేస్తారు.

* * *

'నిండు సంసారం' చిత్రం నవశక్తి పిక్చర్స్‌కు నిండుదనాన్ని యిచ్చింది, ప్రస్తుతం నిండయిన కథాంశంగల చిత్రాన్ని నిర్మిస్తున్నారు. నవశక్తి యూనిట్ వ్రాసిన కథకు ఆరుద్ర మాటలను సమకూర్చారు. శ్రీ సి. ఎస్. రావు నిర్దేశకత్వంలో నిర్మితమయ్యే ఈ చిత్రంలో ప్రఖ్యాత సంగీత దర్శకద్వయం (శంకర్‌జైకిషన్లు)యొక్క స్వరరాగాలను రుచిచూడ బోతున్నాం. శ్రీ ఎన్. టి. రామారావు ముఖ్యపాత్రను ధరించే ఈ చిత్రాన్ని శ్రీ గంగాధరరావు నిర్మిస్తున్నారు.

సినిమా

* * *

'జగత్‌కిలాడీలు' టేకింగ్‌లో కొత్త పుంతల ననుసరించిన దర్శకుడు అయ్యర్ మూర్తి ఒక క్రయింథ్రిల్లర్‌ను నిర్మిస్తున్నారు. ప్రముఖదర్శక నిర్మాత టి. ఆర్. రామన్నగారి తమ్ముడు టి. ఆర్. చక్రవర్తితో కలసి స్థాపించిన సంస్థయే సుప్రజా పిక్చర్స్. 'రోజులు మారాయి' ఫేం కొండేపూడి లక్ష్మీనారాయణ సంభాషణలను సమకూర్చారు. చిత్రకథ, అనుకరణ, దర్శకత్వాన్ని అయ్యర్‌మూర్తి నిర్వహించే ఈ చిత్రానికి సంగీతాన్ని కోదండపాణి, ఛాయను కన్నప్ప, ఆర్టును చలం, పాటలను కొసరాజు, సహాయ దర్శకత్వాన్ని దుర్గా నాగేశ్వరరావు చేపట్టారు చిత్రంలో కనిపించే ప్రధాన పాత్రలను ఎస్వీ రంగారావు, వాణిశ్రీ హరనాథ్, విజయలలిత పోషిస్తున్నారు. ఎస్వీ రంగారావు ద్విపాత్రాభినయం చేస్తున్న ప్రథమచిత్రం యిది.

* * *

తుఫాను దెబ్బ 'జైజవాన్' అవుట్‌డోర్ చిత్రీకరణకు తగలకుండా వుండివుంటే అన్నపూర్ణావారి చిత్రం జనవరిలోనే విడుదలై వుండేది. తుంగభద్ర, నంది హిల్స్‌వద్ద అవుట్‌డోర్ షాట్సును తీసే టప్పుడు గాలివానవచ్చి రెండు రోజుల పనికి అంతరాయం కల్గించింది. లేకపోతే ప్రేక్షకులకు సంక్రాంతి కానుకగా వచ్చివుండేది. 'దేశమంటే మట్టికాదోయ్ దేశమంటే మనుష్యులోయ్' మనుష్యులంటే ఎలా వుండాలోయ్' అనేడి ప్రశ్నకు సమాధానమే యద్దనపూడి సులోచనారాణిగారి కలం యిచ్చిన 'జైజవాన్' చిత్రం. సంఘంలో జరుగుతున్న అత్యాచారాలను, అన్యాయాలను అరికట్టడం ఎలా? పవిత్రమయిన మన పుణ్యభూమిని దురాశాపరులైన విదేశీయుల బారినుండి తప్పించడం ఎలా? అనేడి సమస్యలను పరిష్కరించిన సమస్యాత్మక సాంఘికమే 'జైజవాన్'. నాగేశ్వరరావు, గుమ్మడి, నాగభూషణం, పద్మనాభం, కృష్ణంరాజు భానుప్రకాష్, భారతి, చంద్రకళ, మంజుల, సూర్యకాంతం, జి. వరలక్ష్మి ప్రధాన పాత్రలను పోషించిన ఈ చిత్రానికి మధుసూదన రావుగారు చిత్రానుకరణను, రాజేశ్వరరావు సంగీతాన్ని, సెల్వరాజ ఛాయాగ్రహణాన్ని, జి. వి. సుబ్బారావు కళా దర్శకత్వాన్ని మణికూర్పును నిర్వహించారు. డి. వి. నరసరాజుగారు మాటలను రాసిన ఈ చిత్రాన్ని శ్రీ యోగానంద్ డైరెక్టు చేశారు.

* * *

'మాతృదేవోభవా' అన్న సూక్తిని ఎందరు పాటిస్తున్నారు? అమృత తుల్యమయిన 'అమ్మ' అనే పదాన్ని ఎందరు

గత 15 నెలలుగా ప్రధాన మంత్రి శ్రీమతి గాంధి ఉత్తర ప్రదేశ్‌లో చేసిన పర్యటనలవల్ల రాష్ట్ర ప్రభుత్వానికి రక్షణ ఏర్పాట్లకి 40 లక్షల రూపాయలు ఖర్చు అయినట్లు ఉ. ప్ర. ముఖ్యమంత్రి సి. బి. గుప్త వెల్లడించారు.

శ్రీమతి గాంధి ఒకరోజు పర్యటిస్తే ప్రభుత్వానికి ఒక లక్ష రూపాయలు ఖర్చు అవుతున్నాయని శ్రీ గుప్త అన్నారు.

(యు.ఎన్.ఐ. వార్త.)



'జైజవాన్'లో భారతి, నాగేశ్వరరావు.

సినిమా

గౌరవిస్తున్నారు? మానవుని జీవితంలో తల్లి పెళ్ళాల ప్రేమ మారడానికి అవకాశం వుందా? పెళ్లాం బెల్లం అనుకుని తన్ను కనిపెంచి పెద్ద చేసిన మాతృదేవతను కష్టపెట్టే వ్యక్తుల ప్రవర్తనకు నిష్కృతి లేదా అనెడి అంశాలకు సరయిన సమాధానమే ఆర్. కె., ఎన్. ఎ. టి. అండ్ కో నిర్మించిన 'తల్లా పెళ్ళామా' చిత్రం. తల్లికే అర్ధాంగికి ఎంతెంత ప్రాముఖ్యత, ప్రాధాన్యత యివ్వాలో చాటిచెప్పే నీతి దాయకమయిన చిత్రమే 'తల్లా పెళ్ళామా' చిత్రం. కన్నబిడ్డలు కాదని పెళ్ళాంవెంట వెళ్లిన యిద్దరు కుమారులకు బుద్ధిచెప్పిన బుద్ధిమంతుడయిన మనుమడే ఈ చిత్రానికి కథానాయకుడు ఈ పాత్రను రామారావుగారి కుమారుడు హరికృష్ణ పోషించాడు 'పూజలందెడు దేవి జననీ; ప్రేమలందెడు మూర్తి గృహిణి' అన్న సూక్తిని చిత్ర విచిత్రమయిన సన్నివేశాలతో ఆదర్శప్రాయంగా చిత్రింపబడ్డ చిత్రంయిది కథ, చిత్రానువాదం, దర్శకత్వపు బాధ్యతలను ఎన్. టి. రామారావు నిర్వహించారు సంభాషణలను జూనియర్ సముద్రాల, సంగీతాన్ని టి. వి. రాజు, నృత్యాలను వెంపటి సత్యం, ఛాయను సత్యనారాయణ నిర్వహించిన యీ చిత్రంలోని ప్రధానపాత్రలను ఎన్. టి. ఆర్., దేవిక, నాగభూషణం, చంద్రకళ, రేలంగి, ప్రభాకరరెడ్డి, శాంతకుమారి, హరికృష్ణ ధరించారు ఈ చిత్రం విజయ పిక్చర్స్ ద్వారా విడుదలయింది.

* * *

'కీర్తిశేషులు' చిత్రాన్ని శ్రీ రాజ్ ఆర్ట్ ఫిలింస్ నిర్మించగలరని తెలుస్తోంది. భమిడిపాటి రాధాకృష్ణ రచన సాగిస్తున్న యీ చిత్రానికి కె. విశ్వనాథ్ నిర్దేశకుడు. శ్రీ సుంకువల్లి నిర్మించగల యీ చిత్రంలో ఎన్. టి. రామారావు కథానాయకుడు (మురారి) పాత్రను నిర్వహించగలరని తెలుస్తోంది. ఇదిగాక జూనియర్ సముద్రాల వ్రాస్తున్న మరొక కథను కూడా నిర్మించే ప్రయత్నాల్లో వున్నారు

* * *

మధు పిక్చర్స్ భమిడిపాటి కథను ఏప్రిల్‌లో చిత్రంగా తయారుచెయ్యగలరని, యిందులో శ్రీ అక్కినేని ముఖ్యపాత్రను పోషించగలరని నిర్మాత శ్రీ మల్లికార్జునరావు చెప్పారు. వీరు భారతీ ఇంటర్నేషనల్ తరపున 'అదృష్టవంతులు' హిందీ రూపాన్ని త్వరలో ప్రేక్షకులకు చూపించగలరు. ఈ చిత్రంలో జితేంద్ర, ముంతాజ్ ప్రధాన పాత్రధారులు.

* * *

పూర్ణిమ పిక్చర్స్ అనెడి నూతనచిత్రనిర్మాణసంస్థ వెలసింది. ఒకజానపద కథను సి. ఎస్. రావు నిర్దేశకత్వంలో నిర్మిస్తారు. ముఖ్యభూమికను ఎన్. టి. రామారావు ధరిస్తారు.

* * *

పేకప్ భద్రయ్య నిర్మించనున్న సాంఘికానికి మహారథి రచయిత. దర్శకత్వాన్ని సి. ఎస్. రావ్, సంగీతాన్ని కోదండపాణి నిర్వహిస్తారు ముఖ్యపాత్రలను ఎన్. టి. రామారావు, దేవిక ధరిస్తారు.

* * *

విశ్వభారతి సంస్థ తయారు చెయ్యనున్న చిత్రానికి భమిడిపాటి రచన సాగిస్తున్నాడు ప్రత్యగాత్మ దర్శకత్వంలో అక్కినేని నాయక పాత్రను పోషిస్తారు.

* * *

కౌముది పిక్చర్స్ 'శ్రీ కృష్ణవిజయం' అనెడి మహత్తర పౌరాణిక చిత్రాన్ని మార్చిలో ప్రారంభిస్తారు. ఎస్. ఎస్. రెడ్డి కథకు పింగళి మాటలను సమకూర్చారు. కమలాకర కామేశ్వరరావు, నిర్దేశకత్వంలో ఎన్. టి. రామారావు, ఎస్వీ రంగారావు, నాగభూషణం, జయలలిత, జమున, దేవిక ముఖ్యపాత్రలను నిర్వహిస్తారు. సంగీతాన్ని పెండ్యాల. అర్టును గోఖలే, ఛాయను సత్యనారాయణ చేపడుతున్న ఈ చిత్రం విజయ పిక్చర్స్ ద్వారా విడుదలవుతుంది.

—శ్రీనివాస్.



'తల్లా - పెళ్లామా'లో పహిల్వాన్, హరికృష్ణ.

16—1—70

పుస్తకాలు

రచయిత్రీ కుసుమాలు :

లావణ్య [ఒక నవలా, మూడు కథలూ] 160 పేజీలు. రచన : శ్రీమతి మాలతీ చందూర్. వెల: రు. 2.

ఆరాధన [నవల] 191 పేజీలు. రచన: శ్రీమతి యద్దనపూడి సులోచనారాణి. వెల : రు. 2.

పూదోటలో గంటు ముళ్ళు [నవల] 175 పేజీలు. రచన: శ్రీమతి గంటి వెంకటరమణ. వెల : రు. 2.

లావణ్య :— అసలీ పేరే ఎంతో అందంగా వుంది. అంతకంటె అందంగా సాగింది ఆమె ప్రేమ కథ. జెలసీకి ప్రేమ నాందా? ప్రేమకి జెలసీ నాందా? అనే ప్రశ్నకు జవాబు ఈ నవల. అంటే, విత్తు ముందా—చెట్టు ముందా? లాంటిదీ సమస్య. ఏది ముందు, ఏది వెనక అయినా—లావణ్య ప్రేమ మాత్రం సహజంగా ఉంది, అంతకంటె సహజ మయింది రాఘవేంద్రరావు తర్కం.

ఈ పెద్ద కథతో జట్టుకట్టిన మరి మూడు కథలూ మెరికలే. నాగరికతా లోకంలో నిజంగా అందం వుందా? 'కోతి కూత' వినండి. తరువాతి రెండు కథలూ 'బ్యాంకి ఉద్యోగిని', 'పరీక్ష' వినోద దాయకంగా ఉన్నాయి.

ఆరాధన :— 'డాక్టర్, ఈ శిశువు నాకు కావాలి.. నేను మూగదాన్ని. నా మనసులో బాధంతా మాటల రూపంలో మీకు వ్యక్తం చెయ్యలేని అశక్తు రాలిని. నామీద దయుంచి ఈ ప్రపంచంలో నాది అనుకొని నేను మురిసిపోతున్న ఈ ఒక్క ప్రాణినీ నాకు దక్కనివ్వండి?' అని ఒక మూగ పిల్ల అభ్యర్థన. ఒక తల్లి వేదన. అన్నపూర్ణ ఏకైక తపన.

పర్యవసానం విపరీతం, భరించలేనిది అయిందామె.

చివరికి ఆమె కోరిక ఫలించనే లేదు. శిశువుని ఆమె చేతులారా బలిచేసింది. అప్పటికయినా తన వాళ్ళ కళ్ళు చల్లబడ్డాయా?—ఊహు. ఆమె, మనస్సు పరిపరి విధాల పోయింది. ఎన్నెన్నో యోచ నలు చెలరేగాయి. మరెన్నో పోకడలు పోయింది.

ఆఖర్న అతను 'పూర్ణా! నన్ను క్షమించగలవా? లజ్జి మరిచి నన్ను మనస్ఫూర్తిగా స్వీకరించగలవా?' అని కోరినప్పుడు—అడిగినప్పుడు—ప్రాధేయపడి అర్థించినప్పుడు— అన్నపూర్ణ సమాధానం?— ఆమె మాటల్లోనే వినాలి!

శ్రీ సులోచనారాణి గారి అసమాన ప్రతిభకు ఈ 'ఆరాధన' ఒక మచ్చుతునక.

పూదోటలో గంటుముళ్ళు : శ్రీ గంటి వెంకటరమణగారి మామూలు బాణీలోనే నడిచిన ఈ నవలలో పూదోట ఎక్కడా కనబడదు. కానీ, అడుగడుక్కీ ముళ్ళే, గంటుముళ్ళే.

సంఘంలో కాలు జారిన వాళ్ళని చాలామంది పలువిధాలుగా వ్యాఖ్యానిస్తూ, కథలుగా వ్రాశారు. కొంతే ఈ రచయిత్రి కథాన్ని వేరుపడిన. పాత్రలలో పెడదోవ తొక్కిన పాత్రలు చాలా తక్కువ. ఇదొక ప్రత్యేకత కావచ్చు, పాఠకులను ఆకర్షించటానికొక సాధనమే కావచ్చు. కాని—మన సమస్యలు సెక్సు, స్త్రీ పతనంమాత్రమే కాదు. కథ రక్తి కట్టడానికీ, కాగితాలు నింప డానికీ ఆడవాళ్ళని చెరచక్కర్లలేదు. వరసా వావీ లేకుండా మగవాడు ఆడదాని మీద చెయ్యి వెయ్య నక్కర్లేదు. నైతికంగా మన సమాజం ఇంకా అంతవరకు దిగజారిపోలేదు. అలా ఊహాగానం చేసుకుంటే, ఆ పాపం రచయిత్రిదా, పాఠకులదా?—

ఇంతకుమించిన అవసర సమస్యలు మనకు మరెన్నో ఉన్నాయి. వాటిని నాజూకుగా సున్నితంగా, చర్చించి, నేటి రచయిత్రులు ఉత్సాహంతో పాఠ కులచే చదివిస్తూనూ ఉన్నారు. ఐదు నవలలు అనర్గళంగా ధారావాహికంగా వెలువరించి పేరు పొందిన ఈ రచయిత్రి కథావస్తువులలో ఇకనైనా కొంత సంస్కారం కలుగాలని ఆశించవచ్చా?

సరళీ స్వరాలు

రచన : శ్రీమతి నందుల సుశీలాదేవి. 180 పేజీలు. వెల : రూ. 2.

'విధాత వ్రాసిన వ్రాలు' ప్రకారం జరుగు తుందంటారు, వివాహం. 'మ్యారేజెస్ ఆర్ మేడిన్ హెవెన్' అని పాశ్చాత్య సిద్ధాంతం. దానికీ, మన కర్మ సిద్ధాంతానికీ పొత్తు కనిపిస్తుంది. ఈ ప్రకా రమే జరిగింది—మాధురి, వేణుగోపాల్ మధ్య పెళ్ళి. మాధురికి మనువు వేణుతో కాని మనసు మరో చోట నిలిచిపోయింది. కాగా— వేణుతో మనుగడ విఫలమయినట్టే. కనుక, ఆమె జీవితం ఒక ట్రాజెడీ.

వివాహం అంటె రెండు జీవితాల మేలు కలయిక— అనేది శారద నవ్య సిద్ధాంతం. తనకు తగిన ఆశ యాలూ అభిప్రాయాలూ గల యువకుని కోసం ఆమె అన్వేషణ. తన జీవితాన్ని తీర్చి దిద్దగల భాగస్వామిని కోసం వేణు తపన. అతని తపనా, ఆమె అన్వేషణా ఒక్కటయ్యాయి. వాళ్ళిద్దరి జీవితాలూ ఏకమయ్యాయి.

శ్రీమతి వివేకానందదేవిగారి 'కల్యాణ ఘడియ'కీ, ఈ 'సరళీ స్వరాల'కీ కొన్ని పట్టులు దగ్గరపోలికగా కనబడతాయి. రాగం ఒక్కటే తేడా. అందులో కల్యాణి, ఇందులో శారద—ఇద్దరి అన్వేషణలూ ఒక్కలాంటివే. కల్యాణి అన్వేషణ అంతర్జాతీయ స్థాయి నందుకుంటే, శారద అన్వేషణ స్వదేశ గవ్వాం దాటలేదు. అదే తేడా.

బ్రతుకు జోడు

[అనువాద నవల] తెనిగింపు: శ్రీమతి ఏ. లక్ష్మి రమణ. 199 పేజీలు. వెల:రు. 2. ప్రచురణ : ఎం. శేషాచలం అండ్ కో, మద్రాసు, సికింద్రాబాదు, మచిలీపట్నం.

అనువాదమని చెబితేగాని తెలీని చక్కని నవల 'బ్రతుకు జోడు.' నవల మాతృక షార్లట్ బ్రాంటి రాసిన 'జేన్ ఏర్' చదవలేని—చదివి ఉండని తెలుగు పాఠకుల కిది జాతీయంగా అనిపిస్తుంది.

తల్లి లేని ఒకపిల్ల అరుణ. మేనత్త పెంపకంలో యాతన పడి పడి, అనాథాశ్రమంలో పెరిగి పెద్దదవు తుంది. ఉద్యోగాన్వేషణలో వచ్చాక మనిషిలో మంచీ, మంచి వెనక చెడూ అర్థమయ్యాయి. రామప్రసాదుని మనసారా ప్రేమించి, జీవితంలో పరీక్షలకి నిలబడింది. కృతార్థురాలయింది. జీవి తంలో చితికి అంధుడై, అజ్ఞాతంగా గడుపుతున్న రామప్రసాదుకే అంకితమయింది. అతనికి ఆమె రెండు నేత్రాలు.

7, 19 పేజీలలో పాటలను పద్యాలుగా అను వదించటం కన్న వదిలేసినా బాగుండేది. చకచకా సాగిపోయే నవల మధ్యని ఈ పద్యాలు శనగల్లో రాళ్ళలా తగులుతున్నాయి.

బ్రహ్మవాక్కు

రచన : శ్రీ కాజ వెంకటపద్మనాభరావు. 182 పేజీలు. వెల : రు. 2. ప్రచురణ : కృష్ణవేణి ప్రచు రణలు, విజయవాడ—2.

జంషెడ్పూర్ ప్రవాసాంధ్రుల కోసం ప్రత్యే కంగా రచింపబడిన నవల. బెజవాడ గ్రాండ్ట్రంక్ ఎక్స్‌ప్రెస్‌లో ప్రారంభమయి, గతాన్ని నెమరు వేసుకుంటూ మద్రాసు చేరి, సుఖాంత మవుతుంది.

డాక్టరేట్ పుచ్చుకున్న కాలేజి మాథ్స్ ప్రొఫెసరు రాజా, నాయకుడు. అతడు ఆటగాడూ, రాతగాడూ కూడా.

బెజవాడ నుంచి గూడూరు వరకు రాజా, ట్రెయిన్ మేటు రమ, మద్రాసులో లక్కీగా అతనికి శిష్యురాలూ అయింది.

మద్రాసు—మెరీనా బీచ్. సాయంత్రం చల్ల బాటు వేళ. ఉన్నట్టుండి ఓ మేఘం. వాన. బీచిలో కూచున్న రాజా, రమా లేచారు. రమ తడిసిపోయి, వణుకుతూంది. రాజా ఆమెను అక్కున అదుము కుని తక్కున ముద్దెట్టుకున్నాడు. పాపం! ఇందులో రాజాకు దురుద్దేశం ఏమీ లేదుట—రచయిత సమర్థన.

ఆమె అగ్గయింది. ఇతడు రాజీనామా ఇచ్చాడు ఉద్యోగానికి. ఆమె తగ్గింది. ఇతడూ తగ్గాడు. ఆమె ఎప్పటి లాగే చనవుగా వుంటూంది. ఇత డున్నూ.

ఈలోగా ఆమె ఒక గొప్ప రహస్యం కనిపెట్టె స్తుంది. ఎలా చూస్తే వాళ్ళిద్దరూ—వారే వీరు, వీరె వారు!—రెండు దొందే.

ఇందులో హాస్యం మరీ నగుబాటుగా వుంది. సంభాషణలు ఇంకా సహజంగా ఉంటే బావుండు ననిపిస్తుంది. నవలలో విలన్ లేడు, కనుక ఆ భారం కూడా హీరో మీదే పడి, అతనికి మొయ్యలేని భారమైంది.

ఏమైనప్పటికి—ప్రవాసాంధ్రులలో పఠనాసక్తి, రచనా పాటవం పెంపొందవలసిన అవసరముంది. ఈ దృష్ట్యా రచయిత యత్నం ప్రశంసనీయం.

పుస్తకాలు

వెలుగులో వెలది (నవల)

రచన: శ్రీ గంధం యాజ్ఞవల్క్యశర్మ. ఎమెస్కో పాకెట్ సైజు, 190 పేజీలు. వెల రు 2—00 ఎం. శేషాచలం అండ్ కో., మద్రాసు, సికింద్రాబాదు, మచిలీపట్నం.

విద్యారంగంలో ఈనాడు ట్యుటోరియల్ కాలేజీలు ఒక ముఖ్యభాగంగా వుంటున్నాయి, అక్కడ[illegible]గా తయారయ్యాయి. మార్కెట్టులో కూరగాయలు కొనుక్కున్నట్టే ఈ కాలేజీలలో డబ్బులిచ్చి చదువు కొనుక్కోవచ్చు. అటువంటి ఒక ట్యుటోరియల్ కథనం, దానిలోవాళ్ళ ఆ విద్యార్థుల కథనం— ఈ నవల ఇతివృత్తం.

'సిరి దా వచ్చిన వచ్చును...' అనే సూక్తిని ఈ రచయిత అక్షరాలా నిజం చేశారు. సిరి వచ్చిన వెనుక యోగ్యతాయోగ్యతలు రావు అనే నీతిని ప్రబోధిస్తున్నారు.

కృష్ణమూర్తిని ప్రేమించి, కోరి పెళ్ళాడింది భవాని ఆమె ప్రోద్బలంతో ప్రోత్సాహంతో ట్యుటోరియల్ కాలేజి ప్రారంభిస్తాడు కృష్ణమూర్తి. అది అంతంతై ఇంతింతై అభివృద్ధికి రాగా, దంపతుల మధ్య పొరపొచ్చాలూ వృద్ధి అవుతాయి. చివరకు ఇద్దరూ ఒకటై 'శుభం' అనడంతో కథ ముగుస్తుంది.

ట్యుటోరియల్ సంస్థల సమస్యలతో పాటు కాస్త వేదాంతం కూడా మేళవింపబడింది నవలలో. రచన ఎంతో చక్కగా వుంది అయితే— సినిమాల చివరి సీనులోలాగా పరిణమింపచేసి ముగింపు సూత్రం తెచ్చిపెట్టినట్లుంది.

పూజాసుమం (నవలిక)

శ్రీ పోల్కంపల్లి శాంతాదేవి రచన. 135 పేజీలు. రు 3. ప్రచురణ: నవజ్యోతి పబ్లికేషన్స్, ఏలూరు రోడ్, విజయవాడ—2.

ఎందరో కవులూ రచయితలూ కూడా స్త్రీని పువ్వుతో పోల్చారు. రచయిత్రి అంజనను పూజాసుమం చెయ్యడంతో ఇక్కడ రచయిత్రి ఎంతో అడుగు ముందుకు వేశారనవచ్చు.

అంజన అనాథగా శివయ్యగారి తోటలో పెరిగింది. తెలిసో తెలియకో కృష్ణని ప్రేమించింది. కాలం కలిసిరాక నీలకంఠ్‌ని వివాహమాడింది భర్తతో సరిపెట్టుకోలేక, మనస్ఫూర్తిగా ప్రేమించలేక, వైవాహిక జీవితం నిత్య నరకం చేసుకుంది అమెను నీలకంఠ్ అనుమానిస్తాడు. కృష్ణని ఆమెని కలిపి, తను తప్పుకోవటానికి ఉద్యుక్తుడయ్యాడు.

కాలంతెచ్చిన మార్పుతో అంజన కృష్ణని మరిచిపోయింది నీలకంఠ్‌ని ప్రేమిస్తుంది కాని నీలకంఠ్ ఆమె ప్రేమని స్వీకరించడు కృష్ణతో ఆమె పునర్వివాహం చేస్తాడు. ఈ బాధ భరించలేని అంజన ఆత్మహత్య చేసుకుంటుంది.

ఎప్పుడు పెరిగినా, ఆ పొరపాటును [illegible] కూడ అంజన. [illegible] ఎంతో [illegible] ఉంటూ—ఉన్నట్టు [illegible] వచ్చిన నీలకంఠ్‌కి ఆ సూత్రం సహృదయుల తేలికగా [illegible] రావాలని చాటించినట్లుగనిపిస్తుంది.

ఈ నవలిక రచయిత్రి ఒక గొప్ప అన్వేషణ. ప్రారంభంలో 'ఆ!—' అనే పాత్రిక పాఠకుల్ని ఇట్టే ఆకట్టుకుంటుంది. రచనా చాతుర్యం చివరివరకు ఒక్క ఊపుతో చదివిస్తుంది చదువరులను చివరకు 'ఇది ఎవరిని' అని ప్రశ్నించుకొనేటట్లు చేస్తారు.

జీవిత మధురిమ (కావ్యనాటిక)

శ్రీ నా ముద్దారి సత్యనారాయణ క్రౌన్ అష్టపత్ర 48 పేజీలు [illegible] 2 ప్రచురణ: వ్యాస ప్రచురణలు, 12 తంబుచెట్టి వీధి, మద్రాసు—1.

తల్లిదండ్రుల [illegible] ఇది [illegible] అనే ప్రేయసీ ప్రియుల సంఘర్షణ మధ్యమధ్య ఆవేశాన్ని కనబరచె [illegible] అపూర్వంగా [illegible] కథా ఖండిత జీవిత మధురిమ అంటే ఏమిటి, ఎవరిది?— అనే ప్రశ్నకు 'ఇదే, ఇదే' అంటూ వివిధ కోణాల నుండి చర్చ చేసి [illegible] చెబుతుంది నాటిక అవిని రంగానికి ప్రస్తావిక అపాయంత కూర్చి, చెప్పిన శ్రీ శ్రీ అభిప్రాయం చదివేసరికి సమానమైన పాళ్లలో రసానుభూతిని పొందుతాం.

సంక్షిప్త ప్రేమ విశ్వప్రేమగా పరిణమించే రమణీయమైన ఈ నాటిక ఇదివరకే ఆకాశవాణిలో ప్రసారితం [illegible] వెలువడడం మరింత హర్షదాయకం.

—శివకుమారి

మహోదయం

[గురజాడ జీవిత సాహిత్యాల సమగ్ర పరిశీలన. శ్రీ కె. వి. రమణారెడ్డి, విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్, ఏలూరు రోడ్డు, విజయవాడ—2 వెల. రూ 12—00 / 15—00]

శ్రీ కె. వి. రమణారెడ్డి ప్రముఖుల జీవిత సాహిత్యాల రచన ఆంధ్రసాహితికి ప్రయోజనకరమవుతుంది

గురజాడ జీవితం మొదలు, సాహిత్యం ఆపైన [illegible] చిత్రింపబడ్డాయి.

[illegible] అనే [illegible] ఈ గ్రంథంలో [illegible]. ఉత్తమ కృతి

ఇంతవరకు గురజాడపై వెలుగులోకి వచ్చిన బహు విషయాలకన్నా [illegible] వెలుగులోనికి రానివి రచయిత పరిశ్రమం కూడా!

గ్రంథ విస్తారం [illegible] పేర్కొన్న [illegible]!

ఈ గ్రంథం [illegible] పూర్ణంగా, పరిశోధనగా కాక, సరళంగా సులభంగా సాగుతుంది. మరోసారి వ్యాసంగా కాకుండా ఉపన్యాసంగా రూపొందుతుంది. ఒకో విషయాలు పునరుక్తులు [illegible] విభజన [illegible] కొరవడిందనిపిస్తుంది చిన్న విషయాన్ని పెద్దగా విస్తృతం చేయటం గోచరిస్తుంది [illegible] సహృదయులకు [illegible] అందరూ చదవదగ్గ [illegible].

ఇంటింటి పద్యాలు

[హాస్యకవితల సంపుటి, శ్రీ ఆరుద్ర, [illegible], ఏలూరు రోడ్, విజయవాడ—2. వెల రూ. 2—50]

[illegible] శ్రీ ఆరుద్ర ఈ రచన [illegible] కవితకు ఆత్మీయులం

ఈ పత్రికలో 64 లో 6 [illegible] 64 పద్యాలు, ప్రకటింపబడ్డ పద్యాలివి

ఒకప్పుడు ప్రచురించిన రచనలని [illegible] హాస్యకవితలని [illegible]. ఏమైనా [illegible] కొత్తది.

ఈ పుస్తకంలో హాస్య [illegible] శ్రీ బాపు బొమ్మలు ఈ పద్యాలు శ్రీ [illegible] అంకితం.

ప్రకటన, గృహప్రవేశ [illegible] ఈ పద్యాలలో [illegible] లేదు అంతా అనుప్రాస [illegible].

ఇది గొప్ప కవితా కాదు హాస్యమూ కాదు అలాఅని ఎవరూ అనుకోరు ఆ [illegible] ఒక ప్రయత్నం

సరదాగా చదివి వినడానికి ఈ పద్యాలు ఉపయోగపడవచ్చు.

—మనోహారి


స్వీట్ హోమ్

(37 వ పేజీ తరువాయి)

వికృతంలో తప్పించుకోవాలేగాని [illegible] అవహాసం ప్రదర్శించకూడదు [illegible] జీవితంలో మనుష్యుల [illegible] విషయాల్లో ఒకటి [illegible] వాటిని తోసి రాజంటారు! ఇది స్వీట్ హోమ్ [illegible] కొత్త [illegible] పడం మంచిది [illegible] ఇళ్ళలో [illegible] అందమైన [illegible], కుర్చీలూ సోఫాలూ [illegible]. వెచ్చని హృదయానికి సంబంధించినది. [illegible] ఉండే అది [illegible] సుగంధాన్ని స్వీట్‌హోమ్ [illegible] చేస్తుంది—గమనించు [illegible] తల్లీ!

(పై వారం డబ్బు ఏమైపోతోంది?)

Editsa, Frinted and Published by S. Radhakrishna at the Andhra Fattrika Press; 6 & 7, Thambu Chetty Street, Madras-1. Chief Editor; S. Sambhu Prasad.


భాస్కర్ పిక్చర్స్
బందిపోటు భీమన్న
నిర్మాత
దోనేపూడి బ్రహ్మయ్య.
దర్శకత్వం
ఎం. మల్లికార్జునరావు
చూచి ఆనందించండి!
STUDIO Roophala
ఆంధ్ర: విజయ పిక్చర్స్ సీడెడ్: నవభారత్ ఫిలింస్ నైజాం: దివ్యదత్తా కంబైన్స్